సంపుటి-1, సంచిక-2
15వ శాసనసభ
12వ సమావేశము

వెల : రూ.17-00
ఫిబ్రవరి 6, 2024
మంగళవారం
(శక సంవత్సరము-1945
పుష్య బహుళ-11)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.9.00 గం.లకు) (COMMENCEMENT OF THE HOUSE)	.....	1
2.	ప్రకటనలు (ANNOUNCEMENTS)	.....	1
3.	సంతాప ప్రతిపాదనలు (CONDOLENCE MOTIONS)	.....	2
4.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు (PAPERS TO BE LAID ON THE TABLE)	.....	2 – 3
5.	సభా సమక్షంలో పెట్టే పత్రాలు (PAPERS TO BE PLACED ON THE TABLE)	.....	3
6.	ప్రభుత్వ బిల్లులు (GOVERNMENT BILLS)	.....	3 – 8
7.	గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (MOTION OF THANKS TO GOVERNOR'S ADDRESS)	.....	8 – 21
8.	ప్రతిపక్ష పార్టీ సభ్యుల సస్పెన్షన్ (SUSPENSION OF OPPOSITION PARTY MEMBERS)	.....	22
9.	గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (MOTION OF THANKS TO GOVERNOR'S ADDRESS)	.....	22 – 41

10. గౌరవ సభాపతిచే ప్రకటన 42
(ANNOUNCEMENT BY THE HON'BLE SPEAKER)

11. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ..... 42 – 82
(MOTION OF THANKS TO GOVERNOR'S ADDRESS)

12. సభ వాయిదా (మ.01.05గం.లకు) 82
MENT OF THE HOUSE ADJOURNMENT OF THE HOUSE)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి

శాసనమండలి సచివాలయ అధికారులు

సెక్రటరీ జనరల్	:	డా.పి.పి.కె.రామాచార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె.రాజ కుమార్ శ్రీమతి ఆర్.వనితారాణి శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి కె.భారతి శ్రీమతి డి.విజయ కుమారి శ్రీమతి జి.భారతలక్ష్మి శ్రీ ఆర్.శ్రీనివాసరావు శ్రీమతి వై.వి.రజని శ్రీ వి.విశ్వనాథం శ్రీ ఎం.ఈశ్వరరావు శ్రీమతి ఎస్.ఇందిరా కుమారి శ్రీ డి.వి.రమణయ్య శ్రీ వి.బిక్షం
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ బబ్బూరి వెంకటకృష్ణ

***

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

మంగళవారం, ఫిబ్రవరి 6, 2024

(సభ ఉదయం గం.09.00లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

****

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రీ గ్రామీణం): (మైకు లేకుండా) అధ్యక్షా, సభలో కోరం లేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల గురించి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీమతి ఆదిరెడ్డి భవాని "గుదిబండగా మారిన గ్యాస్ బండ", "ప్రజలపై పన్నుల భారం–వైసీపీ పాలన ప్రజలకు భారం", "షాక్ ఇస్తున్న కరెంటు చార్జీలు" అని రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకొని తమ తమ స్థానాలలో నిలబడి నిరసన చేయసాగారు)

ప్రకటనలు (ANNOUNCEMENTS)

1. **"**I have to acquaint the House that on 5th February 2024, the Governor was pleased to Address the Members of the House and a true copy of the Address has been laid on the Table of the House."
2. "I am to announce to the House that Amendment to the Motion of Thanks to Governor's Address will be received by the Secretary General to State Legislature upto 11:00 A.M. today."
3. **"**I am to announce to the House that I have accepted the resignation of Sri Ganta Srinivasa Rao, elected from 23 Visakhapatnam North Assembly Constituency."

Now, Condolence Motions.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు)

సంతాప ప్రతిపాదనలు (CONDOLENCE MOTIONS)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వల్లూరి రామకృష్ణ చౌదరిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ వల్లూరి రామకృష్ణ చౌదరి 1967–1972, 1972–1978 సంవత్సరాల కాలంలో

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు అక్టోబరు 14, 2023న మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అరికేరి జగదీశ్ మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ అరికేరి జగదీశ్ 1989–1994మధ్య కాలంలో అనంతపురం జిల్లా గుత్తి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు నవంబరు 23, 2023న మరణించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ సభ్యురాలు శ్రీమతి పరకాల కాళికాంబ మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీమతి పరకాల కాళికాంబ 1981–83 మధ్యకాలంలో పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు జనవరి 3, 2024న మరణించారు.

వీరందరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి మృతికి సంతాపంగా కొంతసేపు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

సభా సమక్షంలో ఉంచిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE)

MR.SPEAKER: Please sit down. Papers included in the Agenda is deemed to have been laid on the Table of the House.

PAPERS LAID

1. "A copy of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2024 (A.P. Ordinance No.1 of 2024), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India."

2. "A copy of the Andhra Pradesh Electricity Duty (Amendment) Ordinance, 2024 (A.P. Ordinance No.2 of 2024), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India."

3. "The copies of the following Annual Reports, as required under section 394 of the Companies Act, 2013."
   a. 44th and 45th Annual Reports of the Andhra Pradesh State Seeds Development Corporation Limited (APSSDC) for the years 2020-2021 & 2021-2022."
   b. 3rd and 4th Annual Reports of the Rythu Sadhikara Samstha, Andhra Pradesh for the years 2016-2017 & 2017-2018 along with reasons for delay.

4. "The copies of 39th, 40th, 41st, 42nd, 43rd, and 44th Annual Reports of the Andhra Pradesh Tourism Development Corporation Limited (APTDC) for the years 2014-2015, 2015-2016, 2016-2017, 2017-2018, 2018-2019 & 2019-2020 along with reasons for delay, as required under section 395 of the Companies Act, 2013."

5. "A copy of 47th Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited (APSIDC) for the year 2020-21, as required under section 394(2) of the Companies Act, 2013."

6. "A copy of Annual Report of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited (APSMFC) for the year 2021-2022, as required under section 395(1) of the Companies Act, 2013."

7. "A copy of 6th Annual Report of the Andhra Pradesh Greening and Beautification Corporation for the year 2020-2021, as required under section 395 of the Companies Act, 2013."

8. "The copies of 14th & 15th Annual Reports of Infrastructure Corporation of Andhra Pradesh Limited (INCAP) for the years 2018-2019 & 2019-2020, as required under sections 394 and 395 of the Companies Act, 2013."

MR.SPEAKER: Paper included in the agenda is deemed to have been placed on the Table of the House.

సభా సమక్షంలో పెట్టిన పత్రం (PAPER PLACED ON THE TABLE)

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 5th February, 2024."

MR.SPEAKER: Now Government Bills.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులందరూ వెల్ వద్దకు వచ్చి నిత్యావసర వస్తువుల ధరల గురించి చర్చించాలని నిరసన వ్యక్తం చేయసాగారు)

ప్రభుత్వ బిల్లులు (GOVERNMENT BILLS)

1. THE ANDHRA PRADESH ADVOCATES' WELFARE FUND (AMENDMENT) BILL, 2024

MR.SPEAKER: I request the Deputy Chief Minister for Minority Welfare to move the motion on behalf of Chief Minister for leave to introduce The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER FOR MINORITIY WELFARE) ON BEHALF OF HON'BLE CHIEF MINISTER: Speaker sir, I beg to move for leave to introduce The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024 be Introduced."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister for Minority Welfare to move the motion on behalf of Chief Minister for taking into consideration of The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER FOR MINORITIY WELFARE) ON BEHALF OF HON'BLE CHIEF MINISTER: Speaker sir, I beg to move that The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024 be taken into consideration.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024 to be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

Now, I request the Minister for Minority Welfare to explain the salient features of the Bill.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులందరూ పోడియం వద్దకు వచ్చి నిత్యావసర వస్తువుల ధరల గురించి చర్చించాలని కోరుతూ "బాదుడే బాదుడు" అంటూ నినాదాలు చేయసాగారు)

ఉ.9.10

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన దృష్ట్యా 2019లో ఇదివరకటి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ విభజన ఫలితంగాను 13జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీకి ముగ్గురు సభ్యులు నామనిర్దేశము చేయుటకై ఆధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 1987లోని 4వ పరిచ్ఛేదమును సవరించవలసియున్నదని, 13 జిల్లాలను కలిగియున్న ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ తెలియపరచినది. బార్ కౌన్సిల్ కాలావధిని భారత బార్ కౌన్సిల్ ఐదు సంవత్సరాలకు మించి పొడిగించిన వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని, బార్ కౌన్సిల్‌కు ఎన్నుకోబడిన సభ్యులు పొడిగించిన కాలావధి మేరకు కొనసాగించుటకుగాను చట్టానికి సవరణ చేయవలసిన

అవసరమున్నది. బార్ కౌన్సిల్ సభ్యులు పదవిని కలిగియుండుటకు ఐదు సంవత్సరముల విహితద కాలావధి ముగిసిన పిదప, న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ ద్వారా దరఖాస్తుదారులకు క్లెయిము మొత్తాలను గ్రాంటు చేయుటలో జాప్యాన్ని నివారించుటకు బార్ కౌన్సిల్ పదవీ కాలావధిని ఖాయపరచుటకు ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదమును సవరించవలసిన అవసరముందని ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ తెలియజేసినది. న్యాయవాదుల సంక్షేమం కొరకు నిధులను కల్పించుటకై ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము కింద ప్రయోజనములను పెంచవలెనని న్యాయవాదుల వర్గము నుండి అభ్యర్థనను, డిమాండ్లను పరిశీలించిన మీదట, వ్యాజ్యకాలీన దరఖాస్తు, వివిధ పిటిషన్లపై అతికించవలసిన ₹20 'న్యాయవాదుల సంక్షేమ నిధి స్టాంపును' ప్రవేశపెట్టుటకుగాను ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టము, 2023(యాక్ట్ నం.6/2023) ద్వారా కొత్తగా 12బి పరిచ్ఛేదమును చొప్పించుట జరిగినది అది 01-06-2023 నుండి అమలులోనికి వచ్చినది. 12(బి) పరిచ్ఛేదమును అమలుచేసిన మీదట, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని బార్ అసోసియేషన్లు, ఐ.ఏలు మరియు ఎం.పిలపై ₹20ల స్టాంపును అతికించుటలో తమ ఇబ్బందులను వ్యక్తపరచడం జరిగినది. అందుచేత ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ అన్ని బార్ అసోసియేషన్లతో సమావేశం నిర్వహించి, అత్యధిక బార్ అసోసియేషన్ల్ వకాలత్/హాజరు మెమోపై అతికించవలసిన స్టాంపు విలువను ప్రస్తుతమున్న ₹100ల నుండి పెంచమని మరియు ₹20ల స్టాంపు అతికించుటను నిలిపివేయమని సూచించినవి. బార్ అసోసియేషన్లు సూచనలను పరిశీలించిన తరువాత, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఈ క్రింది విధముగా వివరించినది.

ప్రధాన చట్టములోని 12బి పరిచ్ఛేదమును రద్దు చేయుటకు మరియు 'న్యాయవాదులు, వారి గుమాస్తాల సంక్షేమ నిధి స్టాంపు 'విలువను ప్రస్తుతమున్న ₹100ల నుండి ₹250లకు పెంచుటకు అందులో నుండి ₹228ల ను ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధికి జమచేయవలెను.

పై పరిస్థితులను పరిశీలించిన తరవాత, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ, ప్రధాన చట్టంలోని 4 (3)(జి), 4(4), 12,12(ఏ) పరిచ్ఛేదములను సవరించుటకు మరియు ప్రధాన చట్టములోని 12బి పరిచ్ఛేదమును వదిలివేయుటకు సిఫారుసు చేసినవి. తదనుసారంగా 1987 ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టాన్ని (యాక్ట్ నం.33/1987) సవరించాలని నిర్ణయించింది.

ఈ బిల్లు పై లక్ష్యాన్ని సాధించుటకు ఉద్దేశించడమైనది.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister for Minority Welfare to move the motion on behalf of Chief Minister for passing The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER FOR MINORITIY WELFARE) ON BEHALF OF HON'BLE CHIEF MINISTER: Speaker sir, I beg to move that The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024 be passed.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

2. THE ANDHRA PRADESH ADVOCATES' CLERKS' WELFARE FUND (AMENDMENT) BILL, 2024

MR.SPEAKER: I request the Deputy Chief Minister for Minority Welfare to move the motion on behalf of Chief Minister for leave to introduce The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER FOR MINORITIY WELFARE) ON BEHALF OF HON'BLE CHIEF MINISTER: Speaker sir, I beg to move for leave to introduce The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024 be Introduced."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister for Minority Welfare to move the motion on behalf of Chief Minister for taking into consideration of The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER FOR MINORITIY WELFARE) ON BEHALF OF HON'BLE CHIEF MINISTER: Speaker sir, I beg to move that The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024 be taken into consideration.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024 to be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister for Minority Welfare to move the motion on behalf of Chief Minister for passing The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER FOR MINORITIY WELFARE) ON BEHALF OF HON'BLE CHIEF MINISTER: Speaker sir, I beg to move that The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024 be passed.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"The Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2024 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీమతి ఆదిరెడ్డి భవాని "గుదిబండగా మారిన గ్యాస్ బండ", "ప్రజలపై పన్నుల భారం–వైసీపీ పాలన ప్రజలకు భారం", "షాక్ ఇస్తున్న కరెంటు ఛార్జీలను ఎనిమిది సార్లు పెంచారు" అని రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకొని తమ తమ స్థానాలలో నిలబడి నిరసన చేయసాగారు)

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులందరూ పోడియం మీదకు వెళ్లి నిత్యావసర వస్తువుల ధరల గురించి చర్చించాలని కోరుతూ " బాదుడే – బాదుడు" అంటూ కాగితాలు చింపి స్పీకర్ పోడియంపై వెదజల్లారు)

ఉ. 9.20

గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ (MOTION OF THANKS TO GOVERNOR'S ADDRESS)

MR.SPEAKER: Now, I request Sri T.J.R. Sudhakar Babu to move the motion of thanks to Governor's Address.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU)(పాలకొల్లు): (మైకు లేకుండా) బాదుడే బాదుడుపై చర్చ జరగాలి. ప్రజలపై బాదుడే బాదుడుపై చర్చ జరగాలి. పెంచిన ఆర్టీసీ ఛార్జీలపై చర్చ జరగాలి.

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ కె.అచ్చెన్నాయుడు, నందమూరి బాలకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఏలూరి సాంబశివరావు స్పీకర్ పోడియం వద్ద నిల్చున్నారు. డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, డా.నిమ్మల రామానాయుడు, శ్రీమతి ఆదిరెడ్డి భవాని, అనగాని సత్యప్రసాద్, గద్దె రామ్మోహన్, వెలగపూడి రామకృష్ణబాబు, వి.జోగేశ్వరరావు, పి.జి.వి.ఆర్.నాయుడు, మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు), నిమ్మకాయల చినరాజప్ప, బెందాళం అశోక్ గౌరవ సభాపతి పోడియం చుట్టూ చేరి ''భగ భగ మండుతున్న పెట్రోల్, డీజల్ ధరలు, బై బై జగన్; భగ భగ మండుతున్న గ్యాస్ సిలెండర్ ధరలు, బై బై జగన్; ప్రజలపై పన్నుల భారం వైసీపీ పాలన ప్రజలకు భారం బై బై జగన్; షాక్ ఇస్తున్న కరెంటు ఛార్జీలు బై బై జగన్'' అని వ్రాసి ఉన్న ప్లకార్డులు చేతబూని, ''సీపీఎస్ రద్దు ఏమైంది, ఎనిమిదిసార్లు పెంచిన కరెంటు ఛార్జీలు బాదుడే బాదుడు, చెత్తమీద పన్ను బాదుడే బాదుడు'' అంటూ నినాదాలు చేస్తూ చేతిలో ఉన్న ప్లకార్డులు చింపివేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

శ్రీ టి.జె.ఆర్.సుధాకర్‌బాబు (SRI T.J.R SUDHAKARBABU) (సంతనూతలపాడు): అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు ముందుగా నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ప్రతిపక్షసభ్యులు సభలో ప్రవర్తిస్తున్న

తీరు ఆక్షేపణీయంగా ఉంది. వాళ్లకు సభా సంప్రదాయల మీద ఏమాత్రం గౌరవం లేదు. ప్రజల తీర్పును గౌరవించాలనే జ్ఞానం కూడా వాళ్లలో కొరవడింది. ఈవిధమైన దౌర్భాగ్య పరిస్థితుల్లో వాళ్లు ఆ విధంగా పోడియం చుట్టూ చేరి, పోడియాన్ని ఆక్రమించి విలువైన సభా సమయాన్ని వృథా చేయడం సమంజసంగాలేదు. సమయాన్ని వృథా చేయడమే కాకుండా గట్టిగా గేలి చేయడం, అరవడం వాళ్లకు పరిపాటిగా మారింది. గౌరవ సభాపతి స్థానాన్ని అగౌరవపర్చే విధంగా అక్కడ ఉన్న పేపర్లను చింపి సభాపతి స్థానంలో కూర్చోన్న మీపై వెదజల్లడం ఆక్షేపణీయం. ఎవరు చెప్పినప్పటికీ వాళ్లకు సిగ్గురాదు. వాళ్లు మారుతారని అనుకోవడం పొరపాటే. వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే గవర్నర్ గారు తన ప్రసంగంలో జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వం సాధించిన సమున్నతమైన లక్ష్యాల గురించి స్పష్టంగా తెలియజేశారు. నివేదికలో పొందుపర్చిన అంశాలమీద సందేహాలుంటే వాళ్లు కూడా సభ దృష్టికి తీసుకువచ్చే అవకాశం, డిబేట్‌లో పాల్గొనే అవకాశం ఉంది. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానంలో ప్రభుత్వం సాధించిన లక్ష్యాలను, విజయాలను సభ ఒకసారి మననం చేసుకోవాలి.

(ప్రతిపక్ష సభ్యులచేత సభకు అంతరాయం)

కానీ తెలుగుదేశం పార్టీ సభ్యులకు సిగ్గురాదు. తెలుగుదేశం పార్టీ వాళ్లు మారరు. ప్రజలందరూ దీన్ని గమనించమని చెబుతున్నాను. మిమ్మల్ని ఈ విధంగా అవమానపర్చడం పదేపదే వాళ్లకు పరిపాటిగా మారింది. సభకు వచ్చి అల్లరి చేయడం, సభ నుండి సస్పెండ్ అయి వెళ్లిపోవడం, బయట మీడియా దగ్గర మాట్లాడటం, లంచ్ చేయడం, మధ్యాహ్నం 2.00 గంటలకు ఇంటికివెళ్లి పడుకోవడమే అలవాటుగా వాళ్లు పెట్టుకున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచేత సభకు అంతరాయం)

ఎప్పటికీ వాళ్లలో మార్పురాదు. ఎందుకంటే, వాళ్ల నాయకుడు ఎప్పుడైతే అసెంబ్లీకి రాకుండా బయట ఉన్నాడో ఇక్కడ కూడా ఒక్క సభ్యుడు కూడా సీట్లల్లో కూర్చొని సభకు విలువనిచ్చే పరిస్థితి లేదు. అదే చంద్రబాబు నాయుడుగారి రాజకీయం. చంద్రబాబు నాయుడు గారు సభకు రాడు. వారి సభ్యులను కూడా కూర్చోనీయడు. వారి సభ్యులు సభలో కూర్చొని ప్రజా సమస్యలపైన మాట్లాడి, అది ప్రజల్లోకి వెళ్ళితే, తనకు ప్రత్యామ్నాయంగా ఎవరైనా నాయకుడిగా ఎదిగితే తన సీటుకే ఎసరు వస్తుందనే భయంతో ఆయన ఇక్కడ ఎవ్వరినీ సీట్లల్లో కూర్చోనీయడు. ఏ అంశంపై కూడా చర్చ రానీయకుండా చేస్తాడు. ''బాదుడే బాదుడు, బై బై జగన్'' అనే అంశాలపైన వాళ్లు సీట్లల్లో కూర్చోని మాట్లాడవచ్చు. ఏ అంశమైనా సభలో చర్చించవచ్చు. ఎవ్వరికీ అభ్యంతరం లేదు. కానీ పోడియం చుట్టుముట్టి సభాపతి స్థానాన్ని కించపర్చడం, మీమీద పేపర్లు చింపి విసరడం, అల్లరి చేయడం, గేలి చేయడం వాళ్లకు తగదు. బలహీనవర్గాలకు సంబంధించిన వ్యక్తిగా, సుదీర్ఘ రాజకీయాల్లో వెలిగిన మీరు సభాపతిగా ఆ సీట్లో కూర్చోవడం తెలుగుదేశం పార్టీకి ఇష్టంలేదు. అందుకే పదే పదే వాళ్లు మిమ్మల్ని గేలి చేయడం, అల్లరి

చేయడం, మిమ్మల్ని తాకాలని చూడటం, హేళన చేయడం వాళ్లకు పరిపాటిగా మారింది. సభలో వాళ్ల గురించి మాట్లాడటం శుద్ధదండగ అని నా భావన.

(ప్రతిపక్ష సభ్యులచేత సభకు అంతరాయం)

అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్‌గారు ప్రభుత్వం సాధించిన విజయాల గురించి సభలో చెప్పిన మాటలను, ప్రతి అంశాన్ని మేమంతా ముక్తకంఠంతో అభినందిస్తూ, మెండుగా మేమంతా గవర్నర్‌గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. 2019లో రాష్ట్రా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిగారు బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నవరత్నాలనే లక్ష్యాలను పెట్టుకుని సుస్థిరమైన, న్యాయమైన సమాజానికి పనికివచ్చే పరిపాలన సాగించాలనే దృఢనిశ్చయంతో పరిపాలన మొదలుపెట్టారు. జగన్మోహన్ రెడ్డిగారు పరిపాలన మొదలుపెట్టేనాటికి తెలుగుదేశం పార్టీ చేసిన పాపాలు, వాళ్ల హయాంలో ప్రజలకిచ్చిన హామీలు, వాళ్ల హయాంలో ప్రజలకు జరగని న్యాయం, అన్నింటికీ పరిష్కారం ఒక్కటే అదే జగన్మోహన్‌రెడ్డి గారి పరిపాలన అని అందరికీ అర్థమైంది. రాష్ట్ర విభజన జరిగి, రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిన సందర్భంలో, రాష్ట్రం పూర్తిగా చితికిపోయిన సందర్భంలో చంద్రబాబునాయుడు గారు 2014-2019వరకు సాగించిన పరిపాలనలో పూర్తిగా రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు.

(సభ్యులు ''బాదుడే బాదుడుపై చర్చ జరగాలి అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

చంద్రబాబునాయుడుగారి హయాంలో ప్రజలిచ్చిన హామీలను తుంగలో తొక్కారు. ఆనాడు వారిచ్చిన హామీలపై నేను ఏకరవుపెడితే, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు ఉద్దేశించిన నా ప్రసంగం అమాంతం చంద్రబాబునాయడు గారిని విమర్శించడానికి ఉపయోగపడింది కాబట్టి జగన్మోహన్ రెడ్డిగారు సాధించిన విజయాల గురించి మీద్వారా సభ దృష్టికి తీసుకురావాలని భావిస్తున్నాను.

జగన్మోహన్ రెడ్డిగారు రాష్ట్ర పరిపాలన మొదలుపెట్టినప్పుడు రాష్ట్రంలో ఉన్న సామాజిక స్థితిగతులు, ఆర్థికంగా చితికిపోయిన రంగాలు, వెనుకబడినవర్గాలు, దళిత, బలహీన, మైనారిటీ వర్గాలు అనేక ఇబ్బందులు, కష్టాల్లో ఉండేవి. అన్నింటికీ న్యాయం చేయాలనే దృఢసంకల్పంతో జగన్మోహన్ రెడ్డిగారు సుపరిపాలనకు శ్రీకారం చుట్టారు. అందులో విద్యారంగం, వైద్య రంగం, వ్యవసాయరంగం, స్త్రీ, శిశు సంక్షేమంతో పాటు వారు పట్టించుకున్న సామాజికన్యాయం ప్రధానంగా ఉన్నాయి. ఇది భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి సాధించలేని విజయాలుగా చరిత్రలో నిలిచిపోయాయి. అటువంటి విజయాలను గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అనతికాలంలో సాధించారు. అది చూసి ఓర్చుకోలేని తెలుగుదేశం పార్టీ సభ్యులు సీట్లల్లో కూర్చోలేరు. ఏదో రూపంలో సభలో అల్లరి సృ

ష్టించడం, సభ నుంచి బయటకు వెళ్లడం అంటేనే వాళ్లకు ఇష్టం. ఎందుకంటే వాళ్లు సభలో ఉంటే నిజాలు వినాల్సి వస్తుంది, గణాంకాలు తెలుసుకోవాల్సి వస్తుంది.

(డా.నిమ్మల రామానాయుడు ''జరిగినవి చెప్పండి'' అని సభాపతి స్థానం వద్ద నిల్చొని అన్నారు)

మేము కూడా జరిగినవే చెప్పగలుగుతున్నాం. జరగనిదాని గురించి సభలో మేం చెప్పడానికి కూడా వీలుపడదు.

అధ్యక్షా, ఒక విషయం గమనించండి. అక్కడ మీ స్థానం చుట్టూ చేరిన ప్రతిపక్షసభ్యులకు నేను ఛాలెంజ్ విసురుతున్నాను. వాళ్లనుకున్న అమరావతిలో బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు? అందు నిమిత్తం వాళ్ల హయాంలో ఎన్ని కోట్ల రూపాయలు వెచ్చించారు?

(ప్రతిపక్ష సభ్యులు సభాపతి స్థానంపైన నిల్చొని చేతిలో ఉన్న కాగితాలను చింపి వెదజల్లారు)

అధ్యక్షా, మేము దాన్ని ఖండిస్తున్నాం. మీమీద పేపర్లు చల్లడాన్ని మానుకోవాలి. ఆ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలుగుదేశంపార్టీ సభ్యులు మా సహనాన్ని పరీక్షించొద్దని కోరుకుంటున్నాం.

(ప్రతిపక్ష సభ్యుల చేత సభకు అంతరాయం)

వాళ్లు సభకు వచ్చి గొడవ పెట్టుకుని అల్లరి చేయడం పరిపాటిగా పెట్టుకున్నారు. ఇది పద్ధతి కాదు. బలహీనవర్గాలకు సంబంధించిన స్పీకర్‌గారి పైన ఆ విధంగా పేపర్లు చింపి వెదజలడం మంచి పద్ధతి కాదు.

(ఎంత మాట్లాడినా ఆయనకు సీటు కూడా ఇవ్వలేదు అని డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు)

వాళ్లు పద్ధతి మార్చుకోవాలి. మా సహనాన్ని పరీక్షించవద్దని వాళ్లను కోరుతున్నాను.

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU): అధ్యక్షా, వాళ్లకు నేనొక మాట చెబుతున్నాను. వాళ్లు సభలో నిరసన తెలియజేస్తున్నారు. వెల్ వద్దకు వచ్చారు, రెడ్‌లైన్ దాటి పోడియం వద్దకు వచ్చారు. అక్కడే నిల్చొని మాట్లాడుతున్నారు. చివరకు పేపర్లు చింపి మీమీద వేయడం వల్ల అవమానం జరుగుతోందని మేమంతా భావిస్తున్నాం, బాధపడుతున్నాం. వాళ్లు ఆ విధంగా రెచ్చగొట్టే చర్యలు చేయడం మర్యాద కాదని నేను మనవి చేస్తున్నాను. వాళ్లు కాగితాలు చింపి స్పీకర్ మీద వేయడమనేది మంచి పద్ధతి కాదు. అవమానకరంగా వాళ్లు వ్యవహరిస్తున్నారు. మా సభ్యులను, సభను వాళ్లు రెచ్చగొడుతున్నారు, జాగ్రత్త. మరొకసారి చెబుతున్నాను. వాళ్లు ఎంతసేపైనా నిల్చొని నిరసన తెలియజేయవచ్చు. సభలో ఎవరూ లేరనే భావనలో వాళ్లంతా ఉన్నారు. సభాధ్యక్ష స్థానం వద్దకు చేరి చేతిలో ఉన్న కాగితాలు చింపి స్పీకర్ మీద వేసి, అవమానకరంగా మాట్లాడటం, అవమానకరంగా

gestures ఇవ్వడంపట్ల మేం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాం. వాళ్లు మర్యాద తప్పుతున్నారు. సభా సంప్రదాయాలు తప్పుతున్నారు. ఆ విధంగా సభా సంప్రదాయాలు తప్పితే మేము కూడా తప్పవలసి ఉంటుంది. వాళ్లు గుర్తుపెట్టుకోవాలి. కాగితాలు చింపి, పుస్తకాలు చింపి స్పీకర్ గారి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారు. అది మర్యాద కాదు. అసలు వాళ్లు సభలో ఉండదలచుకున్నారా? బయటకు వెళ్లదలచుకున్నారా? బయటకు వెళ్లదలచుకుంటే చెప్పండి, వాళ్లంతకు వాళ్లే స్వయంగా బయటకు వెళ్లడం ఒక మార్గం. రెండవది సస్పెండ్ చేయించుకోవాలనుకుంటే అది వారిష్టం. అలా కాకుండా మార్షల్స్‌తో బయటకు నెట్టించుకుంటారా, నెట్టించుకోమనండి. అంతేతప్ప ప్రతిసారి సభకు వచ్చి, అడ్డంగా పోడియం చుట్టూ చేరి చేతిలో ఉన్న కాగితాలు చింపి, సభాపతి గారి వద్ద ఉన్న అమూల్యమైన కాగితాలు చింపి, వాళ్లు స్పీకర్ గారి మీద వేయడాన్ని మేము నిరసిస్తున్నాం, తప్పుపడుతున్నాం, సంప్రదాయం కాదని చెబుతున్నాం, అలా చేయడం వల్ల మేము రెచ్చిపోయే పరిస్థితి ఏర్పడుతుందని కూడా సున్నితంగా హెచ్చరిస్తున్నాం. జాగ్రత్త అని కూడా చెబుతున్నాం.

(ప్రతిపక్ష సభ్యులు పోలవరం ఎక్కడ, సీపీఎస్ రద్దు ఎక్కడ'' అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(ప్రతిపక్ష సభ్యుల చేత సభకు అంతరాయం)

శ్రీ టి.జె.ఆర్.సుధాకర్‌బాబు (SRI T.J.R SUDHAKARBABU): అధ్యక్షా, వాళ్లు మారరని పదే పదే మనం మాట్లాడుకుంటున్నాం. వాళ్లు ప్రజా సమస్యల గురించి సభలో మాట్లాడుతున్నట్టుగా బయట బిల్డప్‌చేసి, సభను హైజాక్ చేసి, మీడియా అటెన్షన్ తీసుకోవడానికి చేసే ప్రక్రియలో భాగంగానే వారి ప్రవర్తన, తీరుతెన్నులు కనబడుతున్నాయి. సిగ్గుమాలిన, దురదృష్టకరమైన, అధికారదాహంతో, అధికారమే పరమావధిగా నీచమైన రాజకీయ ప్రక్రియకు వాళ్లంతా ఒడిగట్టారు. అది తప్పని మేమంతా పదేపదే చెబుతున్నాం. కానీ వాళ్లు మారడంలేదు. వాళ్లు కాగితాలు చింపి మీ ముఖం మీద చల్లడాన్ని, విసరడాన్ని తప్పుపడుతున్నాం. వాళ్లు చేసేది చాలా తప్పు. పద్ధతి మార్చుకోమని వాళ్లను కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల చేత సభకు అంతరాయం)

అధ్యక్షా, నేను వాళ్లను అడుగుతున్నాను. వాళ్లేమి సాధించారు? 2014-2019మధ్య వాళ్ల నాయకుడు నారా చంద్రబాబునాయుడుగారు రాష్ట్రాన్ని పరిపాలించినప్పుడు రాష్ట్రానికి ఒనగూరిన ప్రయోజనం ఏమిటనేది మనం చర్చించుకుందామంటే వాళ్లు సభ నుంచి పారిపోతారు. వాళ్ల నాయకుడు ఆనాడు ప్రజలకిచ్చిన హామీల గురించి చర్చిద్దామంటే, సభలో నుంచి వాళ్లు పారిపోతారు. జగన్మోహన్ రెడ్డిగారికున్న క్రెడిబిలిటీ, చంద్రబాబునాయుడుగారికున్న క్రెడిబిలిటీ గురించి మాట్లాడదామంటే పారిపోతారు. చంద్రబాబునాయుడు గారి పాలనలో 2014 నుండి 2019 వరకు

ఏమి సాధించారు, రాష్ట్రానికి వారేమి చేశారంటే చెప్పుకోవడానికి వాళ్ల దగ్గర గణాంకాలు లేవు. గణాంకాలు చెబుతాం, సభలో కూర్చోండంటే, వాళ్లకు ఓపిక, సహనం లేదు.

అధ్యక్షా, కొద్ది రోజుల్లో ఎన్నికలు సమీపిస్తుంటే, ఇంకా ఇష్టారీతిగా రాజకీయ దౌర్భాగ్య వ్యవహారశైలితో తెలుగుదేశంపార్టీ సభ్యులు వారిష్టమొచ్చినట్టుగా తప్పుదోవపట్టించకూడదు. సభా సమయాన్ని వృథా చేయకూడదు. సభలో సభ్యులందరికీ సమాన హక్కులున్నాయి. మేమంతా ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సంబంధించిన సమస్యలతో సభలోకి వచ్చాం. దాని గురించి మాట్లాడుకోవాలి. ప్రభుత్వం సాధించిన విజయాల గురించి మాట్లాడుకోవాలని ఈ సందర్భంగా వాళ్లకు మనవి చేస్తున్నాను. నేను వేరే మాట్లాడడం లేదు. వాళ్ల ఐదేళ్ల పాలనలో బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి విగ్రహాన్ని వాళ్లెందుకు ఏర్పాటుచేయలేకపోయారని మేమంతా ప్రశ్నిస్తున్నాం. దానికి సంబంధించి వాళ్లదగ్గర సమాధానం ఉందా? వాళ్ల దగ్గర సమాధానం లేదు.

ఉ.9.30

కానీ, మా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విజయవాడ నడిబొడ్డులో 206 అడుగుల ఎత్తుగల బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని స్థాపించి చరిత్ర సృష్టించారు. వెళ్లి ఆయన పాదాలు పట్టుకోమనండి. ఎందుకంటే ఈ సభలో ప్రతిపక్షపార్టీ వారు చేస్తున్న ప్రక్రియ రాజ్యాంగ విరుద్ధం. ప్రజాప్రతినిధుల హక్కులను హరించడం సభా విరుద్ధం. దానిని మానమని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, నిన్న గవర్నరు గారు విగ్రహం గురించి మాట్లాడినప్పుడు ఈ సభలో ఉన్న ప్రతి ఒక్కరి ఒళ్లు పులకరించిపోయింది. ఆ విగ్రహం సామాజికన్యాయానికి, సాధికారతకు, సమానత్వానికి ప్రతీక. ఈ సమాజంలోని చీడపీడలు తొలగించేందుకు స్ఫూర్తి ఆ విగ్రహం. ఆ విగ్రహాన్ని స్థాపించేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాన్ని శ్లాఘించకుండా ఎలా ఉండగలం? దాని గురించి మాట్లాడేందుకు ప్రతిపక్ష పార్టీలకు సిగ్గుగా ఉంది.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు పదవిచేపట్టిన తరవాత ప్రధానంగా విద్యారంగంపై దృష్టిసారించారు. చంద్రబాబు నాయుడు గారు ఏవిధంగా విద్యారంగాన్ని సర్వనాశనం చేశారో అందరికీ తెలుసు. నారాయణ, చైతన్య సంస్థలకు రాష్ట్రంలోని బిడ్డల భవిష్యత్తును తాకట్టు పెట్టి, విద్యను అందని ద్రాక్షగా చేసి, కార్పొరేట్ శక్తులతో చేరి విద్యారంగాన్ని ఏవిధంగా భ్రష్టు పట్టించారో మనం చూశాము. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చిన పరిపాలనా సంస్కరణలలో భాగంగా విద్యారంగంలో వారు అనుకున్న సమున్నత లక్ష్యాలను సాధించారు.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షపార్టీ సభ్యులు “ప్రజలపై భారం వేస్తున్న పాలనపై చర్చ జరగాలి” అంటూ నినాదాలు చేయసాగారు.)

నిన్న గవర్నరు గారి ప్రసంగంలో అమ్మఒడి కార్యక్రమం, నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాదీవెన కార్యక్రమం వంటివి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియాన్ని చేరువ చేసిన చరిత్రాత్మక నిర్ణయాలన్నీ కేవలం జగన్మోహన్‌రెడ్డి గారి పరిపాలనలోనే సాధ్యమయ్యాయి. విద్యారంగంలో జగన్మోహన్ రెడ్డి గారు తీసుకువచ్చిన సంస్కరణలు చంద్రబాబు నాయుడు సమయంలో చేసిన సంస్కరణల గురించి చర్చిద్దామంటే తెలుగుదేశం పార్టీవారు దానికైనా సిద్ధంగా ఉండాలి. దానిపై మాట్లాడేందుకు వారి దగ్గర ఏమీ లేదు. ఎందుకంటే రాష్ట్రంలోని పేద విద్యార్థులకు విద్యని అందని ద్రాక్షగా చేశారు వారు. ఎంతోమంది తల్లుల గుండెకోత ఇది. పెరిగిన బిడ్డలకు నాణ్యమైన విద్యనందించాలని వారిని సమాజంలో ఉన్నతంగా చూడాలని ప్రతి తల్లి కోరుకుంటుంది. కానీ, పరిమితమైన ఆర్థిక వనరుల కారణంగా, ఒక్క బిడ్డనే చదివించుకుంటూ తల్లి పడే క్షోభను గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారేనని ఈ సభలో నేను సవినయంగా చెబుతున్నాను. అమ్మఒడి పథకం ద్వారా ₹15,000లు డబ్బులు తీసుకుంటున్న తల్లి, తన బిడ్డలకు కడుపునిండా అన్నం పెట్టుకుంటూ వారికి కావలసిన అవసరాలు తీరుస్తూ బిడ్డలు నలుగురినీ పాఠశాలకు సగర్వంగా పంపిస్తూ, వారిని ఇంగ్లీషు మీడియంలో చదివించుకోగలుతున్నది.

(పోడియంపై ఉన్న ప్రతిపక్షపార్టీ సభ్యులు బాదుడే బాదుడుపై చర్చ జరగాలి అంటూ నినాదాలివ్వసాగారు. స్పీకర్‌పై కాగితాలు చింపి వేయసాగారు. ప్రజలపై పన్నుల భారం, గుదిబండగా మారిన గ్యాస్ అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించసాగారు.)

అధ్యక్షా, నాడు-నేడు పేరుతో 44,800 పాఠశాలలను ఆధునీకరించిన జగన్మోహన్‌రెడ్డి గారు ఎప్పటికీ చరిత్రలో నిలచిపోతారు. అంత సున్నితమైన అంశాలను ముఖ్యమంత్రిగారు పట్టించుకోవడం చాలా అరుదుగా జరిగే విషయాలు. పాఠశాలల్లో 46,661మంది ఆయాలను నియమించి పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించి చెట్లను నాటి, బాత్‌రూమ్‌లను నిర్మించి, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు కావలసిన సదుపాయాలు కల్పించి చరిత్ర సృష్టించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సునిశితంగా పరిశీలించని గోరుముద్ద కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు స్వయంగా సమీక్షిస్తూ, జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో ఏఏ ఆహార పదార్థాలు ఇవ్వాలో పరిశీలించి 16 రకాల నాణ్యమైన పదార్థాలతో కలిసిన పౌష్టికాహారాన్ని మెనూలో పొందుపరచి విద్యార్థులకు అందిస్తున్నారు. పిల్లలు సమున్నతమైన లక్ష్యాలు సాధించేందుకు కావలసిన శారీరక శక్తిని, మానసిక వికాసానికి చక్కటి బాట వేస్తున్నారు. విద్యాదీవెన కింద ₹11,901కోట్లను వెచ్చించిన తొలి ప్రభుత్వం ఇది. జగనన్న వసతి దీవెన ద్వారా 25,17,245 మందికి లబ్ధి చేకూరేలా ₹4,276కోట్లను పంపిణీ చేశారు.

అధ్యక్షా, వైద్య రంగంలో కూడా నాడు-నేడు జరిగింది. ప్రైమరీ హెల్త్ సెంటర్లలో చిన్న చిన్న హెల్త్ ఇష్యూస్‌కి కూడా పరిష్కారం అందించేందుకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. గతంలో

గ్రామాలలో ఆరోగ్యరంగం కుంటుపడింది. 108ని పూర్తిగా సర్వనాశనం చేశారు. గత ప్రభుత్వం దానిని అటకెక్కిస్తే, ఈ ప్రభుత్వం రాగానే విద్యారంగంతో బాటు, వైద్యరంగాన్ని కూడా మెరుగుపరచారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు వారు అటకెక్కించిన 108 సేవలను పునరుద్ధరించడం, 1100 అంబులెన్స్ సర్వీసులను ఒకేమారు జెండా ఊపి చచ్చిపోయిన కార్యక్రమాన్ని పునరుద్ధరించిన మహానుభావుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారేనని నేను సవినయంగా సభకు మనవిచేస్తున్నాను. వారు తీసుకువచ్చిన సంస్కరణలను అర్థం చేసుకోవడానికి కొంత ధైర్యం కావాలి. ఎందుకంటే తెలుగుదేశం పార్టీకి సామాజికన్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమాజంలోని అట్టడుగు వర్గాలకు న్యాయం చేయడమనేవి అర్థం కాని విషయాలు. అందుకే మాట్లాడేందుకు ఏ అంశాలు లేక గొడవలు చేస్తారు, పేపర్లు చింపుతారు. వారు మారరని మరోసారి నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డి గారు చేసిన సంస్కరణలు విద్యారంగంలో ఎప్పటికీ మారనట్టే వైద్యరంగంలో కూడా ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను చూడాలనుకున్నారు. రాష్ట్రంలోని ఆర్యోగ్య కేంద్రాలన్నింటినీ నాడు-నేడు పేరుతో ఆధునీకరించి ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన పరికరాలను అందించారు. విద్యా, వైద్యరంగాలను పూర్తిగా పునరుద్ధరించారు. 1,142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, 10,132 మంది డాక్టర్లను, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు ఏర్పాటు చేశారు. 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 53 ఏరియా ఆసుపత్రులను, 9 జిల్లా ఆసుపత్రులు, 3 స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. ఇవి ఏపీ గ్రాఫిక్స్ కాదు. గత ప్రభుత్వం చూపించిన అమరావతి గ్రాఫిక్ మాయాజాలం అంతకంటే కాదు. ఇది ప్రజల మధ్యలో, ప్రజల కోసం, ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసిన ఆరోగ్య సంస్కరణలు. తెలుగుదేశం పార్టీ వారికి చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ప్రాథమిక ఆరోగ్యంపై మాట్లాడదాము. అంతేగానీ గొడవ చేయడం వల్ల ఉపయోగం లేదు. సీట్లో కూర్చోమనండి సార్. గవర్నర్ గారి ప్రసంగాన్ని చదవమనండి. ఆ ప్రసంగంలో ఏవైనా తప్పులుంటే ఈ సభ దృష్టికి తీసుకురమ్మనండి. మేము చెప్పిన గణాంకాల్లో ఎక్కడైనా తప్పులున్నాయా? ప్రాథమిక ఆరోగ్యంలోనైనా, ప్రాథమిక విద్యలోనైనా మేము చెప్పిన గణాంకాల్లో తప్పులుంటే చెప్పమనండి. అధ్యక్షా, ఎందుకంటే వాళ్లు చర్చకు రారు. చర్చలో పాల్గొనరు, గణాంకాలు వినరు, నిజాలు తెలుసుకోరు. కేవలం వాళ్ల నాయకుడి దృష్టిలో పడటానికి గై గై అని మీదగ్గరకు వచ్చి అరవడం, మిమ్మల్ని అవమానపరచడం, మీ మీద పేపర్లు చల్లడం, వీటన్నింటినీ ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గమనించాలని మీద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, వాళ్లు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులుగా ఈ సభలో ప్రశ్నలు వేసే హక్కు వాళ్లకుంది. ఈ సభ దృష్టికి తీసుకువచ్చే హక్కుంది. కానీ ఇదేమి అన్యాయం? గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పే సంస్కారం...

(అంతరాయం)

ఈ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సభ దృష్టికి మేము తీసుకువచ్చినప్పుడు ఏవైనా తప్పులుంటే చెప్పమనండి. మేము చెప్పిన గణాంకాల్లో తప్పులుంటే చెప్పమనండి. మేము పెట్టిన ఏరియా హెల్త్ సెంటర్లలో ఎక్కడైనా తప్పులుంటే చెప్పమనండి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో ఎక్కడైనా తప్పులుంటే చెప్పమనండి. తప్పులు చెప్పడానికి ఒక్కటి కూడా లేదు. ఎందుకంటే వాళ్ళు చేసిన పరిపాలన శూన్యం కాబట్టి ఈరోజున వాళ్ళు ఈ విధంగా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మీద్వారా తెలియచేస్తున్నాను.

ఉ.9.40

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు పోడియంపై సభాపతి స్థానం వద్ద నిలబడి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగిస్తున్నారు)

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రస్తుతం 11 వైద్య కళాశాలలున్నాయి. వాటిని బలోపేతం చేసుకోవడంతో బాటు నర్సింగ్ కాలేజీలతో కూడిన 17 వైద్య కళాశాలలను, గిరిజన ప్రాంతాల్లో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అధ్యక్షా, ఇది నిజంగా అభినందించవలసిన సందర్భం. ఈ రాష్ట్రంలోని 80శాతం మంది పేదవాళ్ళు సరైన విద్య, వైద్యం లేక అల్లాడిపోతుంటే ఆయా రంగాలలో తీసుకువచ్చిన గణనీయమైన మార్పులను ఒప్పుకుని శ్లాఘించాల్సిన సందర్భం. నేను నిజాయతీగా చెబుతున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారు తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పుల విషయంలో మాకు చిత్తశుద్ధి ఉంది. కూతవేటు దూరంలో ఎన్నికలున్నాయి. ఈరోజు ఈ సభలో కూర్చున్నవాళ్లు రేపు జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేయమని అడగటానికి మా దగ్గర నవరత్నాలు లాంటి కార్యక్రమాలున్నాయి. గ్రాఫిక్స్ మాయాజాలంలో చూపించిన అమరావతి తప్ప వారి దగ్గర ఏముంది? వారు రుణ మాఫీ చేస్తామని మహిళలను, దళితులను మోసం చేశారు. అంతా మోసం, దగ. వారి దగాకోరు పరిపాలనని అంతమొందించి జగన్మోహన్‌రెడ్డి గారి పరిపాలనలో తీసుకువచ్చిన మార్పుల గురించి మాట్లాడుతుంటే వారికి వినడానికి ఓపిక లేదంటే ఎవరేమి చేయగలుగుతారు?

(మాకు మైకు ఇవ్వండి అని టీడీపీ సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు)

("బాదుడే బాదుడు సైకో పోవాలి– సైకిల్ రావాలి" అని టీడీపీ సభ్యులు నినాదాలు చేశారు)

అధ్యక్షా, ఈరోజు వ్యవసాయరంగం గురించి మాట్లాడతాను. వ్యవసాయరంగం గురించైనా వారందరూ మాట్లాడటానికి సిద్ధంగా ఉంటే వచ్చి కూర్చోమనండి. వ్యవసాయరంగం గురించైనా చర్చిద్దాం. వారి హయాంలో వ్యవసాయ రంగానికి ఏమి చేశారో చెప్పమనండి. మేము ఏమి చేశామో గవర్నర్ గారు చెప్పారు. గవర్నర్ గారు చెప్పింది పేపర్ మీద ఉంది. మీ ముందు నోట్స్ ఉంది. వారిని చదవమనండి. అధ్యక్షా, వ్యవసాయరంగంలో నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్ర ప్రజలకు పెద్ద

గుండు సున్నా చుట్టి రైతులకు అన్యాయం చేశాడు. ₹86,000కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తానని మోసం చేసి 2014లో ముఖ్యమంత్రి అయిన తరవాత ఎన్ని వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశారో ఈ సభకు చెప్పమని అడుగుతున్నాను. వారి దగ్గర గణాంకాలున్నాయా, రైతు రుణాలకు సంబంధించి వారేమైనా చేశారా, ఇదుగో మేము చేశాం. అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని రైతులకు ఆర్‌బీకే సెంటర్లను ఏర్పాటు చేశాం. రైతు రుణాలను మాఫీ చేయడం కోసం రైతు భరోసా డబ్బులను ₹13,500 రైతులకు ఇస్తున్నాం. ఆర్‌బీకే సెంటర్లను ఏర్పాటు చేయడం సామాన్యమైన విషయం కాదు. గ్రామాల్లోని పేద రైతులకు ఇదొక ఆసరాగా నిలబడిందని మీద్వారా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాదు, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాం. ఈ ప్రభుత్వంలో రైతులందరూ సుభిక్షంగా గుండెమీద చేయి వేసుకుని వర్షం వచ్చినా, వరద వచ్చినా, బీభత్సం వచ్చినా ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు మమ్మల్ని ఆదుకోడానికి రెడీగా ఉన్నారని ఆనందంగా ఉంటే చూసి ఓర్చుకోలేని తెలుగుదేశం పార్టీ వాళ్లు .... నేనేమీ అడగటం లేదు.

(పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు పేపర్లను చింపి గౌరవ సభాపతి స్థానం మీద వేశారు)

అయ్యా వారి హయాంలో ₹5000కోట్ల ధరల స్థిరీకరణ నిధి పెట్టి రైతులకు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకుంటానని చెప్పిన చంద్రబాబు నాయుడు గారు ఆదుకోలేక నిష్క్రమించాడు. చంద్రబాబు నాయుడు మరలా వచ్చి పరిపాలిస్తానంటే రైతులు నమ్మే పరిస్థితి లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, స్త్రీ సాధికారత గురించి, స్త్రీ సంక్షేమం గురించి మాట్లాడుకుందాం. దేశంలోని అనేక మంది ప్రముఖులు బాబాసాహెబ్ అంబేడ్కర్, పూజ్య బాపూజీ, ఫూలే గారు ప్రతి ఒక్కరూ మహిళా సాధికారత కావాలని కోరుకున్నారు. అనేక మంది ప్రముఖులు దేశంలో, ప్రపంచంలో చేయలేని సంస్కరణలు, ఈ దేశంలోని అనేక మంది ముఖ్యమంత్రులు సాధించలేని విజయాలు స్త్రీ సంక్షేమంలో గౌరవ ముఖ్యమంత్రి గారు సాధించారు. చేయూత, ఆసరా లాంటి కార్యక్రమం, సున్నావడ్డీకే రుణాలు లాంటి కార్యక్రమం, మహిళలకు ఇళ్లు కట్టించిన విధానం, పింఛను, ఇళ్ల పట్టాలు లాంటి అన్నింటి గురించి మనం మాట్లాడదాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం బల్లను చరిచారు)

అధ్యక్షా, మహిళా సాధికారత పైన గవర్నర్ గారు చెప్పిన గణాంకాలు, గవర్నర్ గారి ప్రసంగంలో తీసుకు వచ్చిన అంశాలు, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు సాధించిన విజయాలు, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు తీసుకువచ్చిన సంస్కరణలు, ఏవి చూసినా సరే మహిళా సాధికారత జరిగిందని చెబుతున్నాను. జరగలేదని తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం దగ్గర బల్లలు కొడితే ఏమి ఉపయోగం? ప్రసంగం విని గణాంకాల్లో తప్పులుంటే చెప్పమని అడుగుతున్నాను. అధ్యక్షా, రోడ్డుసైడ్ అల్లరి బ్యాచ్ మొత్తాన్ని

చంద్రబాబు నాయుడు సభలోకి తెచ్చాడు. వాళ్లు చేస్తున్న పనిలో ఏమైనా అర్థముందా? అధ్యక్షా, మీరు గమనించండి. చేయూత లాంటి కార్యక్రమం వారెప్పుడైనా విన్నారా? 45 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని మహిళలకు ఆరోగ్యం సరిగా ఉండదు. ఎందుకంటే చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేయడం వలన కూర్చుంటే లేవలేక, లేస్తే కూర్చోలేక బాధపడుతూ, ఆరోగ్యం సన్నగిల్లి, పోషకాహార లోపం వలన బిడ్డల పోషణకు ఎంతో కష్టపడుతున్న తల్లికి 45 ఏళ్లు వచ్చేసరికే ముసలితనం వస్తుంది. అందువలన 45 ఏళ్లు నిండిన మహిళలకు ఆసరాగా ఉండాలని వై.ఎస్.ఆర్.చేయూత కార్యక్రమాన్ని తీసుకు వచ్చారు. ఏ రంగం మీదైనా విద్యారంగం మీదనైనా, వైద్యరంగం మీద గానీ....

(అంతరాయం)

అధ్యక్షా, వాళ్లది పద్ధతి కాదు. రామకృష్ణ గారూ ఇది పద్ధతి కాదు. దయచేసి మీరు స్పీకర్ గారిని తాకవద్దు. బలహీనవర్గాల మనోభావాలను దెబ్బతీయవద్దని హెచ్చరిస్తున్నాం. మీరు జాగ్రత్త. బలహీన వర్గాల, దళితవర్గాల మనోభావాలు, ఈ రాష్ట్రంలోని పేదల మనోభావాలను, ఈ రాష్ట్ర ప్రజల్లో అత్యధిక జనాభా కలిగిన ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ గారిని తాక వద్దని అంటున్నాను. స్పీకర్ గారి జోలికి పోవద్దు. స్పీకర్ గారిని తాకడం తప్పు. దీనిని సభ ఖండించాలి. ఇది భావ్యం కాదు. వారు ద్రోహులు. సమాజ వ్యతిరేకులు. బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి ఆ సీటులో కూర్చోవడం చూసి ఓర్చుకోలేని దుర్మార్గులు వారు. రౌడీలు, గూండాలను తెలుగుదేశం పార్టీ ఈ సభ లోకి తీసుకు వచ్చింది.

అధ్యక్షా, మీరు గమనించండి. ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు 45 ఏళ్లు నిండిన వారికి చేయూత లాంటి ప్రోగ్రామ్ ద్వారా ఆర్థిక సహాయం చేసే కార్యక్రమాన్ని ఒక్క జగన్మోహన్ రెడ్డిగారే చేయగలుగుతారని స్వయంగా చెప్పగులుగుతున్నాను. అలాంటి కార్యక్రమం గురించి ఆలో చించిన దాఖలాలు గతంలో లేవని గమనించమని కోరుతున్నాను. మహిళా సాధికారత గురించి మహి ళల ఆర్థిక స్థోమత పెంచడం కోసం వాళ్లల్లో కొనుగోలు శక్తిని పెంచడం కోసం......

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Now, the House is adjourned for Tea Break.

(The House then adjourned at 09:48 AM)

ఉ.10.30

(తేనీటి విరామానంతరం సభ ఉ.10.33 నిమి.లకు తిరిగి ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

(సభ ప్రారంభం అయిన వెంటనే ప్రతిపక్ష సభ్యులు తమ స్థానం నుండి లేచి మాట్లాడుతూ, అధ్యక్షా ఐదు కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, పెరిగిన ధరలపై సభలో చర్చించాలి అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): కొఠారి అబ్బయ్యచౌదరి.

శ్రీ కొఠారి అబ్బయ్యచౌదరి (SRI KOTHARI ABBAYACHOWDARY) (దెందులూరు): అధ్యక్షా, దన్యవాదాలు. ఎంతో ముఖ్యమైనటువంటి గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు తమకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(ప్రతిపక్ష నాయకులు శ్రీ కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కుటుంబ బడ్జెట్ పెరుగుతున్నాయంటూ ప్రజల నుండి ఫోన్ కాల్స్ వస్తున్నాయి, మీ ఇంటి నుండి కూడా ఫోన్ వచ్చిందన్నారు. పెరిగిన ధరలపై సభలో చర్చించాలంటూ పోడియం పైకి ప్రతిపక్ష సభ్యులు చేరుకున్నారు. సభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ గవర్నరు గారిచే అన్నీ అబద్ధాలు చదివించారు అధ్యక్షా అన్నారు)

(పోడియంపై ఉన్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ సభలో కనీసం 27 మంది సభ్యులు కూడా లేరు అధ్యక్షా అన్నారు. మీరు చెప్పేవన్నీ అబద్ధాలనే సభలో సభ్యులు లేరు అన్నారు)

అధ్యక్షా, ఏమిటిది? వీరికి ఎవరి మీదా గౌరవం లేనట్లుంది. సాక్ష్యాత్తు గవర్నరు గారు ఇచ్చిన స్పీచ్ వినటానికి కూడా ప్రతిపక్ష సభ్యులకు ఇబ్బందిగా ఉంది. మళ్లీ చైర్ దగ్గరకు వస్తున్నారు ఏంటి అధ్యక్షా? మేము ప్రజలకు చేసిన మంచిని ప్రజల ముందుకు తీసుకు వెళతామనే భయం పట్టుకునే మళ్లీ మీ చైర్ దగ్గరకు వస్తున్నారు. వారికి కుర్చీమీద వ్యామోహం ఉందేమో నాకు అర్థం కావడం లేదు. వాళ్లకు కుర్చీమీద వ్యామోహం ఉన్నట్లు కనపడుతోంది. బాలకృష్ణ గారు అయితే.. ఇట్లా (చేతులు షేక్ ఇచ్చారు) అంటున్నారు ఇది సినిమా కాదు. వాళ్లకు కుర్చీమీద వ్యామోహం ఉన్నట్లు నాకు కనిపిస్తోంది. ప్రజలు ఆశీర్వదిస్తే వాళ్లకు కుర్చీ వస్తుంది. అంతే కానీ ఇలా కుర్చీ దగ్గరకు వెళితే రాదు. ఆ విషయం వారు గుర్తు పెట్టుకోవాలి. తొడలు కొడితే కుర్చీ దగ్గరకు రావడానికి ఇది సినిమా కాదు. కుర్చీ మీద అంత వ్యామోహం ఉంటే ఎలా అధ్యక్షా? గౌరవ సభ్యులు మీ కుర్చీ దగ్గరకు వస్తే ఎలా అధ్యక్షా? అన్న ఎన్‌టీ రామారావు గారి కుర్చీ లాకున్నంత ఈజీ కాదు. ఇక్కడకు వచ్చి మళ్లీ కుర్చీ లాక్కోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. వారు ఎందుకు అలా చేస్తున్నారు? ప్రజల ఆశీర్వచనాలు ఉంటే ఆ కుర్చీ వస్తుంది. వారికి

గౌరవ స్పీకర్ గారి మీద ఏ మాత్రం గౌరవం లేదు. అసెంబ్లీ మీద, గౌరవ సభాపతి మీద ప్రతిపక్ష సభ్యులకు గౌరవం లేదు. ఎంతసేపటికీ వారికి కుర్చీమీద వ్యామోహం కనిపిస్తోంది. సినిమా చూస్తున్నాము అని అనుకుంటున్నారు. నేను మాట్లాడుతుండగా నన్ను చూసి ఇలా.. (చేతులు షేక్ ఇచ్చారు) అంటున్నారు. వారితో నేనేమన్నా మాట్లాడానా? డైరెక్ట్‌గా మీతో మాట్లాడుతున్నాను. మీ కుర్చీ దగ్గరకు వస్తున్నారు. తొడలు కొడితే కుర్చీలు రావు అధ్యక్షా. ఇది సినిమా కాదు, అసెంబ్లీ. ప్రజలు ఆశీర్వదిస్తే కుర్చీ వస్తుందనే విషయం కూడా వారికి తెలియకపోతే ఎలా? గౌరవంగా ప్రవర్తించాల్సిన అసెంబ్లీలో అగౌరవంగా ప్రవర్తిస్తున్నారు.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు తమ చేతిలోని పేపర్స్‌ను చింపి వేశారు."బాదుడే.. బాదుడు" అన్న అంశంపై చర్చ జరగాలి అంటూ నినాదాలు చేయసాగారు)

మళ్లీ వాళ్లు పేపర్లు చింపే కార్యక్రమం చేస్తున్నారు. వారు బయటేమో రా కదలిరా అంటున్నారు. వారంతా బయట ఉన్న ఆయన దగ్గరకు వెళ్లాలనే భావనతో ఉన్నారు. రా.. కదలిరా అంటే అక్కడకు జనం రావడం లేదు. రా.. కదలిరా అంటే లోకేశ్‌బాబు గారే రావడం లేదు. వీళ్లకు కూడా బయట జరిగే రా.. కదలిరా అనే కార్యక్రమానికి వెళ్లాలనే ఉంది తప్ప, ఎక్కడా కూడా వారికి చిత్తశుద్ధి లేదు. ప్రజలకు ఏమి మంచి చేశామో చెప్పటానికి మేము సిద్ధంగా ఉన్నాం. వారికి కూడా చిత్తశుద్ధి ఉంటే గత ఐదు సంవత్సరాల వారి పరిపాలనా కాలంలో ప్రజలకు వారేమి మేలు చేశారో చెప్పమనండి, మాకు చిత్తశుద్ధి ఉంది, ప్రజలకు మేము ఏమి చేశామో చెబుతామంటున్నాం. సాక్ష్యాత్తు గవర్నరు గారి ప్రసంగంపై మాట్లాడే అవకాశం వస్తే మాట్లాడనీయకుండా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంటే ఎలా? వాళ్లు ఇక మారరు. వారిని అనుభం ఉన్న రాజకీయ నాయకులు అనుకున్నాం. చిన్నపిల్లల తరహాలో పేపర్లు చింపి మీమీద వేస్తూ, మీ చైర్‌ను కూడా తోసేసే ప్రయత్నం చేస్తున్నారు. వారికి కుర్చీమీద అంత వ్యామోహం ఎందుకో నాకు అర్థం కావడం లేదు. గౌరవ గవర్నరు Sri Syed Abdul Nazeer గారు ఎంతో విలువలుతో కూడిన వ్యక్తి.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు విజిల్ వేశారు)

విజిల్స్ ఏంటి అధ్యక్షా, గవర్నరు గారు injustice anywhere is a threat to justice everywhere. అనే ఒక గొప్ప సిద్ధాంతం ఉన్నటువంటి వ్యక్తి గవర్నరు గారు.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు విజిల్స్ ఊదటం కొనసాగించారు)

అటువంటి గవర్నరు గారి ప్రసంగంపై మాట్లాడుతున్నా కూడా వారు ఈవిధంగా ప్రవర్తించడం అంటే వారికి ఎంత స్వార్థం అధ్యక్షా. గౌరవ సభాపతిగా తమ కుర్చీపై గౌరవం లేదు, గవర్నరు గారిపై గౌరవం లేదు. విజిల్స్ వేయడం, పేపర్లు చింపి వేయడం ఏమిటి అధ్యక్షా? వారి ప్రవర్తన అసెంబ్లీని కించపరిచే విధంగా ఉంది. గట్టిగా చూస్తే వారు 10 మంది లేరు. మొన్న 23 సీట్లు వచ్చాయి, ఇప్పుడు 10 మంది

మిగిలారు. ప్రజలలోకి వెళితే ఈసారి ఆ 10 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. విజిల్స్ వేయడం ఏంటి? వారి ప్రవర్తన ఏంటి అధ్యక్షా?

సాక్ష్యాత్తు గవర్నరు గారి ప్రసంగంపై మాట్లాడుతున్నాను. గవర్నరు గారి మీద కూడా ఏ మాత్రం వీరికి మర్యాద లేనటువంటి వ్యక్తులు.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులచే విజిల్స్ కొనసాగింపు)

అధ్యక్షా, వారిని బయటకు వెళ్లి విజిల్స్ ఊదుకోమనండి. ఇదేమీ సినిమా కాదు. Flute, Whistles ఊదుతుంటే భయపడే వారు ఇక్కడ ఎవరూ లేరు. బయటకు వెళ్లి ఊదుకోమనండి అధ్యక్షా. రా కదలిరా అంటున్నారు బాలకృష్ణ గారూ.. మీరు వెళ్లండి. రా.. కదలిరా అంటే మీ లోకేశ్ **గాడే** రావట్లా, నెల రోజుల నుంచి **వాడే** రావడం లేదు, మేము జనంలోకి వెళుతూనే ఉన్నాం. నిన్న మా దెందులూరులో జరిగిన మా సభలో ఐదు లక్షల మంది ప్రజలు పాల్గొంటే చింతలపూడిలో జరిగిన వారి రా.. కదలిరా సభకు నాలుగు వేల మంది కూడా లేరు.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులు సైకో పోవాలి అంటూ నినాదాలు చేయసాగారు)

ఉ.10.40

అధ్యక్షా, వాళ్ళే సైకిల్ పోవాలనుకుంటున్నారు. ఆ గాలి పోయిన, తుప్పు పట్టిన సైకిల్ పోవాలని వాళ్ళే అనుకుంటున్నారు. ఎలా మాట్లాడతాము!

(ప్రతిపక్ష సభ్యులు విద్యుత్ ఛార్జీలు బాదుడే బాదుడు, పప్పులు, ఉప్పులు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకులు బాదుడే బాదుడు, పెట్రోల్, డీజిల్ బాదుడే బాదుడు, చెత్త మీద పన్ను బాదుడే బాదుడు, రాష్ట్రం బాగుపడాలంటే సైకో పోవాలి, వైసీపీ ఎమ్మెల్యేలకు టికెట్లు కావాలంటే సైకో పోవాలి, మీ సీట్లు మీకు కావాలంటే సైకో పోవాలి, వైసీపీకి సీట్లు కావాలంటే సైకో పోవాలి, వేణుగారికి రామచంద్రాపురం కావాలంటే సైకో పోవాలి, స్పీకర్‌గారికి సీటు కావాలంటే సైకో పోవాలి వంటి నినాదాలు చేస్తూ విజిల్స్ వేయడం, పేపర్లు చింపి విసురుతూ సభకు తీవ్ర అంతరాయం కలిగించారు)

ప్రతిపక్ష పార్టీ సభ్యుల సస్పెన్షన్ (SUSPENSION OF OPPOSITION PARTY MEMBERS)

MR.SPEAKER: "That Under Sub Rule (4) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members are suspended from the service of the House for one day i.e. 6th February, 2024".

1. Dr.Bendalam Ashok
2. Sri Kinjarapu Atchannaidu
3. Sri Nandamuri Balakrishna
4. Smt.Adireddy Bhavani
5. Sri Gorantla Butchaiah Chowdary
6. Sri P.G.V.R.Naidu
7. Sri Vegulla Jogeswara Rao
8. Sri Gadde Rama Mohan
9. Sri Gottipati Ravikumar
10. Sri Yeluri Sambasiva Rao
11. Sri Anagani Satya Prasad
12. Dr.Dola Sree Bala Veeranjaneya Swamy
13. Sri Velagapudi Ramakrishna Babu
14. Dr.Nimmala Rama Naidu

(సస్పెన్షన్ తరవాత ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు)

గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ (MOTION OF THANKS TO GOVERNOR'S ADDRESS)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మధుసూదన్ రెడ్డిగారూ, చెప్పండి.

శ్రీ బియ్యపు మధుసూదన్‌రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHANREDDY) (శ్రీకాళహస్తి): అధ్యక్షా, ఈరోజు వాళ్ళు గ్రూప్ ఫోటో తీసుకున్నారు. ఇదే చివరి ఫోటో. వాళ్ళలో ఒక్కరూ గెలవరు. బాలకృష్ణగారితో కలిపి ఒక్కరూ గెలవరు. చివరికి సైకిల్ పోవాలి, జగనన్న రావాలి. ఈరోజు అంబేద్కర్ గురించి మాట్లాడుతుంటే వారికి ఒప్పలేదు. బీసీ స్పీకర్ మీద పాంప్లెట్లు వేస్తుంటే మేము భయపడం. వాటిని కూడా దేవుడి మీద పూలు వేసినట్లుగా భావిస్తాం. వారిలాంటి రాక్షసులు వేసినా అది మంచి రూపంగా అనుకుంటాం. చంద్రబాబు నాయుడుగారిలాగా ఈరోజు వచ్చిన అందరూ పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తున్నారు. ఇది పద్ధతి కాదు. నిన్న గవర్నర్‌గారు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి చెప్పారు. అలా అభివృద్ధి చేస్తుంటే అవన్నీ వినలేక, విని తట్టుకోలేక ఎలా ప్రవర్తిస్తున్నారో మనం చూశాం. భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి వాటిలోని మంచి మాటలెవరైనా చెబితే వింటాం. కానీ నిన్న ఆ మూడూ కలిపినది, గవర్నర్‌గారూ, ప్రజలందరూ ఈ రాష్ట్రం కోసం కోరుకున్నది జరిగితే అది తట్టుకోలేని చంద్రబాబు నాయుడుగారు, అది ప్రజల్లోకి వెళ్ళిపోతుందని, జగన్మోహన్‌రెడ్డిగారు 99శాతం పథకాలను

పూర్తి చేసేశారు, అది ప్రజల్లోకి పోకూడదని వారు ఈరోజు ఆర్‌టీసీ గురించి మాట్లాడుతున్నారు. ఆర్‌టీసీ గురించి మాట్లాడే అర్హత వారికి ఉందా? వారిని ఎవరు పర్మినెంట్ చేశారు! అదే విధంగా విద్య, వైద్యరంగం. దేశంలో ఇతర రాష్ట్రాలన్నీ జగన్మోహన్‌రెడ్డిగారి వైపు చూస్తున్నాయి. మనల్ని చూసి వారు నేర్చుకుంటున్నారు. వైద్యం ఇలా ఉండాలి. ర్యాంకులొస్తున్నాయి. అందులో జగన్మోహన్ రెడ్డిగారు ఫస్ట్ క్లాస్‌లో పాసైపోయారు. ఆయన ముసలాయన, 45 సంవత్సరాలు, అన్నిట్లో ఫెయిల్ అయిపోతున్నారు. నేను కూడా అంతే. ఏమి రాసినా, చివరికి చూసి రాసినా కూడా సెకెండ్ క్లాసే. సీపీఎం, సీపీఐ, పవన్ కళ్యాణ్, తెలుగుదేశం, బీజేపీ ఈ ఐదు వేళ్ళ మీద జగన్మోహన్ రెడ్డిగారు అర్జునుడిలా బాణం వేస్తున్నారు. ఆ ఐదు వేళ్ళు అయిపోతాయి. కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ ఒక వైపు, డబ్బుండేవారు ఒక వైపు. ఇది యుద్ధం. ఎలాంటి యుద్ధం అంటే పేదవాడు బ్రతకాలి, మూడు పూట్లా తినాలి, ఆరోగ్యంతో బాగుండాలి, ఇంగ్లీషు మీడియం రావాలి.

పైన అమ్మవారు, ఈరోజు కింద మహానుభావుడైన అంబేద్కర్‌గారు. 30 కిలోమీటర్ల దూరంలో మనం నడుస్తుంటే భగవంతుడి రూపంలో అంబేద్కర్ కనపడుతున్నారు. దాని గురించి మాట్లాడుతుంటే తట్టుకోలేక అరుస్తూ, విజిల్స్ వేస్తున్నారు. ఆయన మర్రి చెట్టులాగా పైన ఎంత ఉన్నాడో కింద అంత ఉన్నాడు. నిజంగా దేవుడిలాంటి రూపంగల అంబేద్కర్‌గారి గురించి మాట్లాడినా తట్టుకోలేని పరిస్థితి. స్పీకర్‌గా బీసీ అక్కడ కూర్చుంటే పాంప్లెట్లు కొడతారు, అవి కూడా తెలుపు కాకుండా పసుపు పేపర్‌తో కొడుతున్నారు. వాటిని మేము పూలుగా భావిస్తాం. వాళ్ళు ఎన్ని అరిచినా, ఎన్ని చేసినా, ప్రజలు, దేవుడు మన వైపు ఉన్నారని జగన్మోహన్ రెడ్డిగారు చెప్పారు. చివరికి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుగారి కుట్రలు ఎలా ఉంటాయో చెప్పాలంటే బాహుబలి పార్ట్-1, 2 లాగా, రామారావుగారి కాలంలో బాహుబలి పార్ట్-1 స్టోరీలో మీరు ఉంటారనుకుంటాను, బాహుబలి పార్ట్-2 టైమ్‌కి మేము వచ్చామనుకుంటాను. ఇంకా బాహుబలి పార్ట్-3 కూడా తీయొచ్చు, ఆయనకు అంత పెద్ద స్టోరీలు ఉన్నాయి. రాజకీయం ఎలా అని ఆయన ఒక గ్రంథం రాయవచ్చు. కొన్ని తరాలు దాని గురించి నేర్చుకోవచ్చు. ఒక పాఠ్యపుస్తకాన్ని పెట్టొచ్చని జగన్మోహన్ రెడ్డిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి మీరు స్కూల్‌లో ఆయన పాఠాలు పెడితే ఎలా మోసాలు చేయొచ్చో నేర్చుకోవచ్చు. మోసాలతో రాజకీయం ఎలా చేయొచ్చు అని చంద్రబాబు నాయుడుగారి గురించి కుట్ర బుక్కు అని డైరీని పెట్టాలి. అదే విధంగా ఎక్కడికి వెళ్ళినా నా దగ్గర ఎర్ర డైరీ ఉందని చెబుతున్నారు. అది ఎర్ర డైరీ కాదు, తినడానికి ఏ ఊరిలో ఏమి దొరుకుతాయో చెప్పడానికి అది పనికొస్తుంది. వాళ్ళు ఆశ పడుతున్నారు కానీ, ఈరోజు కుప్పంలో కూడా గెలవలేరు. కచ్చితంగా ఈసారి జగన్మోహన్ రెడ్డిగారు ప్రజల దీవెనలతో మళ్ళీ ముందుకొస్తున్నారు. ఈరోజు మనందరం ఆ మహానుభావుడి వెనకాల ఉన్నాం, ప్రజలందరూ ఉన్నారు. కాబట్టి కుళాయిల దగ్గర బిందెలతో కొట్లాటకొచ్చినట్టు నలుగురు వచ్చి అరిచేసి, మీ మీద అవాకులూ చెవాకులూ మాట్లాడడం మంచిది కాదని తెలియజేసుకుంటూ జై జగనన్న. నమస్తే స్పీకర్ సర్.

ఉ.10.50

డా.సీదిరి అప్పలరాజు (DR.SEEDIRI APPALARAJU): అధ్యక్షా, నాకు మాట్లాడడానికి ఒక నిమిషం అవకాశం ఇవ్వండి. ఎందుకంటే వారు ధరల పెరుగుదల గురించి విపరీతమైన ఆరోపణలు చేస్తున్నారు. అదే అంశాన్ని వారు మీడియాతో ప్రస్తావిస్తారు కాబట్టి ఆ అంశంపై ప్రజలకు తెలియజేయడానికి నేను శాసనసభ సాక్షిగా మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇది సమయం కాదు. మీరు మినిస్టర్. తరవాత మాట్లాడుదురు.

శ్రీ కొఠారి అబ్బయ్యచౌదరి (SRI KOTHARI ABBAYACHOWDARY): అధ్యక్షా, ధన్యవాదాలు. ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే శాసనసభలో ముఖ్య ఘట్టమైన గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం గొప్ప విషయం. అలాంటి గొప్ప విషయంపై చర్చించే సమయంలో ప్రతిపక్షాలు ముఖ్యంగా తెలుగుదేశం సభ్యులు ప్రవర్తించిన తీరు చాలా దారుణం. వారు తమరి పోడియాన్ని చుట్టుముట్టారు. వారికి కుర్చీ మీద వ్యామోహం ఉంది. అన్న ఎన్టీ రామారావుగారి కుర్చీ లాక్కున్నట్లే ఎక్కడ కుర్చీ కనబడితే అక్కడ కుర్చీ లాక్కోవాలని చూస్తున్నారు. ఇది నిజంగా చాలా బాధాకరం. ప్రజలు ఆశీర్వదిస్తేనే ఆ కుర్చీలో కూర్చోగలుగుతాము తప్ప దౌర్జన్యం చేసి కూర్చోవాలనుకోవడం సబబుకాదు. వారు ప్రవర్తించిన తీరు చూసి చాలా బాధవేసింది. పేపర్లు చింపి సాక్షాత్తు శాసనసభాపతి అయిన తమరి మీదే దాడి చేశారు. తమరు ఎంతో ఓపిక పట్టి వారికి సమయం ఇచ్చి వారు వెళ్లి కూర్చుంటే గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడడానికి అవకాశం కల్పిస్తానని ప్రతిపక్ష సభ్యులకు ఎంతగా చెప్పినా ఏమాత్రం ప్రజలకు వివరించే ఆలోచన లేకుండా ప్రవర్తిస్తున్నారు. అక్కడ వారి నాయకులు రా.. కదలిరా అంటే ప్రజలు ఎలాగో కదలి రావడం లేదు కాబట్టి వారే వెళ్లాలనే భావన. వారే మాట్లాడుతున్నారు వారే రెడ్ బుక్ అంటున్నారు. ఈరోజు అక్కడ రెడ్ లైన్ పెడితే దానిని దాటి వచ్చి ఆ రెడ్ బుక్‌లో పేర్లు వారే రాసుకుంటారేమో అర్థం కావడం లేదు. ఎంత దారుణమైన పరిస్థితి. సభలో ప్రతిపక్షం సభ్యులు పూర్తిగా పది మంది కూడా లేరు. అంటే రాబోయే ఎన్నికలకు ప్రజలు ఆశీర్వదించడంలేదని వారు ఇప్పటికే నిశ్చయించుకున్నట్లున్నారు. ఆ పది సీట్లకే పరిమితమైనట్లున్నారు. వారి ప్రవర్తన చాలా బాధాకరం. సాక్షాత్తు శాసనసభాపతిపై దాడిచేయడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారు. విజిల్స్ తీసుకొచ్చి ఇక్కడ ఊదుతున్నారు. ఇంతకు ముందు బాలకృష్ణగారు నేను మాట్లాడుతుంటే సైగలు చేస్తున్నారు. ఇది ఏమైనా సినిమానా? కుర్చీ మీదకి వెళ్లిపోతూ తొడలు కొడితే కుర్చీ వారి దగ్గరకే వచ్చేయాలన్నట్లు చేస్తున్నారు. ఆయన భావన ఏమిటో? ఇది శాసనసభ లేక సినిమా షూటింగ్‌నా? నాకు అర్థం కాలేదు. నేను లేచి His Excellency the Governor అని మాట్లాడుతుంటే నా మీదే కోపంగా చూస్తున్నారు. ఎందుకు చూస్తున్నారో అర్థం కాలేదు. ప్రజల ఆశీర్వాదంతో ఇక్కడకు వచ్చి

కూర్చున్నాము. ఇది సినిమా అనుకుంటున్నారా? ఏమాత్రం ఇంగిత జ్ఞానం లేకుండా విజిల్స్ తీసుకొచ్చి ఇక్కడ ఈరోజు ఊదడాన్ని వారి ప్రవర్తనంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

The Governor of A.P అంటే Injustice anywhere is a threat to justice everywhere అని Martin Luther King చెప్పిన సిద్ధాంతాలను పాటించిన వారే మన సభకు వచ్చి మీతో ఉండి we are all truly honoured. వారి ప్రసంగంలో మన ప్రభుత్వ పనితీరు గురించి ఎంతో ఓపికగా, చక్కగా వారు వివరిస్తే ప్రతిపక్షాలకు వినే ఓపిక లేదు. ప్రజలకు మెసేజ్ ఇవ్వాలనే భావన వారికి లేదు. గవర్నర్‌గారు గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఈ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలుగా ఏ విధంగా పేదల పక్షాన నిలబడింది, ఇచ్చిన మాటను ఏవిధంగా నిలబెట్టుకుంది, ఏవిధంగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లారనేది ఎంతో చక్కగా వివరించారు. వారు మాట్లాడుతూ ఒక రాజకీయ నాయకుడు మేనిఫెస్టో పెట్టాక ఆ మేనిఫెస్టోకు ఎంత కట్టుబడి ఉండాలో ఆయన My Government అని మాట్లాడుతూ చెప్పారు. మేనిఫెస్టోలో పెట్టిన 99శాతం హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తుంటే మా అందరికీ చాలా ఆనందంగా అనిపించింది. ప్రజాసేవ పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్న చిత్తశుద్ధిని వారే పేర్కొనడం నిజంగా మాకందరికీ చాలా ఆనందంగా అనిపించింది. నిజమైన నాయకులు ప్రజల అభివృద్ధిని కోరుకుంటారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించి ప్రజలకు మేలు చేస్తారు. కల్లబొల్లి కబుర్లు చెప్పే నాయకులు గ్రాఫిక్స్ చూపిస్తారు. పోలవరం నిధులను ఏటీఎమ్‌లా వాడుకున్న వ్యక్తులు, ఎన్నికల ముందు విడుదల చేసే మేనిఫెస్టోను దాచేసే వ్యక్తులు ఈరోజు గవర్నర్‌గారి ప్రసంగాన్ని వినడానికిగానీ దానిపై చర్చించడానికిగానీ రాకపోవడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. రాజకీయంలో విలువలు విశ్వసనీయతతో మా ముఖ్యమంత్రిగారు రాజకీయం చేస్తుంటే విలువలు లేకుండా ఏదో మాయమాటలు చెప్పాలని ప్రతిపక్షాలు ఆలోచిస్తున్నాయి. Our Government is the pro poor Government అని మేము గర్వంగా చెబుతున్నాము. మరొక్కసారి నిన్న గవర్నర్‌గారి మాటలలో మనకు అర్థమైంది. పేదల కోసం ఆలోచించి పేదల మాట విని పేదల కోసం జీవించే ప్రభుత్వం పేదల గుండెల్లో స్థానం సంపాదించిన వారు మన గౌరవ ముఖ్యమంత్రిగారు. రాష్ట్రంలో ఉన్న Poorest of the poorను uplift చేయాలనే ఒక ఆలోచన, గొప్ప సిద్ధాంతంతో వారు ముందుకు వెళ్లడం చాలా ఆనందంగా ఉందని మీకు తెలియజేసుకుంటున్నాను. A true leader focuses on the development of people, overcomes obstacles with perfect plans and benefits the community. On the contrary, a fake or a selfish leader relies on graphics, flashy presentations, uses Polavaram Funds like ATM and even hides the election manifestos. The commitment to the social justice, the equality and the empowerment అది ముఖ్యమంత్రిగారి ఆలోచన. It is a testimony of our Government and our Hon'ble Chief Minister Sri Y.S Jagan Mohan Reddy.

ఇంతకు ముందు తోటి శాసనసభ్యులు మాట్లాడినట్లుగా అంబేడ్కర్‌గారిని ఒక వ్యక్తిలా కాకుండా ఒక సిద్ధాంతంగా తీసుకుని నమ్మిన నాయకులు మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు. స్వరాజ్ మైదానంలో 18ఎకరాల పైచిలుకు ఉన్న ప్రాంగణంలో ₹404కోట్ల వ్యయంతో అంబేడ్కర్‌గారి విగ్రహంతోపాటుగా దాదాపుగా 2,000మంది కూర్చునేట్లు కన్వెన్షన్ సెంటర్, గ్రంథాలయం, స్మృతివనం లాంటివన్నీ నిర్మించిన తీరు చూస్తుంటే అది ఒక చరిత్రాత్మకమైన ఘట్టంలా ఈ ప్రభుత్వం గర్వంగా చెప్పుకోవడానికి మన గౌరవ ముఖ్యమంత్రిగారికి మాత్రమే అది సాధ్యపడింది. ఎందుకంటే గతంలో అంబేడ్కర్‌గారి స్మృతివనం నిర్మిస్తామని చెప్పారు. మాయమాటలు చెప్పడమే తప్ప ఆ విషయాన్ని పట్టించుకోలేదు. దళితులలో ఎవరైనా పుట్టాలా అని కోరుకుంటారా అని మాట్లాడిన వ్యక్తులు అంబేడ్కర్ గారి విగ్రహాన్ని పెడతారని మేము కూడా అనుకోలేదు. ఆయన పెట్టరు మాయమాటలే చెబుతారని అనుకున్నాము. నిజంగా అంబేడ్కర్‌గారి ఆశయాలను ముందుకు తీసుకెళుతున్న గౌరవ ముఖ్యమంత్రిగారు మన ఆంధ్రప్రదేశ్ విజయవాడ స్వరాజ్ మైదానంలో ₹404కోట్లు వెచ్చించి ఏర్పాటుచేసిన అంబేడ్కర్‌గారి విగ్రహం గురించి మనమంతా మాట్లాడుకుంటున్నాము. ఏవిధంగా అమెరికాలో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ గురించి మాట్లాడతారో ఈ రోజు స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్‌గా మన అంబేడ్కర్‌గారి విగ్రహాన్ని విజయవాడలో స్థాపించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మన ప్రభుత్వం ఏర్పడిన తరవాత ముఖ్యమైన విషయం మన రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయవలసిన అవసరం ఉందని నిన్న గవర్నర్‌గారు కూడా చెప్పడం జరిగింది. Building human capital soon after coming to power.

(ప్యానల్ చైర్మన్ శ్రీ శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అధ్యక్ష స్థానం వహించారు)

మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మన గౌరవ ముఖ్యమంత్రిగారు కొన్ని social parameters చూసినప్పుడు ఆ social parametersలో మన రాష్ట్రం మిగతా రాష్ట్రాల కంటే చాలా వెనుకబడి ఉన్నదని గుర్తించారు. వాటిని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలి, human capital ఏవిధంగా ఇంప్రూవ్ చేయాలి, ఏవిధంగా రాష్ట్రంలో ఉన్న పేదలకు అండగా నిలబడి వారిని ముందుకు తీసుకెళ్లాలి అనే దానిపై వారు గొప్పగా ఆలోచించి నవరత్నాలను ప్రారంభించడం జరిగింది. వారు ప్రారంభించిన నవరత్నాల రిజల్ట్ ఇప్పుడు మనం చూస్తున్నాం. నీతి ఆయోగ్ లాంటి గొప్ప సంస్థలు Joint partnership with UNDP and Oxford Policy and human development initiativeలో వారంతా సంయుక్తంగా రిలీజ్ చేసిన పేపర్‌లో There is a steep decline in poverty headcount ratio in Andhra Pradesh అని ఇచ్చారు.

ఉ.11.00

అంతకంటే మరొక ఉదాహరణ ఏముంటుంది? పేదరికం రేటును తగ్గించాము. Poverty head count ratio in Andhra Pradesh has been decreased అని సాక్షాత్తు నీతి ఆయోగ్ చెప్పింది. గతంలో చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు 11.77 శాతంగా ఉన్న multi dimensional poverty ప్రస్తుత ప్రభుత్వంలో 4.19శాతానికి తగ్గిందని నీతి ఆయోగ్, ఇతర సంస్థలు చెప్పాయంటే పేదరిక నిర్మూలన ఏవిధంగా జరుగుతోంది, ప్రభుత్వం పేదవారికి ఏవిధంగా అండగా నిలబడుతోంది అనేది తెలుస్తోంది.

అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఎవరూ ఆలోచించని రంగాలపై దృష్టిపెట్టారు. రాష్ట్రంలో imbalance between rich and poor kid ఉండకూడదు, అందరికీ క్వాలిటీ ఎడ్యుకేషన్ అందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఆలోచించారు. అంటే ధనవంతుల పిల్లలు పెద్ద పెద్ద స్కూళ్ళల్లో ఇంగ్లీషు మీడియంలో చదువుకుంటారు. పేదవారి పిల్లలకు అన్యాయం జరగకూడదు, వారికి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఆలోచించారు. నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ముఖ్యమంత్రిగారు భావించారు. చదువు ప్రతి ఒక్కరి హక్కు కావాలి, పేద పిల్లలు తెలుగు మీడియంకు పరిమితమై ఉండకూడదు, సంపన్నుల పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుతున్నారు, సంపన్నుల పిల్లలకు అందే విద్యే పేద పిల్లలకు కూడా అందాలని ఒక గొప్ప ఆలోచన చేశారు. Quality education to the poor is the movement of bringing them from darkness to light. We are not just advocating the Right to Education but Right to Quality Education అని మన ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. అదేవిధంగా మన ముఖ్యమంత్రిగారు విద్యావ్యవస్థ రూపు రేఖలు పూర్తిగా మార్చివేశారు. Quality education was a key to alleviate poverty and positioning students from economically weaker sections competitively at a global scale. అంటే ముఖ్యమంత్రిగారి ఆలోచన empowering students from Government schools to globally competitive environment. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులను empower చేసి వారిని గ్లోబల్ కాంపిటీటివ్‌గా ప్రపంచంలో ఎక్కడికెళ్ళినా వారిని ఉన్నతంగా నిలబెట్టాలనే ఒక గొప్ప ఆలోచన చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. అంటే Right to Quality Educationను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. విద్యార్థులకు ఓట్లు ఉండవు కాబట్టి వారిని పట్టించుకోని ప్రభుత్వాలను గతంలో చూశాము. విద్యార్థులకు ఓట్లు ఉండవని ఆలోచించే చంద్రబాబునాయుడు గారు ఒక ప్రక్క అయితే విద్యావ్యవస్థను మార్చాలి, క్వాలిటీ ఎడ్యుకేషన్ అందరికీ అందించాలని దాదాపు 45వేల ప్రభుత్వ పాఠశాలలకు నాడు-నేడు పథకం ద్వారా వేలకోట్ల రూపాయలను వెచ్చించి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రిగారిది.

రాష్ట్రంలో ఉన్న ప్రతి చిన్నారి జగన్మోహన్‌రెడ్డిగారిని మేనమామగా భావిస్తున్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడం ద్వారా ఆంధ్రరాష్ట్రంలో చదువుకున్న పిల్లలు ప్రపంచ నలుమూలల్లో ఎక్కడికి వెళ్ళినా మా మేనమామ అందించిన తోడ్పాటు వల్ల మేము లైఫ్‌లో సెటిల్ అవుతామనే భావన పిల్లలకు కలిగించారు. ఈవిధంగా ఎడ్యుకేషన్ రూపురేఖలు పూర్తిగా మార్చారు. నిజంగా ఒక వ్యక్తికి మంచి చదువు తరవాత ముఖ్యమైనది ఆరోగ్యం. ప్రతి ఒక్కరికి వైద్యం అందాలి. అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా health care for all లేదు. వారి presidential campaigns ప్రచారాలలో health care for all ఇస్తామని చెప్పటమే తప్ప health careను ప్రతి ఒక్క పేదవారికి అందించే విధానం అభివృద్ధి చెందిన దేశాలలోనే అమలు చేయలేకపోయారు. The primary responsibility of the Hon'ble Chief Minister is to have a good health policy and ensure that supports every citizen so, that the people will be happy and productive. మంచి ఆరోగ్య విధానాలు రూపొందించడమే కాదు, వాటి ఆచరణ బాధ్యత కూడా ప్రభుత్వానిదే. అప్పుడే ప్రజల ఆరోగ్యమే కాదు, వారి ప్రొడక్టివిటీ కూడా బాగుంటుంది అనే సూత్రాన్ని పాటిస్తున్నారు. గతంలో వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఆరోగ్యశ్రీని తీసుకువచ్చి వైద్యరంగంలో రెండు అడుగులు వేస్తే జగన్మోహన్‌రెడ్డిగారు నాలుగు అడుగులు ముందుకు వేసి ఆరోగ్య శ్రీని మరింత ముందుకు తీసుకువెళ్ళి పేదవారికి వైద్యం అందాలనే గొప్ప ఆలోచన చేశారు. ఆరోగ్యశ్రీ పరిమితి ₹5లక్షల నుండి ₹25లక్షలకు పెంచిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారిది.

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రపంచంలోనే ఎంతో గొప్పది. రాష్ట్రంలో ఉన్న ప్రతి గడప వద్దకు హెల్త్ వర్కర్లను పంపించి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకుని, వారికి బీపీ ఉందా, డయాబెటిస్ ఉందా అనేది తెలుసుకుని వారికి ఒక ప్రొఫైల్ క్రియేట్ చేసి ప్రతి గ్రామానికి డాక్టర్స్‌ను, పంపించి ప్రతి పేదవాడికి వైద్యం అందాలని ముఖ్యమంత్రి మన జగన్మోహన్‌రెడ్డిగారు ఆలోచన చేశారు. అంతేకాకుండా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేసి 53,126మంది వైద్య సిబ్బందిని నియమించారు. గ్రామాలలో హెల్త్ క్లినిక్స్ ఏర్పాటుచేశారు. మేము గ్రామాలకు వెళితే జగనన్న మా గ్రామంలో హాస్పిటల్ కట్టించారని అక్కడి ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అనేది గతంలో పట్టణాలలో, అభివృద్ధి చెందిన దేశాలలో చూశాము. మొదటిగా ఆంధ్ర రాష్ట్రంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకువచ్చి ప్రతి పేదవారికి వైద్యం అందాలని గొప్ప ఆలోచన చేశారు. అదేవిధంగా 1700పైచిలుకు 108, 104 అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. వైద్యం కోసం పేదవారి చేతుల నుండి డబ్బు ఖర్చు పెట్టే పరిస్థితి రాకుండా ప్రతి పేదవాడికి వైద్యం అందాలనే ఒక గొప్ప ఆలోచన చేసిన వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రిగారు. 10,132 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్స్‌ను, 1142 ప్రైమరీ హెల్త్ సెంటర్లను, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను, 43 ఏరియా హాస్పిటల్స్‌ను, 9 డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌ను, 3 సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను, 3 సివిల్ డిస్పెన్సరీస్‌ను, 11 టీచింగ్ హాస్పిటల్స్‌ను, 15స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 542

యూపీహెచ్‌సీలు పెట్టించి పేదవారందరికీ వైద్యం అందాలనే గొప్ప ఆలోచన చేసిన ఏకైక ముఖ్యమంత్రి మన జగన్మోహన్‌రెడ్డిగారు. పేదవారికి వైద్యం అందుతోందంటే దానికి కారణం జగన్మోహన్‌రెడ్డిగారు, ప్రభుత్వం అని సాక్షాత్తు గవర్నరు గారు తమ ప్రసంగంలో ప్రశంసిస్తూ ముఖ్యమంత్రిగారిని కొనియాడారంటే నిజంగా గ్రామాలలో ప్రజలకు వైద్యం ఏవిధంగా అందుతోందో మనం చూస్తున్నాము.

విద్య, వైద్యం తరవాత వ్యవసాయరంగం గురించి మాట్లాడుకుంటే మన రాష్ట్ర జనాభాలో 62శాతం మంది రాష్ట్ర ప్రగతికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయరంగం అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. ఈ రంగాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని, ascending agriculture growthను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకువచ్చారు. గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్చి 2019లో 27వ ర్యాంకులో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుతం 7వ ర్యాంకుకు తీసుకువచ్చారు. గతంలో చంద్రబాబునాయుడుగారు ఉన్నప్పుడు -6.5శాతం గ్రోత్ ఉన్న అగ్రికల్చర్ సెక్టారును పాజిటివ్‌లోకి తీసుకువచ్చి 5.56గ్రోత్ రేటుకు తీసుకువచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రిగారిది.

ఉ.11.10

అధ్యక్షా, గతంలో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో-6.5 శాతం ఉన్న వ్యవసాయం పెరుగుదల రేటుని ఈ రోజు పాజిటివ్‌లోకి +5.56శాతంలోకి తీసుకువచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రిగారిది కాదా అని అడుగుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చిన గౌరవ ముఖ్యమంత్రిగారిని, మన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ప్రధాన మంత్రి కిసాన్ పథకం రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం ₹13,500లు రైతులకు డబ్బులను అందిస్తున్నాము. ఎప్పుడూ లేని విధంగా 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశాము. రైతులకు ఎలాంటి అవసరమున్నా, అగ్రిటెక్ రంగంలో మారుతున్న టెక్నాలజీకి అలవాటుపడటానికి, మారుతున్న ప్రపంచంలో రైతులు వెనుకబడకుండా ఉండడానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేశాము. రైతులకు ఏదైనా ఇబ్బంది ఉంటే వాళ్ల గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రానికి వెళితే సమస్య పరిష్కారమయ్యే విధంగా గొప్ప ఆలోచన చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారని మీకు తెలియజేస్తున్నాను.

ఈ విధంగా చెప్పుకుంటే పోతే ప్రతి ఒక్కటి విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చిన వ్యక్తి మన ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారని మీకు తెలియజేస్తున్నాను. ఎప్పుడూ లేని విధంగా మహిళా సాధికారికతను తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారని మీద్వారా తెలియజేస్తున్నాను. ఈరోజు చేయూత, కాపునేస్తం, ఈబీసీ నేస్తం పథకాల ద్వారా పేద ప్రజలకు, మహిళలకు అండగా నిలబడి మహిళలను ఆర్థికంగా నిలబెడుతూ ముందుకు తీసుకువెళ్లిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారిదని తెలియజేస్తున్నాను. అన్నిటికంటే

ముఖ్యమైనది మన రాష్ట్రంలో పేద ప్రజలు ఇల్లు లేనివారు ఉన్నారు. మన రాష్ట్రంలో లక్షలాది మంది పేదప్రజలు స్థలం లేక ఉండడానికి ఇల్లు లేక ఇబ్బందిపడుతూ కూలి పనిచేస్తే వచ్చిన ₹5,000₹10,000లు చాలీచాలక అద్దె ఇంట్లో ఉంటూ వాళ్ల పిల్లలను చదివించడానికి, బట్టలు కొనడానికి కూడా డబ్బులు లేక ఉండడానికి ఇల్లు ఉంటే చాలు అనే దీనపరిస్థితులను మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారు చేపట్టిన పాదయాత్రలో ప్రజలు చెప్పిన కష్టాలను విని వాళ్ల దగ్గరకు వెళ్లి పరిస్థితులను చూశారు. మన రాష్ట్రంలో ఉన్న అతి ముఖ్యమైన సమస్య పేదవారికి ఇంళ్ల స్థలాలు. ఇళ్ల స్థలం ఉంటే ఇళ్లు కట్టుకుంటారు. ఈ పరిస్థితులని గమనించి 72 వేల ఎకరాలను సేకరించి 31 లక్షల మంది పైచిలుకు ఉన్న పేదవారికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత మన భారతదేశంలోని మన ఆంధ్రరాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారిదని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ప్రతిపక్షాలు మన గురించి మాట్లాడుతున్నాయి. వాళ్ల సొంత ఇళ్లు మన రాష్ట్రంలో ఉండవు. వాళ్ల ప్యాలెస్‌లు హైదరాబాద్‌లో ఉంటాయి. మన రాష్ట్రంలో ఉన్న పేదవారికి ఇళ్లు లేవు, పేదవారికి ఉండడానికి స్థలం లేదనే ఆలోచన ప్రతిపక్ష పార్టీలకు లేదు. ఉండడానికి ఒక ఇల్లు ఉండాలనే ఆలోచన తప్ప పేదవానికి ఇంకేమి అవసరం లేదు. ఈ ఇబ్బందిని తెలుసుకొని ముఖ్యమంత్రివర్యులు 31లక్షల మంది పేదవారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడమే గాకుండా దాదాపుగా 22 లక్షల మందికి ఇళ్లు మంజూరు చేసి దాదాపుగా 15 లక్షల దాకా ఇళ్లు పూర్తిచేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారిదని తెలియజేస్తున్నాను. Never in the history of India. ఈరోజు భారదేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎప్పుడూ ఎవరూ కూడా ఇంత పెద్దయెత్తున 72వేల ఎకరాలను తీసుకొని 31లక్షల మంది పేదవారికి ఇండ్ల స్థలాలు ఇవ్వడం ఎక్కడా జరగలేదు. We are not constructing just houses for the poor, we are constructing new towns. మన రాష్ట్రంలో 17వేల లేఔవుట్‌లను వేశారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలు అంటే ప్రతిపక్షపార్టీలు భయపడుతున్నాయి. మన రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లిన జగనన్న లేఅవుట్‌లు, జగనన్న కాలనీల ఏర్పాటు చూస్తుంటే కొత్తగా 17వేల ఊళ్లను పేదవారి కోసం నిర్మించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిదని మీకు సభ ద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గొప్ప మనస్సుతో ఆలోచించి పేదల ఇళ్లకు ఇచ్చిన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని సూచించడం జరిగింది.

మన రాష్ట్రంలో ఉన్న ప్రతి అవ్వను, తాతను పలకరిస్తే జగన్మోహన్‌రెడ్డిగారు గుర్తుకువస్తున్నారు.. మన రాష్ట్రంలో ఉన్న ప్రతి అవ్వ, తాతలకు మనవడిగా, నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ గడప గడపకు వెళ్లి ₹3,000లు వృద్ధాప్య పింఛన్‌ను వలంటీర్‌ల ద్వారా ఇవ్వడం జరుగుతుంది. సభలో గౌరవనీయులైన మన రాష్ట్ర గవర్నర్‌గారు అవ్వ, తాతలకు ₹3,000 పెన్షన్ ఇస్తున్నామంటే చూడలేక, ఓర్వలేక ప్రతిపక్షసభ్యులు సభనుంచి బయటకు వెళ్లారు. గత ప్రభుత్వంలో 38 లక్షల మందికి పెన్షన్ ఇస్తే మన ప్రభుత్వంలో 66లక్షల 38వేల మందికి పెన్షన్ ఇస్తున్నాము. 38లక్షలు ఎక్కడ? 66లక్షలు ఎక్కడ?.

ఈరోజు ₹1961కోట్లను పెన్షన్‌కు ఖర్చు పెడుతున్నాము. అవ్వ, తాతలు నెలంతా పెన్షన్ కోసం ఎదురుచూస్తారు. అవ్వ, తాతలకు పెన్షన్‌ను ఇంటికి వెళ్లి ఇచ్చే పథకాన్ని తీసుకువచ్చింది మన జగనన్న ప్రభుత్వం. గొప్ప వ్యవస్థలను తీసుకువచ్చి, అన్ని రకాలుగా మన రాష్ట్రాన్ని మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ముందుకు నడిపిస్తున్నారని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, జగనన్న రాష్ట్ర ప్రజలకు ఒక ధైర్యాన్ని ఇచ్చి, సమస్యలకు పరిష్కారాన్ని అందించి, భవిష్యత్తుపై ఆశను నిలబెట్టారు. మన రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యమంత్రిగారిని నమ్మారు. ముఖ్యమంత్రిగారు ప్రజలకు సేవకుడిగా నిలిచారు. రెండు వైపులా కూడా ఒకరిపట్ల ఒకరికి సమానమైన ఆదరణ ఉంది. ప్రజలకు, ముఖ్యమంత్రిగారికి రెండు వైపులా సమానమైన ఆదరణ ఉంది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు ప్రజలకు సేవకుడిగా, ముఖ్యమంత్రిగారిని నమ్మి సిద్ధంగా ఉన్నాం, మళ్లీ జగన్మోహన్‌రెడ్డిగారిని ముఖ్యమంత్రిని చేయాలనే ఆవశక్యత ఉందని ప్రజలు చెబుతున్నారు. ఏ మీటింగ్‌కి, ఎక్కడికి వెళ్లినా మీరు చూశారు. అదే విధంగా మొన్న దెందులూరులో జరిగిన సిద్ధం సభలో అయిదు లక్షల పైచిలుకు ప్రజలు జగనన్నను ఆశీర్వదించడానికి వచ్చారు. మళ్లీ జగనన్న మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాలనే ఆవశ్యకత ఉంది, మన రాష్ట్రంలోని పేదవారికి న్యాయం జరగాలంటే జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం ఉండాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. చంద్రబాబునాయుడు నిర్వహించిన సభలో నాలుగు లక్షలమంది ప్రజలు రాలేదు 'రా కదలిరా 'భవిష్యత్‌కు గ్యారంటీ అని చెబుతుంటే మా భవిష్యత్‌కు చంద్రబాబునాయుడు గ్యారంటీ ఇవ్వలేడని ప్రజలు సభ నుంచి వెళ్లిపోతున్నారు. రా.. కదలిరా అంటే వాళ్ల పుత్రరత్నం లోకేశ్‌బాబు కూడా రానటువంటి పరిస్థితి. రా.. కదలిరా సభలు ఫెయిల్ అవుతుంటే జగన్మోహన్‌రెడ్డిగారి సిద్ధం సభను చూసి చంద్రబాబునాయుడుగారు కూడా పేరు మార్చి మా పార్టీ సభ్యులను, మంత్రులను, పార్లమెంటు సభ్యులను సిద్ధం, సిద్ధం అంటూ తిడుతున్నారు. చంద్రబాబు సభలకు ప్రజలు రాకపోతే మా ప్రభుత్వం ఏమి చేసింది? ప్రతిపక్షపార్టీల మీద ప్రజలకు నమ్మకం లేదు. ప్రజలు విశ్వసించడం లేదు. చంద్రబాబునాయుడుగారు ప్రజలకు భవిష్యత్తు గ్యారంటీ ఇస్తామన్నా ప్రజలకు చంద్రబాబునాయుడుగారి భవిష్యత్తు మీద గ్యారంటీ లేదని ప్రజలు సభకు రాని పరిస్థితిలో అక్కడ ఉన్న మా పార్టీ శాసనసభ్యులను, మంత్రులను, ముఖ్యమంత్రిని తిడదామని సభలను పెడితే ఏమౌతుందని? చంద్రబాబునాయుడుగారు సభలో నేను ముఖ్యమంత్రిగా ఉంటే కరోనా వచ్చేది కాదు అంటారు. కేసులు పెట్టించుకోండి, పదవులు ఇస్తామని మరొకరు అంటారు. ప్రతిపక్షంలో ఉన్న సభ్యులు మాట్లాడే తీరు, వారు ఏవిధంగా ప్రవర్తిసున్నారో అర్థం కావడం లేదు. మన రాష్ట్రంలో మోసం చేసే వారికి అవకాశం ఉండదు.

ఉ.11.20

అధ్యక్షా, ద్రోహం చేసిన వాళ్లను క్షమించకూడదని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారు. మోసం చేస్తూ ప్రజలకు మాయమాటలు చెప్పే చంద్రబాబు నాయుడు గారు మాకు వద్దు, జగన్మోహన్ రెడ్డి గారే మాకు ముద్దు అని నిశ్చయించుకుని ప్రజలందరూ గౌరవ ముఖ్యమంత్రి గారే కావాలంటు

న్నారు. ఎందుకు కావాలంటున్నారో కూడా చెబుతాను. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో 50 శాతం జివిస్ డిపి వృద్ధి రేటు సాధించి మన రాష్ట్రం 16వ ర్యాంకు నుంచి నాల్గవ ర్యాంకుకి ఎగబాకింది. నిన్న తెలుగు దేశం సభ్యులు ఉద్యోగాలు అని మాట్లాడుతున్నారు. సభ సాక్షిగా అది కూడా చెప్పాలనుకుంటున్నాను. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలు 34,000 మందికి ఇస్తే, గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారి పాలనలో 4,93,000 మందికి ఉద్యోగాలు కల్పించింది మన ముఖ్యమంత్రి గారు కాదా! చంద్రబాబునాయుడు తన ఐదు సంవత్సరాల పాలనలో ఇచ్చిన మొత్తం ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం 34,108 మాత్రమే. జగనన్న ప్రభుత్వం ఇప్పటి వరకు 4,93,000 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది. అందులో 2,13,662 శాశ్వత ఉద్యోగాలు కల్పించిన విషయం తెలియడం లేదా అని చంద్ర బాబు నాయుడు గారిని అడుగుతున్నాను. నేను ఒకటే చెబుతున్నాను. అన్ని రంగాల్లో మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్న ఘనత మన ముఖ్యమంత్రి గారిది. పరిశ్రమలు ఎక్కడ అని అడుగుతు న్నారు. Industry gaints including Reliance, Adani, Tata, Infosys, Sri Cements, Century Plywood, Grasim, Jindal Group, Eco Home, Eco Steel, Laurus Lab ఇవన్నీ పరిశ్రమలు కాదా అని అడుగుతున్నాను. ఇంత పెద్దయెత్తున పరిశ్రమలు తీసుకువచ్చింది మన రాష్ట్రంలో కాదా! విశాఖపట్టణంలో ఒక్క సింగిల్ సమ్మిట్ పెడితే ₹13.5 lakh crore investments మన రాష్ట్రానికి తీసుకు వచ్చాం. రాష్ట్రంలో massive infrastructural boost never in the history in the Andhra Pradesh.

స్వాతంత్ర్యం వచ్చి దాదాపుగా 72 సంవత్సరాలు దాటింది. మన రాష్ట్రానికి గతంలో 6 పోర్టులు న్నాయి. ఈరోజు నాలుగు లొకేషన్లలో ఐదు ఫిషింగ్ హార్బర్లు, 11 మెడికల్ కాలేజీలు ఉంటే గౌరవ ముఖ్యమంత్రి వచ్చాక ఈ నాలుగు సంవత్సరాల్లో నాలుగు కొత్త పోర్టులు, 10 కొత్త ఫిషింగ్ హార్బర్లు, రెండు ఎయిర్‌పోర్టులు, 17 కొత్త మెడికల్ కాలేజీలు, మూడు ఇండస్ట్రియల్ కారిడార్స్ తెచ్చింది మన ప్రభుత్వంలో కాదా అని అడుగుతున్నాను. అంతే కాకుండా Information Technology రంగంలో కూడా ఇన్ఫోసిస్ లాంటి గొప్ప సంస్థలన్నీ వైజాగ్‌కు రాలేదా అని అడుగుతున్నాను. వైజాగ్‌ని బీచ్ డెస్టినే షన్ సిటీగా మార్చుతూ Gateway to South India గా మారుస్తూ ఐ.టి.ని పెద్దయెత్తున తీసుకువెళు తున్నది మన ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. ₹7200 కోట్ల పైచిలుకుతో అక్కడ ఆదానీ డేటా సెంటర్ రాబోతున్నది. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్‌తో బాటు టెక్నాలజీ, బిజినెస్ పార్కులను కూడా కడుతున్నారు. ఇవన్నీ అభివృద్ధి కాదా, ఇదంతా infrastructural development కాదా! ప్రభుత్వ పరిపాలన ఎప్పుడూ ప్రజల గడప వద్దకే ఉండాలి. భారతదేశంలో Governance to the doorstep చేస్తున్న ఏకైక రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రం, మన ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి గారిది. ఎందుకు అంటున్నానంటే ఒక గొప్ప సచివాలయ వ్యవస్థని, మహాత్మా గాంధీ గారు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చి 15,004 గ్రామ/వార్డు సచివాలయాలను తీసుకుని వచ్చి అన్ని శాఖల అధికా రులను గ్రామాల్లోనే కూర్చోబెట్టి డిగ్రీ చదువుకున్న 1,35,000 మంది పిల్లలను గ్రామాల్లో మీరు సర్వీస్ ప్రొవైడ్ చేయండి అని పర్మినెంట్ జాబ్స్ ఆ గ్రామాల్లో క్రియేట్ చేశారు.

అంతేకాకుండా లక్షలాది వలంటీర్లను నియమించారు. ప్రతి వలంటీర్‌కు 50 కుటుంబాలను మ్యాచ్ చేశారు. ఈ రాష్ట్రంలో Governance to the doorstep తీసుకువెళ్లాలి, ఏ విషయంపై ఏది తెలియాలన్నా రాష్ట్రం మొత్తం మీద ఏ గ్రామానికి వెళ్లినా 550 సర్వీసులు ఆ గ్రామంలోనే వాళ్లు అందుకోవచ్చు. అది పింఛను గానీ, రేషన్ గానీ 550 సర్వీసులు అదే గ్రామంలో వాళ్లకు అందుతున్నాయంటే అది Governance to the door step కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, జన్మభూమి కమిటీల్లాంటి దద్దమ్మ కమిటీలని పెట్టుకుని చేసిన పరిపాలన వారిదైతే సచివాలయ వ్యవస్థని తీసుకువచ్చి గ్రామాల్లోనే అధికారులను, వలంటీర్లను పెట్టి ప్రతి గడప వద్దకు ప్రభుత్వాన్ని తీసుకువెళ్లిన ఘనత మా ముఖ్యమంత్రి గారిది కాదా అని అడుగుతున్నాను. సచివాలయ వ్యవస్థని తీసుకువచ్చాక గ్రామాల్లో ప్రజలు సమస్యలను తీర్చుకోవడానికి ఆ సచివాలయం దగ్గరకు వెళ్లి ఇప్పటి వరకూ 9.8 కోట్ల లావాదేవీలు అక్కడే చేసుకోగలిగారు. గతంలో మండలాఫీసుకో, జిల్లా కేంద్రానికో వెళ్లే పరిస్థితి. ఎట్లా అప్లై చేసుకోవాలో తెలియని పరిస్థితి నుంచి గ్రామాల్లోనే ప్రభుత్వాన్ని మీ గడప వద్దకు తీసుకువస్తాను, ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అనే వ్యక్తి ప్రతి గడప వద్ద ఉంటారు. ప్రతి గడప వద్దకూ ప్రభుత్వాన్ని తీసుకువస్తాను అని చెప్పడమే కాకుండా చేతల్లో చూపించిన ఏకైక ముఖ్యమంత్రి Governance to the doorstep – ప్రజల గడప వద్దకే పాలనని తీసుకు వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు కాదా అన్న విషయాన్ని ప్రతిపక్షాలు కూడా అర్థం చేసుకోవాలి. ఇంత గొప్ప వ్యవస్థని ప్రజలకు అందించే గొప్ప విధానాన్ని తీసుకు వచ్చింది గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు కాదా అని అడుగుతున్నాను. నిన్న గౌరవ గవర్నర్ గారు మాట్లాడుతూ ఎంతో ప్రశంసించారు. ఇంత గొప్ప సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ఇన్ని కోట్లాది మందికి గ్రామాల్లోనే వాళ్లకు ఏ ఇబ్బంది ఉన్నా తీర్చే వ్యవస్థని తీసుకుని రావడం పట్ల గవర్నర్ గారు కూడా చాలా గర్వంగా ఫీల్ అవుతున్నారు. His Excellency the Governor himself was proudly saying my Government has created the system అని వారు చెబుతున్నారంటే ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నదో మనకర్థమవుతున్నది. అంత గొప్ప వ్యవస్థని తీసుకుని రావడమే కాకుండా ఈ విధంగా మార్పులను తీసుకుని వస్తూ అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నది.

అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను. A good objective of a leadership is to help who are doing poorly to do well and to help those who are doing well to do even better అనేది మన ముఖ్యమంత్రి గారి ఆలోచన. ఎవరైతే ఇబ్బందుల్లో ఉన్నారో వాళ్లకు సహాయం చేయాలి. కొంచెం బాగున్న వాళ్లకు మరింత సహాయం చేయాలి. పేదవాళ్లందరికీ చేయూత నందించి ముందుకు తీసుకువెళ్లాలన్న గొప్ప ఆలోచన చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు. సమాజం అభివృద్ధి చెందాలంటే చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం జరగాలనే సిద్ధాంతంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు రాష్ట్రంలో ఉన్న ప్రతి వ్యక్తికీ న్యాయం చేయాలని కుల, మత, పార్టీ బేధాలు లేకుండా చేపట్టిన కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ అందాయి. నేను గర్వంగా చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో అర్హుడై ఉంటే చాలు గౌరవ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు అందిస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతోంది. వాళ్లు ఏ పార్టీ అయినా సరే ఎక్కడా కుల, మత, పార్టీ బేధం లేకుండా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చాలనే ఆలోచన, ప్రతి పేదవాడికి చేయూతనందించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి గారు ఒక పక్క అయితే, మరొకపక్క 40 ఏళ్ల ఇండస్ట్రీ అంటారు, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశానని అంటారు. అయినా ఆయన చేయలేని ఎన్నో పనులు ఎప్పుడూ ఆలోచించని ఎన్నో పనులు అనేకం ఈ నాలుగున్నర సంవత్సరాల్లో మన గౌరవ ముఖ్యమంత్రి గారు చేయగలిగారనేది ప్రజలకు అర్థమైంది. Governance to the doorstep విద్యావ్యవస్థ రూపు రేఖలు మార్చడం, వైద్యం ప్రతి పేదవాడికి అందించడం, రైతులకు అండగా నిలబడటం, 31 లక్షల మంది పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వడం ఇవన్నీ మేము చేశాము. 14 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రంలోని పేదలకు ఎందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేకపోయారు? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రంలోని విద్యావ్యవస్థ రూపురేఖలు ఎందుకు మార్చలేకపోయారు? 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి వైద్యాన్ని ఎందుకు అందించలేకపోయారు? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు ఎందుకు రాష్ట్రంలో ఉన్న ప్రతి గడప వద్దకు ప్రభుత్వాన్ని తీసుకు వెళ్లలేకపోయారు, ఎందుకు సచివా లయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థలని తీసుకు రాలేకపోయారని అడుగుతున్నాను.

ఉ.11.30

అధ్యక్షా, ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. పేదప్రజల కోసం పనిచేసేవారు మా ముఖ్యమంత్రి అయితే, పదవుల కోసం, పదవీ వ్యామోహంతో పనిచేసేవారు చంద్రబాబునాయుడు గారు. జగన్మోహన్‌రెడ్డి గారు నేటి తరం అవసరాలు తీరుస్తూ, రేపటి తరానికి బంగారు అవకాశాలు సృష్టిస్తూ, వారికి అండగా, ఆదర్శంగా నిలబడ్డారు. Dynamic leadership, the leadership that the State require, the leadership that the State is looking for, the leadership that every citizen in the State are looking forward. అటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారిని మళ్లీ రెండవసారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకు ఈ ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు, మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాము. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసే అంశంపై మాట్లాడే గొప్ప అవకాశాన్ని నాకు కల్పించినందుకు పెద్దలు తమకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఇక్కడున్న పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జక్కంపూడి రాజా (SRI JAKKAMPUDI RAJA) (రాజనగరం): అధ్యక్షా, నిన్న గవర్నరు గారి ప్రసంగం విన్న తరవాత రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజల మేలు కోసం ఈ ప్రభుత్వం ఎంతగా పరితపిస్తోందో, ముఖ్యమంత్రిగారు ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తున్నారో స్పష్టంగా అర్థమయింది. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 2004

నుండి 2009 వరకు అధికారంలో ఉన్న హయాంలో భారతదేశంలో ఉన్న ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన రాష్ట్రం వైపు చూసి అసూయ చెందేలా పరిపాలన సాగింది. పేదవారికి ఇన్ని రకాలుగా భరోసా కల్పించే అవకాశముందా అనే విధంగా ఆదర్శవంతమైన పాలన సాగింది. రాజశేఖరరెడ్డి గారి మరణానంతరం రాష్ట్రంలోని ప్రజలందరూ ఆందోళనకు గురవుతూ, మంచి నాయకుడిని కోల్పోయాము, తిరిగి మన జీవితాలు వెనక్కి వెళ్లిపోయే పరిస్థితి ఉందని అనుకున్నారు. వారు అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రతి ఒక్క పేదవాడికి చేయూతనిచ్చారు. ఆరోగ్య భరోసా, విద్యా భరోసా ఇచ్చారు, మళ్లీ మనకి రాజశేఖరరెడ్డి గారు దూరమయ్యారు, చీకటిరోజులు మొదలవుతాయేమో అనే ఆందోళనలో ఉన్న రాష్ట్ర ప్రజలు గడచిన పదేళ్లలో అంటే 2009 నుండి 2019 వరకు అన్ని రకాలుగా వెనకబడ్డారు. ఆ తరుణంలో రాజశేఖరరెడ్డి గారి ఆశయాల కోసం స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్‌రెడ్డి గారి సారథ్యంలో ప్రజల్లో ఆశలు రేకెత్తించింది. అయితే, 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుగారు అధికారమే పరమావధిగా ఏదో రకంగా ముఖ్యమంత్రి పీఠాన్ని చేజిక్కించుకోవాలనే దురాలోచనతో వందలకొద్దీ అబద్ధాలాడి, ప్రజలను మోసగించి 650 వాగ్దానాలిచ్చి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టారు. 2014 నుండి 2019 వరకు పూర్తిగా ప్రజలకు పంగనామాలు పెట్టి, వారికి మొండిచేయి చూపిస్తూ, ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి, దొరికిన మేరకు దోచుకోవాలనుకునే ఏకైక అజెండాతో ముఖ్యమంత్రితో మొదలుపెట్టి ఆ పార్టీ ఆఖరి కార్యకర్త వరకూ అదే ఉద్దేశంతో పనిచేశారు.

అధ్యక్షా, ఆనాడు ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులను చూసి జగన్మోహన్‌రెడ్డిగారు వారిలో ధైర్యాన్ని నింపాలనే ఉద్దేశంతో ప్రపంచదేశాలలో ఏ నాయకుడూ చేయని కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 3,648 కి.మీ. పాదయాత్ర చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 13 జిల్లాల్లోని ఆంధ్రరాష్ట్ర ప్రజలతో మమేకమై వారి సమస్యలను చూసి, అధ్యయనం చేసి, నవరత్నాల పేరుతో ప్రజా మేనిఫెస్టోని తయారుచేసి, తాము అధికారంలోకి వస్తే కచ్చితంగా వాటిని చేసి చూపిస్తామని ప్రతి గడపకు వెళ్లి చెప్పారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు వైఫల్యం చెంది, తీవ్రమైన ప్రజా వ్యతిరేకత కారణంగా ప్రజలచే ఛీత్కరించబడ్డారు. జగన్మోహన్‌రెడ్డి గారికి ప్రజలు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు. 175 స్థానాలకు గాను 151 స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించారు. ఆనాటినుండి జగన్మోహన్‌రెడ్డి గారు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, నవరత్నాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని దృఢసంకల్పంతో పనిచేస్తున్నారు. తద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోబాటు ఇళ్లు లేని నిరుపేదలకు నీడ కల్పిస్తూ, రైతన్నల సంక్షేమం కొరకు వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ ముందుకు వెడుతున్నారు. విద్య, వైద్యం, సుపరిపాలన కొరకు అనేక పథకాలు తీసుకువచ్చి, సంక్షేమ ఫలాలను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. పారిశ్రామిక అభివృద్ధి, మహిళా సాధికారతతోబాటు సమాజంలో అట్టడుగు వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్గాల పేదలందరికీ సమాన న్యాయం అందిస్తూ, అన్ని రంగాలనూ

అభివృద్ధి పథంలో నడిపిస్తూ భారతదేశంలో ఆదర్శవంతమైన ప్రభుత్వంగా తండ్రిని మించిన తనయుడిగా, మంచి నాయకుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రజలకు సేవ చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ప్రతిపక్షాలు కేవలం పేదవాడికి మంచి జరగకుండా అడ్డుపడాలనే దుర్బుద్ధితో చంద్రబాబు నాయుడుగారు 14 సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు. వారి పేరు చెబితే గుర్తు వచ్చే ఒక్క పథకం, ఫలానా ప్రాంతంలో ఈ విధమైన అభివృద్ధి జరిగిందని చెప్పుకోవడానికి లేని పరిస్థితి ఉంది. ఆరోగ్యశ్రీ, నాడు-నేడు పథకాల ద్వారా మహిళల్లో చైతన్యం నింపుతూ వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడగలిగేలా, వారికి చేయూతనిస్తున్నది ఈ ప్రభుత్వం. ఈ విధంగా అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు.

అధ్యక్షా, ప్రతిపక్షంవారు ఇదంతా పేదలకు దోచిపెట్టేస్తున్నారని మాట్లాడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించాలనే ఆలోచిస్తున్నారు. ఒక్కోదానికీ ₹700-800కోట్లు వ్యయం అవుతున్నా, పేదవారికి నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. ఎక్కువ తీరప్రాంతం కలిగి ఉన్న మన రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చేయని రీతిలో పోర్టులను, ఫిషింగ్ హార్బర్‌లను నిర్మిస్తూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి, రాష్ట్రం ఆర్థిక పురోగతి సాధించాలనే దూరదృష్టితో అడుగులు వేస్తున్నారు. గ్రామ స్థాయిలో కూడా గతంలో లేని అనేక వ్యవస్థలను ఈ ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేశారు. గ్రామ సచివాలయాలంటే కేవలం రెండంతస్తుల భవనమో, నాలుగు ఇటుకలతో కూడిన కార్యాలయమో కాదు. రెండస్తుల భవనం.

ఉ.11.40

ఇవాళ 550కి పైగా సర్వీసులను ప్రజల ముంగిటకు తీసుకువచ్చారు. ఎవరిరికీ ఏ చిన్న అవసరం వచ్చినా వాళ్ల గ్రామంలోనే, కేవలం నాలుగు అడుగుల దూరంలో గ్రామ సచివాలయాలను జగన్మోహన్ రెడ్డిగారి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్రామ వ్యవస్థను ప్రజల దగ్గరకు తీసుకువచ్చి ప్రతి యాభై ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించారు. సేవా దృక్పథం ఉన్నవారిని వలంటీర్లుగా నియమించిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారికే దక్కింది. గ్రామ వలంటీర్‌తో పాటు దాదాపు 11 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివిధ అధికారులను గ్రామ సచివాలయాల్లో నియమించారు. ప్రజలు తమ తమ అవసరాల నిమిత్తం చిన్న అర్జీ తీసుకువచ్చి గ్రామ సచివాలయాల్లో ఇస్తే, సత్వరమే నిర్దిష్టమైన కాలసమయంలోపు అర్జీ పరిష్కారమయ్యే అవకాశం ఉంది. ఇబ్బందుల్లో, కష్టాల్లో ఉన్న ప్రజలకు సత్వరమే శాశ్వత పరిష్కారం లభించే గొప్ప వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల చెంతకు తీసుకువచ్చారు.

అంతేకాకుండా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశారు. గతంలో మనం చూశాం. రైతులకు కష్టం వస్తే పట్టించుకునే నాథుడే లేని పరిస్థితి గతంలో ఉండేది. రైతులకు ఏదైనా అవసరముంటే సంబంధిత మండలవ్యవసాయ శాఖాధికారిని మాత్రమే కలవాల్సిన పరిస్థితిని మనం చూశాం. రైతులు

సహాయం నిమిత్తం వ్యవసాయశాఖాధికారి దగ్గరకు వెళ్లిన సమయంలో వారు ఇతర అధికారిక కార్యక్రమాల వల్ల అందుబాటులో లేనప్పుడు సకాలంలో రైతులకు భరోసా లభించేది కాదు. కానీ ఇవాళ జగన్మోహన్ రెడ్డిగారు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి, సిబ్బందిని నియమించిన కారణంగా విత్తనాల నుంచి ధాన్యం విక్రయం వరకు కూడా అన్ని స్థాయిల్లో ప్రభుత్వం సహాయసహకారాన్ని అందించే పరిస్థితులను నెలకొల్పారు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అందులో భాగమే రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు. అంతేకాకుండా వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటు కూడా ఉంది. గతంలో మనమంతా చూశాం. గతంలో ఒక మండలానికి కేవలం ఒక పీహెచ్‌సీ ఉండేది. మా రాజానగరం నియోజకవర్గంలోని సీతానగరం మండల కేంద్రంలో ఎప్పుడో నిర్మించిన ఒక పీహెచ్‌సీ ఉంది. అది కూడా శిథిలావస్థకు చేరింది. పీహెచ్‌సీలలో సరైన సిబ్బంది కూడా లేని పరిస్థితి ఉండేది. కానీ ఇవాళ జిల్లా స్థాయిలో ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం జరుగుతోంది. ప్రతి రెవెన్యూ డివిజన్‌కు ఒక ఏరియా ఆసుపత్రి నిర్మాణం జరుగుతోంది. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 30 పడకల సీహెచ్‌సీ ఆసుపత్రి ఏర్పాటు జరిగింది. ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వాసుపత్రుల ఏర్పాటు జరగాలని ప్రభుత్వం భావించి అందులో భాగంగానే మండలానికొక పీహెచ్‌సీ, ఒక సీహెచ్‌సీని ఏర్పాటుచేసింది. చివరకు గ్రామ స్థాయిలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంచింది. అర్ధరాత్రైనా, అపరాత్రైనా వైద్యం నిమిత్తం విలేజ్ హెల్త్ క్లినిక్‌కు వచ్చేవాళ్లకు సత్వరమే వైద్యం అందించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఎవరికైనా ఆరోగ్య సమస్యలొస్తే నాణ్యమైన వైద్యసేవలను పేదవాళ్లకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులువేసింది. అందులో భాగంగానే వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుగా మనం చెప్పుకోవాలి.

అలాగే BMCU (Bulk Milk Cooling Units), Digital Librariesను కూడా ప్రతి గ్రామంలో నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ప్రతి పేదవాడి పిల్లలు బాగా చదువుకుంటే వాళ్ల తలరాతలు మారుతాయని ముఖ్యమంత్రిగారు భావించారు. తద్వారా భవిష్యత్తు తరాలైనా ఆర్థికంగా ఎదగగలిగే పరిస్థితి ఉండే విధంగా ముఖ్యమంత్రిగారు గ్రామస్థాయిలో వాటిని ఏర్పాటుచేశారు. మామూలుగా మనం ఎవరికైనా పది రూపాయలిస్తే రేపటి లోపలే ఖర్చు అయ్యే పరిస్థితి ఉంటుంది తప్ప శాశ్వత పరిష్కారానికి వీలు ఉండదనే విషయాన్ని డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు చెప్పిన మాటలకు అనుగుణంగా ముఖ్యమంత్రిగారి స్ఫూర్తి ఉంది. తద్వారా ప్రతి పేదవాడు బాగా చదువుకుంటున్న కారణంగా ఇవాళ డాక్టరుగా, ఇంజనీర్‌గా, ఉన్నత స్థాయిలో అధికారిగా ఎదుగుతున్నాడు. తద్వారా ఏ ఒక్కరికో పరిమితం కాకుండా మొత్తం కుటుంబంతోపాటు సమాజంలో ఒక మార్పును తీసుకువచ్చే అవకాశం ఉంటుదనే ఆలోచనతో అటువంటి పరిస్థితులను జగన్మోహన్‌రెడ్డిగారు రాష్ట్రంలో నెలకొల్పారు. అదే ఆలోచన గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డిగారి హయాంలో జరిగింది. ఈనాడు జగన్మోహన్ రెడ్డిగారు

తండ్రికి మించిన తనయుడిగా అధికారం చేపట్టిన అనతికాలంలోనే రాష్ట్రంలో ఉన్న దాదాపు 43–44 వేల ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను నాడు-నేడు కార్యక్రమం క్రింద మార్చగలిగారు. తద్వారా పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పరిస్థితిని తీసుకువచ్చారు. విద్యార్థుల్లో మార్పు కనబడుతోంది. కచ్చితంగా మనం కూడా చదువుకోవాలి, జగన్మోహన్ రెడ్డిగారు ఉన్నతాశయంతో వేల కోట్ల రూపాయలను వెచ్చించి మనమీద ఖర్చు చేస్తున్నారనే ఆలోచనతో విద్యార్థిలోకం ఉంది. దాన్ని సద్వినియోగం చేసుకుని కచ్చితంగా బాగా చదువుకుని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, ముఖ్యమంత్రిగారికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చే రీతిగా వ్యవహరించాలనే ఉద్దేశంతో విద్యార్థులు కనిపిస్తున్నారు.

గ్రామాల్లో ఇన్ని రకాలుగా మార్పులు జరుగుతున్నాయి. మా నియోజకవర్గానికి ప్రక్కనే గోదావరి తల్లి ఉంది. అయినప్పటికీ ప్రజలకు తాగడానికి కనీసం ప్యూరిఫై వాటర్ అందే పరిస్థితి లేదు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా చాలా గ్రామాల్లో ఇవాల్టికి కూడా తాగునీటికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనబడుతోంది. జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం మేజర్ వాటా సొమ్ము సమకూర్చిన కారణంగా నియోజకవర్గ స్థాయిలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌ను తీసుకురావడమే కాకుండా ప్రతి గ్రామానికి OHR Tankతో పాటు GLR (Ground Level Reservoir) ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఇంటికి ప్యూరిఫైడ్ వాటర్‌ను అందించే గొప్ప వ్యవస్థకు ప్రభుత్వం శ్రీకారం చుట్టుంది. ఆ క్రెడిట్ జగన్మోహన్ రెడ్డిగారికే దక్కుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అభివృద్ధి విషయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులకు వేరే ఆలోచన ఉంటుంది, వాళ్ల నిర్వచనం వేరుగా ఉంటుంది. ఇవాళ ప్రభుత్వం నిర్వచనం వేరు. తెలుగుదేశం పార్టీ నిర్వచనం ప్రకారం అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు గారు ఆర్థికంగా ఎదగాలి, వారి తనయుడు లోకేశ్ గారి హెరిటేజ్ కంపెనీ పేరుచెప్పి విచ్చలవిడిగా డబ్బు సంపాదన జరగాలి, జన్మభూమి కమిటీల పేరు చెప్పి ప్రజల నుంచి డబ్బులు నొక్కేయాలనే ఆలోచన వాళ్ల అభివృద్ధిగా భావించారు. బాధ్యతగల ప్రభుత్వంగా ఇవాళ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రతి పేదవాడు కచ్చితంగా ఆర్థికంగా ఎదగాలి, వాళ్ల ఆర్థిక పరిస్థితులు మారాలనే ఆలోచనతో ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే వ్యవసాయరంగానికి సంబంధించి రైతాంగానికి రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అదే విధంగా హెల్త్ క్లినిక్‌లు, గ్రామ సచివాలయాలు, నాడు-నేడు కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని విధాలుగా ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇదంతా ప్రభుత్వ నిర్వచనంగా మనమంతా భావిస్తున్నాం, ముఖ్యమంత్రి గారి ఆలోచన అని నేను చెబుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న తరుణం. ఇదేదో నాలుగు గోడల మధ్య, ఏసీ రూముల్లో కూర్చుంటేనో, లేక నలుగురు అధికారులతో చర్చిస్తే ముఖ్యమంత్రిగారికి వచ్చిన ఆలోచన కాదు. ఇందాక చెప్పినట్లుగా గతంలో ఎప్పుడూ ఏ నాయకుడూ చేయని గొప్ప సాహసోపేతమైన కార్యక్రమంగా చెప్పుకోవాలి. జగన్మోహన్ రెడ్డిగారు తన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా లక్షల మందితో మమేకమై, వాళ్ల సాధకబాధకాలను దగ్గర్నుంచి చూసి వాటిపై మనసుపెట్టి పరిపాలనను ప్రతి పేదవాడికి అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు నడుస్తోంది.

అంతేకాకుండా ఇళ్ల పట్టాల కార్యక్రమం గురించి కూడా చెప్పుకోవాలి. గతంతో పోల్చి చూస్తే పెను మార్పులు కనిపిస్తాయి. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గారు హైదరాబాద్ మహానగరంలో దాదాపు ₹100కోట్లకు పైగా వెచ్చించి తన సొంత ఇంటిని నిర్మించుకుని తను విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి తన స్వార్థ స్వప్రయోజనాల కోసం, లగ్జరీ కోసం ఆలోచన చేశారు తప్ప మరొకటి కాదు. పేదవాడికి కనీసం నాలుగు అడుగుల స్థలం ఉండాలి, వాళ్లు నివసించేందుకు చిన్న గూడు కల్పించాలనే కనీస బాధ్యతను గత ప్రభుత్వ పెద్దలు మరిచారు. ఆనాడు స్వప్రయోజనాన్ని ఆశించి చంద్రబాబు నాయుడుగారు ఇళ్లు నిర్మించుకున్నారు తప్ప రాష్ట్రంలోని ఏ ఒక్క పేదవాడికి కూడా కనీసం అంగుళం భూమి ఇచ్చిన పాపాన పోలేదు.

జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ కాలంలో ప్రతి పేదవాడికి ఇంటిని నిర్మించి ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బహుశా స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు భారతదేశంలోని ఇతర అన్ని రాష్ట్రాలు కలిపి పేదలకు ఎన్ని పట్టాలిచ్చి ఉంటారో తెలియదు కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 31లక్షల 75 వేల మందికి ఇళ్ల పట్టాలను ప్రభుత్వం అందించింది. అది కూడా ఎక్కడో ఊరికి దూరంగానో అడవిలోనో కాదు. నివాసయోగ్యంగా ఉండేట్టుగా ఇళ్ల పట్టాలను ప్రభుత్వం పేద ప్రజలకు అందించి లబ్ధిదారులు సంతృప్తిగా ఉండేట్టుగా ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అది కూడా కేవలం పేదలకు ఇంటి పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నట్టుగా కాకుండా ఎక్కడైతే ప్రభుత్వ భూములు అందుబాటులో లేవో, అక్కడ రైతులను ఒప్పించి, వాళ్ల మనసుకు ఎక్కడా గాయం కాకుండా రైతులకు, వాళ్ల భూములకు అటాచ్‌మెంట్ ఉండే విధంగా కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. గత చంద్రబాబు నాయుడుగారి హయాంలో జరిగిన విధంగా రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కునే కార్యక్రమం చేయకూడదని ప్రభుత్వం భావించింది. అందులో భాగంగా భూములిచ్చిన రైతులకు న్యాయపరంగా పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. తద్వారా గ్రామాలకు అతి సమీపంలో చక్కటి భూములను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆ భూముల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేస్తోంది. అందులో భాగంగా గ్రావెల్ రోడ్ల నిర్మాణం, ల్యాండ్ లెవెలింగ్ అవసరం ఉంటే అక్కడ ల్యాండ్ లెవెలింగ్ చేసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో కూడా ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల పట్టాలిచ్చే కార్యక్రమాలు చేసేవి. కానీ అవి ఎక్కడో గ్రామానికి దూరంగా, మిగులు భూముల్లో పేదలకు ఇంటి

స్థలాలు ఇచ్చే పరిస్థితి ఉండేది. ఆయా స్థలాల్లో ఎవరైనా ఇంటి నిర్మాణం చేయాలంటే భయపడే పరిస్థితి ఉండేది. అక్కడ కరెంటు, నీటి లభ్యత అందుబాటులో ఉండేది కాదు.

ఉ.11.50

గతంలో ఎక్కడైనా ఇంటి నిర్మాణాలకు భూమి ఇచ్చారంటే అవి నీటిలో మునిగిపోయే భూములై ఉండేవి. లబ్ధిదారుడు ఇల్లు కట్టుకునేందుకు ధైర్యం చేయలేని పరిస్థితి ఉండేది. అక్కడ విద్యుత్ లైన్ కానీ, మంచినీటి సరఫరా లైన్ కానీ ఏర్పడి ఉండేది కాదు. ఎవరైనా ఇల్లు కట్టుకునేందుకు ముందుకు వచ్చారంటే వారు బోర్ వేసుకునేందుకు, విద్యుత్ లైన్ ఏర్పాటుకు లక్షల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి ఉండేది. అటువంటి పరిస్థితుల్లో లబ్ధిదారులకు ఇచ్చిన ఆ ఇంటి పట్టాను బీరువాలో పెట్టుకునే పరిస్థితి ఉండేది. కానీ ఈ రోజు ఇళ్ల నిర్మాణ ప్రాంతాల్లో చక్కగా విద్యుత్ లైన్స్ వేయడం జరుగుతోంది. బోర్లు వేయించి ఇవ్వడం ద్వారా ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకువచ్చిన పరిస్థితి ఈ రోజు కనిపిస్తోంది. ఈ రోజు కొన్ని చోట్ల కొత్తగా వేసిన లేఔట్స్‌లో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేస్తున్నారు. అంటే ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆ భూములలో అన్ని రకాల వసతులను కల్పించి ఏవిధంగా అమ్ముకుంటాడో పేదవాడు నిర్మించుకునే ఇళ్లకు కూడా అంతకు మించి అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నాం. పేదవారికి ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమం ఒక యజ్ఞం లాగా జరుగుతోందని చెప్పాల్సిన అవసరం ఉంది.

పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకునే కార్యక్రమం చేయడం లేదు. ఇప్పటికే రాష్ట్రం అంతటా ఒక పక్క రిజిస్ట్రేషన్ల కార్యక్రమం జరుగుతోంది. ఎవరికైనా ఏదైనా అవసరం వచ్చి ఇంటిని, ఇంటి స్థలాన్ని బ్యాంకులో తనఖా ఉంచి అప్పు తెచ్చుకోవాలనుకున్నప్పుడు వ్యక్తిగత కారణాల వలన ఎప్పుడైనా వారు అమ్ముకోవాల్సిన అవసరం వస్తే వారికి ఆ హక్కుల్ని కల్పిస్తూ ప్రభుత్వం ఈరోజు రిజిస్ట్రేషన్స్ కూడా చేసి ఇస్తోంది. వారితోపాటుగా దాదాపు 31.75లక్షల ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారిలో దాదాపుగా 20 లక్షల మందికిపైగా వారి ఇంటిపై రుణాలను మంజూరు చేయడం జరిగింది. పేదవారికి మంచి చేయాలనే సత్సంకల్పంతో బలమైన విశ్వాసంతో జగన్మోహన్‌రెడ్డి గారు పనిచేస్తున్నందువలనే సాధ్యమవుతోంది. లేకపోతే ఊరకనే అనుకుంటే జరిగే పనులు కావు.

గతంలో మనం చూశాం. ఎన్నికలు వచ్చాయనేసరికి సామాజికవర్గాల పేరులు చెబుతూ ఏదో ఒకరకంగా ఆయా సామాజికవర్గాల ఓట్లను వేయించుకోవాలని సంకల్పించి ఓట్లు వేయించుకుని ఎన్నికలు అయిపోయిన తర్వాత వారికి మొండిచేయి చూపించే పరిస్థితులు ఉండేవి. ఈ ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అత్యంత పెద్దపీట వేస్తోంది. కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తోంది. రాజ్యసభ అంటేనే భారతదేశంలోనే అత్యున్నతమైన చట్టసభ. అటువంటి చట్ట సభలకు గతంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు ఎవరిని ఎంపిక చేసి పంపించేవారంటే ఎవరైతే బరువైన సూట్ కేసులు ఇస్తారో, ఎక్కువ సొమ్ము ఎవరు ఇస్తారో వారిని ఎంపిక

చేసి వాళ్లకు రాజ్యసభ సీటు కట్టబెట్టే పరిస్థితి ఉండేది. ఈ రోజు బీసీ వర్గాలకు చెందిన మోపిదేవి వెంకటరమణ గారు, ఆర్.కృష్ణయ్యగారు, పిల్లి సుభాష్ చంద్రబోస్‌గారు, మస్తాన్‌రావు గారి వంటి వారిని ఎంపికచేసి అత్యున్నతమైన చట్టసభలకు పంపించడం జరిగింది.

ఎవరైతే ఈ రాష్ట్రంలోని బీసీలు దేశంలోని అత్యున్నతమైన చట్ట సభల్లో గొంతెత్త గలుగుతారో అటువంటి వారికి అవకాశం ఇవ్వాలి, తద్వారా బీసీలకు మేలు చేయాలన్న ఆలోచనతో జగన్మోహన్‌రెడ్డి గారు అడుగులు ముందుకు వేస్తున్నారు. కేబినెట్‌లో దాదాపు 65 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు అవకాశం ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా స్థానిక సంస్థలు కానీ, గుడి, బడి కమిటీలు, మార్కెట్ యార్డు కమిటీల్లోను, ట్రస్ట్ బోర్డుల్లోనూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చట్టాన్ని తీసుకువచ్చారు. రాజకీయంగా వారి ఎదుగుదలకు పట్టుదల కలిగిన నాయకుడుగా జగన్మోహన్‌రెడ్డి గారు పనిచేస్తున్నారు. ఆర్థికంగా పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో అమ్మఒడి, చేయూత, ఆసరా, విద్యాదీవెన, వసతిదీవెన, చేదోడు వంటి పథకాలను ప్రభుత్వం తీసుకువచ్చింది. ముఖ్యంగా బీసీలకు అన్నీ రకాలుగా అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారికి ఆర్థిక చేయూతను కూడా అందించే కార్యక్రమం చేస్తోంది. అనేక చట్టాలను, సంస్కరణలను తీసుకురావడం ద్వారా బీసీలకు మేలు చేకూర్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేస్తోంది. ఒక పక్కన సామాజికవర్గాల పరంగానే కాకుండా మహిళను రాజకీయంగా, సామాజికంగా పైకి తీసుకురావాలని మహిళా పక్షపాతిగా అనేక రకాల పథకాలు, చట్టాలు తీసుకువచ్చి మహిళలు కూడా పైకి ఎదగాలనే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి గారు పనిచేస్తున్నారు.

నిన్న సభలో గవర్నరు గారు ప్రస్తావించిన విషయాలపై రాష్ట్ర ప్రజలంతా సంతోషం, ఆనందంగా ఉన్నారు. ఈ రాష్ట్రానికి మంచి జరగాలంటే రాబోయే రోజుల్లో జగన్మోహన్‌రెడ్డి గారిని ఆశీర్వదించాలనే ఆలోచనతోనే ప్రజలున్నారు. మొన్న అన్న జగన్మోహన్ రెడ్డి గారు దెందులూరు సభలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని పేదవారికి మంచి చేయాలనే ఉద్దేశంతో 124 సార్లు, గడచిన 57 నెలలుగా బటన్ నొక్కాను, ప్రజలు కచ్చితంగా మరొకసారి మనకు అవకాశం ఇవ్వడానికి రెండు బటన్లు నొక్కలేరా! ఆలోచన చేయమని అన్నారు. కచ్చితంగా ప్రజలు ఆ రెండు బటన్లు నొక్కుతారు, మళ్లీ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి అందిస్తారన్న మాటను కూడా ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమైన కృతజ్ఞతలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్ యూ.

MR. SPEAKER: The House is adjourned for lunch break.

(The House then adjourned for lunch break at 11:57 A.M.)

మ.03.10

(THE HOUSE RE-ASSEMBLED AT 3:10PM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

MR. SPEAKER: I would like to make an announcement.

గౌరవ సభాపతిచే ప్రకటన (ANNOUNCEMENT BY THE HON'BLE SPEAKER)

"I am to announce to the House that I have received the following message from the Legislative Council. In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return here with a copy of the following bills as passed in the Andhra Pradesh Legislative Assembly. At its sitting held on 6th February, 2024 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration. I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 6th February, 2024 without any amendments."

1. The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2024 (L.A.Bill No.1 of 2024).

2. The Andhra Pradesh Advocates' Clerks' Welfare Funds (Amendment) Bill, 2024, (L.A.No. 2 of 2024).

గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ (MOTION OF THANKS TO GOVERNOR'S ADDRESS)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): శ్రీకాంత్‌రెడ్డిగారు.

శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి (SRI GADIKOTA SRIKANTHREDDY) (రాయచోటి): అధ్యక్షా, ధన్యవాదాలు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉన్న పరిస్థితుల గురించి గవర్నర్‌గారు తన ప్రసంగంలో చెప్పిన ప్రతి మాటా ఇక్కడ ఉట్టిపడుతోంది. ఈ నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ, అన్ని వర్గాల ప్రజలకు ఎంత మేలు జరిగిందనే విషయాన్ని గమనిస్తే ప్రతి మనిషికీ మేలు జరిగే విధానం, దాన్ని శాచ్యురేషన్ విధానంలో ప్రజలకు చేర్చే విషయంలో పాటించిన పారదర్శకత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అమ్మఒడి రూపేణా 43లక్షల తల్లులకు ఏటా ₹15,000 ఇవ్వడం ఎంత గొప్పదో, దాని మూలంగా పేదవాళ్ళు పిల్లలను చదివించుకునే అవకాశం కల్పించిన విధానంలో ఎంత మార్పు వచ్చిందో, పేద పిల్లలు చదువుకోవాలనే ఆలోచనతో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి, పేదవాళ్ళు, లారీ క్లీనర్ లాంటి వాళ్ళు ఏరోజూ కలలో కూడా ఊహించని వాళ్ళు, అమెరికాకి వెళ్ళి యునైటెడ్ నేషన్స్‌లో మాట్లాడే అవకాశం కల్పించారు. ఇవన్నీ ఎందుకు జరిగాయంటే విద్యలో వచ్చిన మార్పుల వల్ల. పేదవాళ్ళకు విద్యను బాగా అందించాలనే

సదుద్దేశంతో దాదాపు 24లక్షల మంది తల్లులకు విద్యాదీవెన, వసతిదీవెన రూపంలో ₹20వేల కోట్లకు పైగా డీబీటీ ద్వారా ఇచ్చిన డబ్బులు, 79లక్షల అక్కచెల్లెళ్ళకు ₹27వేల కోట్లు మాఫీ చేసే విషయం, 45నుంచి 60సంవత్సరాలు ఉండే మహిళలకు చేయూత రూపంలో ఇచ్చిన దాదాపుగా ₹20వేల కోట్లు, ఇలా చెప్పుకుంటూ పోతే కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి పథకాల ద్వారా ₹2,53,000 కోట్లు పేద ప్రజలకు చేర్చే విషయంలో దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా జరగని సంక్షేమాన్ని ఇచ్చి, మిగతా రాష్ట్రాల వారు కూడా ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా పథకాలు కల్పించారు. 67లక్షల మందికి పెన్షన్ ఇస్తూ, అందులో 43లక్షల మంది మహిళలు పెన్షన్ తీసుకోవడాన్ని గమనించాలి.

అందుకే నీతిఆయోగ్ కూడా చెప్పిన విధంగా 2019లో పేదరికం ఎలా ఉంది, తరవాత అది ఎంత తగ్గింది అనే ఒక్క పాయింట్ చాలు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే విషయంలో ఈ పాయింట్ గురించి ఆలోచించాలి. 12శాతం ఉన్న పేదరికం 4శాతానికి తగ్గిందంటే ఇదెంత గొప్ప విషయమో అందరినీ ఒకసారి ఆలోచించమంటున్నాను. వారు ఏదో ఒక రూపేణా ఆరోపణలు చేయాలి అని మాట్లాడుతున్నారు తప్ప జరిగిన మార్పును, మంచిని ప్రతిపక్ష పార్టీ ఏ రకంగానూ పొగడలేదు. కానీ వాళ్ళు చేసే విమర్శలు చూసినప్పుడు బాధ కలుగుతుంది. గతంలో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడుగారు సంక్షేమంపై ఎందుకు ఆలోచన చేయలేకపోయారని ప్రశ్నిస్తే ఎదురుదాడి రూపేణా మాట్లాడతాడు. ఒక్క సంక్షేమమే కాదు, ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో, 2014 నుంచి 2019 వరకు ఎంత మందికి ప్రభుత్వ ఉద్యోగులు ఇచ్చారో, 2019 తరవాత 2024 వరకూ జగన్మోహన్ రెడ్డిగారు ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారో ఫిగర్స్ ఉన్నాయంటే దానిపై మాట్లాడడానికి ముందుకు రారు. ఉద్యోగాల కల్పన, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్రంలో జరుగుతున్న పోర్టుల నిర్మాణం, 17 మెడికల్ కాలేజీలు, ఫిషింగ్ హార్బర్స్, పెట్టుబడులు పెట్టే సదస్సులో దేశంలోని నంబర్ వన్ బిజినెస్‌మెన్ అంతా ఒక వేదికపై కూర్చుని జగన్మోహన్ రెడ్డిగారిని ప్రశంసించిన రోజే ఏ రకమైన ఆలోచనలు, ముందు చూపు ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డిగారు అని రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగింది. ఇంతగా రాష్ట్రం గురించి ఆలోచిస్తుంటే కేవలం ఎన్నికలలో ఎలా లబ్ధిపొందాలనే ఆలోచనతో విమర్శలు చేసే పద్ధతిని అవలంబిస్తున్నారు తప్ప, నిర్మాణాత్మకంగా ఈ పథకంలో ఇలాంటి తప్పు జరిగింది, ఫలానా వాళ్ళకు ఈ పథకం చేరలేదు, ఈ రకంగా ఇక్కడ అవినీతి జరిగింది అని మాట్లాడే ధైర్యం వాళ్ళకు లేదు. అందుకే వ్యక్తిగత విమర్శలు చేస్తూ, బూతులు మాట్లాడుతూ, నేను మందు ఇస్తాను, మీరు మందు తాగండి లాంటి సందేశాలతో మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకుడిని చూస్తే సిగ్గనిపిస్తోంది. నాయకత్వం అంటే అది కాదు.

ప్రభుత్వం అంటే ఒక బాధ్యత. మేనిఫెస్టోని ఒక భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి, నేను మేనిఫెస్టో ఇంటింటికి పంపిస్తున్నాను, దాన్ని నేను అమలుచేశానో లేదో చూడండి అని చూపించే ధైర్యం గతంలో ఎప్పుడూ లేదు. అది కేవలం జగన్మోహన్ రెడ్డిగారికి మాత్రమే ఉంది. 2014లో చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు. మేనిఫెస్టోలో ఏం చెప్పారు, ఏం అమలు చేశారని అడిగితే, ఆ

మేనిఫెస్టోని చూపించే ధైర్యం లేక, దాన్ని మాఫీ చేసిన వ్యక్తి ఆయన. ఇలాంటి వాళ్ళు విమర్శలు చేసేది. ఇప్పుడేమో జగన్మోహన్ రెడ్డిగారు పేదవాళ్ళకు అంతా పంచేశారని మాట్లాడుతున్నారు. పేదరికం 12శాతం నుంచి 4శాతానికి తగ్గిన విషయాన్ని గమనించకుండా విమర్శలు చేసి, ఓట్ల కోసం జగన్మోహన్ రెడ్డిగారి కన్నా ఎక్కువ ఇస్తానని మాట్లాడుతున్నాడు. ఏరకంగా ఎక్కువ ఇస్తారని అడిగితే చెప్పలేని పరిస్థితి. అలాంటి వాళ్ళని నమ్మితే పేదవాళ్ళు నష్టపోతారు. నాయకుడికి క్రెడిబిలిటీ ఉండాలి. ఒక పార్టీలో ఉన్న వ్యక్తులకు భవిష్యత్తులో ఎన్నికలకు వెళ్ళేముందు ధైర్యం ఉండాలి. మీ గుండెపైన చేయి వేసుకొని మీకు మంచి జరిగితే నాకు అండగా నిలబడండి అనే గొప్ప ఆలోచనతో ఒక వ్యక్తి ప్రజలను అడుగుతున్నాడంటే, ఆ నాయకుడి గొప్పతనం, క్రెడిబిలిటీ గురించి ఒకసారి ఆలోచించండి. నాయకత్వం అంటే అలా ఉండాలి. దాన్ని భరోసాగా తీసుకోవాలి. కేవలం ఎన్నికల్లో లబ్ధిపొందాలి అనే ఏకైక ఆలోచనతో ముందుకు పోవడం కాదు. వారు చేసిందేంటి? ఒక పక్క పరిశ్రమల గురించి ఆలోచిస్తే వారికంటే గొప్పగా పరిశ్రమలు వచ్చినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. మరొక పక్క ఫ్యూచర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం గల్ఫ్ దేశాలన్నీ ట్రేడింగ్ ద్వారా లాభం పొందుతున్నాయి. ఆదాయం పెరుగుతున్నది. ఉద్యోగాలు పెరుగుతున్నాయి. ఐదు సంవత్సరాలలోనే, కళ్ళ ముందర త్వరలో ప్రారంభం అవ్వడానికి సిద్ధంగా ఉన్న పోర్టులు వారికి కనపడవా? ఈరకంగా అన్ని మంచి పనులు చేస్తుంటే, మా విధానం ఒక్కటే, కేవలం బురద చల్లటమే అనడం సరైనది కాదు. గణాంకాలు చెప్పాలంటే నా దగ్గర క్లియర్ స్టాటిస్టిక్స్ ఉన్నాయి. కానీ అంత సమయం లేదు. గణాంకాలలో కాదు, జరిగిన వాస్తవాలు ఎలా ఉన్నాయన్నది ఆలోచించాలి. ఈరోజు ఛాలెంజ్ చేస్తున్నాం. ఏ విషయాల గురించి అయినా మేము చర్చకు రెడీ. ప్రజలకు వారి కంటే మంచి పరిపాలన ఇచ్చాం అని చెప్పే ధైర్యం మాకుంది. ఫలానా విషయాల్లో మేము కూడా ఇలాంటివి చేశామని అనే ధైర్యం వాళ్ళకు ఎందుకు లేదు అని ప్రశ్నిస్తున్నాను.

మ.3.20

అధ్యక్షా, విద్యారంగంలోనే కాకుండా వైద్యరంగంలో కూడా ప్రియతమ నేత రాజశేఖర్ రెడ్డిగారు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన తరవాత దానిలో అనేక ప్రోసీజర్స్ పెట్టి ₹5లక్షల నుండి ₹25లక్షల వరకూ ఆరోగ్యశ్రీని పెంచిన విషయం ఎంత గొప్పగా ఉందో ఆలోచించాలని కోరుతున్నాను. ఏ ఆలోచన చేసినా పేద వారికి మంచి చేయాలనే. గ్రామాలలో హెల్త్ సెంటర్స్, సచివాలయాలు నిర్మించాలనే ఆలోచనతో ముందుకు వెళ్తారు. ఈరోజు ఇచ్ఛాపురం నుండి కుప్పం వరకూ గ్రామాలలో15,000 సచివాలయ బిల్డింగ్స్‌ని అన్ని మౌలికసదుపాయాలతో నిర్మించారు. గ్రామానికి ఇంత మంచి బిల్డింగ్ నిర్మించి 10మందికి ఉద్యోగాలు కల్పించారని వాటిని చూసిన గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు. ఒక పక్క ఆర్‌బీకే కేంద్రాలను మరొక పక్క మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్‌ను కూడా ఏర్పాటుచేసి వారు రాత్రి వేళల్లో అక్కడే ఉండడానికి క్వార్టర్స్ కూడా నిర్మించారు. ఇంటింటికి ఉదయమే వెళ్లి పేదవారికి పింఛను అందించడానికి వలంటీర్లను నియమించారు. పేద

ప్రజలకు ఏవిధంగా మేలు చేయాలనేది ఆలోచించిన ప్రభుత్వం కాబట్టి గవర్నర్‌గారు కూడా ఈ ప్రభుత్వం చేసిన మంచి పనులను ఆయన అభినందినట్లు ప్రసంగంలో కనపడింది.

అధ్యక్షా, 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి పూనుకున్నారు. గతంలో చంద్రబాబు నాయుడుగారు ఒక్క మెడికల్ కాలేజీని కూడా నిర్మించలేదు. విద్య, వైద్యరంగంలో వెనుకబడడమే కాకుండా అభివృద్ధిలో కూడా వారు ఏమీ చేయలేకపోయారు. కానీ విజనరీ అని చెప్పుకుంటారు. ప్రజలు నవ్వుకుంటారని తెలిసినా ఫలానాది చేశానని చెప్పుకోలేక ఎవరైనా ఏదైనా చేస్తే సింధుగారు టైటిల్ గెలిస్తే అది నావల్లే అని చెప్పుకోవడం, సత్య నాదెండ్ల గారు సీఈఓ అయితే తనే చేయించానని అనడం ఇలాంటి మాటలతో మభ్యపెట్టే వారిని ప్రజలు నమ్మరు. ఈరోజు ఆవిధంగా కాకుండా ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన పేదవారు అమెరికాకు వెళ్లినప్పుడు వారు చేసిన ప్రసంగాలు విన్నప్పుడు ఎంత గర్వంగా ఉంటుంది. వారు వాడుతున్న భాష, వారిలో కనపడుతున్న మెచ్యూరిటీ చూస్తున్నాము. అదే కదా ప్రభుత్వాలు చేయవలసింది. కింది స్థాయి నుండి విద్యావకాశాలు కల్పిస్తే వారిలో మంచి మార్పులు వచ్చి భవిష్యత్తు తరాలకు ఆదే ఆస్తి అవుతుందని ఆరోజు వారు ఎందుకు ఆలోచించలేదు? ఈరోజు విద్యకు ₹70,000కోట్లకు పైగా బడ్జెట్‌లో కేటాయించి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పేదవారికి విద్యనందించే విషయంలో గొప్ప మార్పులు తీసుకువస్తే దాని గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. ఇంగ్లీష్ మీడియం గురించి హేళనగా మాట్లాడుతున్నారు. పేదవారు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోకూడదా? వారి పిల్లలు, మనవళ్లు మాత్రం ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటారు. పేదవారు చదువుకుంటుంటే అవహేళనగా మాట్లాడుతున్నారు. పేదరికం తెలిసిన పెద్దమనిషి 35 సంవత్సరాలు అనేక రంగాలలో పేదవారికి ఇంగ్లీష్ మీడియం అందిస్తే వారిలో మార్పు వస్తుందని దళిత నాయకుడు గౌరవనీయులు ఐలయ్య గారు పోరాటాలు చేసి చాలా చక్కగా చెప్పారు. కార్పొరేట్ విద్యను అందిస్తే భవిష్యత్తులో ఉన్న అవకాశాలను సద్వినియోగపరచుకుని పేదరికాన్ని తగ్గించుకునే విషయంలో ముందుకు వెళ్లాలనే ఆలోచన చేస్తే దానిని తప్పుపట్టే విధంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసం? ఎంతసేపూ రాజకీయమే అజెండాగా చేసిన వ్యక్తిలాగా కాకుండా వారు ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజు నుండి పేదవారి గురించే ఆలోచించి ప్రతి పని చేస్తున్నారు.

కరోనా వంటి మహమ్మారి వచ్చినప్పుడు ప్రపంచమంతా లాక్‌డౌన్ చేసి ఏ ఒక్కరూ బయటకు రాని పరిస్థితులలో ధైర్యం నెలకొల్పి ఎక్కడికక్కడ పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకు వెళ్లారు. ఆక్సిజన్ సిలిండర్స్ తక్కువ ఉన్న ప్రాంతాలలో ప్రాణాంతకరమైన పరిస్థితులు ఏర్పడతాయని పక్క రాష్ట్రాల నుండి ఆక్సిజన్ సిలిండర్స్ తెప్పించారు. ఆరోజు పేదవారికి తోడుండాలని ఇంటింటికి డబ్బులు ఇచ్చి ఆదుకోవాలని ఆలోచించిన విధానంలోగానీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తక్షణమే ఆదుకోవాలని స్పందించే గుణంలో గానీ ముందున్నారు. ఒక రాజకీయ నాయకుడికి ఉండవలసినవి అవే కదా! అవి గతంలో ఏ ఒక్కరికీ లేవు. అందుకనే ఈరోజు ఎక్కడికి వెళ్లినా జగన్‌తో మేము సిద్ధం అనే మాటలు మాట్లాడుతున్నారంటే ఆయన చేసిన మంచి కార్యక్రమాల వలనే. ఒక

దురుద్దేశంతో కుట్రపూరితంగా చంద్రబాబునాయుడుగారు జగన్మోహన్‌రెడ్డిగారికి ప్రజల్లో వ్యతిరేకత ఉంది అనే ఆలోచన చేస్తున్నారు. ధైర్యంగా మా పార్టీ 40, 50 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉన్నామని చెప్పే వ్యక్తి ఎందుకు ఒంటరిగా పోటీ చేయలేరని ప్రశ్నిస్తే వారి దగ్గర నుండి సమాధానం ఉండదు. వారు పొత్తులలో భాగంగానే ఉంటాను. ఓట్లు చీలకూడదు. జగన్మోహన్‌రెడ్డిగారికి ఒక్క ఓటు పడకూడదు. వ్యతిరేక ఓట్లు అన్నీ వారికే రావాలని దుర్మార్గపు ఆలోచనతో వారు కొనసాగుతున్నారంటే వారిలో భయం ఏరకంగా ఉందో తెలుస్తుంది. జగన్మోహన్‌రెడ్డిగారి పాలన ఏరకంగా పేదప్రజలకు న్యాయం చేసిందనేది అక్కడ స్పష్టమవుతుంది. అందుకనే తప్పుడు ఆరోపణలతో ఎప్పుడూ పేద ప్రజలకు మేలు చేయాలనే సంకల్పం లేకుండా రాజకీయ దురుద్దేశాలతో వ్యవహరించిన వారికి కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారు.

అధ్యక్షా, నాలుగున్నర ఏళ్లలో రెండు సంవత్సరాల కాలం కరోనా వలన ఇబ్బందులు పడినా రాష్ట్రం అనేక సూచీలలో National Averagesలో per capita Income దగ్గర నుండి అన్ని రంగాలలో ముందు ఉంది అంటే అది జగన్మోహన్‌రెడ్డిగారి ముందుచూపు, ముందు ఆలోచన. పేదరికం తగ్గే విషయంలోనే కాకుండా ఈరోజు తలసరి ఆదాయంలో గతంలో కంటే ఎంతో ఇంప్రూవ్ అయ్యాము. మంచి చేయబట్టే కదా ఇవన్నీ కనిపిస్తున్నాయి. వారు కేవలం విమర్శలకే పరిమితమైనారు. మంచి పరిపాలన కొనసాగించేది ఏది తీసుకొచ్చినా శాచ్యురేషన్ మోడ్‌లో రాజశేఖర్ రెడ్డి గారు అవలంబించిన రీతిలో జగన్మోహన్‌రెడ్డిగారి పాలన కొనసాగిస్తూ, వివక్ష లేకుండా అందరికీ సమానంగా eligibility criteria ఇచ్చిన ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదు. ఒక మంచి రోల్‌మోడల్‌గా నిలబడ్డారు. దాదాపుగా 124సార్లు బటన్ నొక్కానని చెబుతున్నారు. అది వాస్తవం. నొక్కిన ప్రతి బటన్ పేదవారి గుండెలకు తాకింది. పేదవారికి ఉపయోగపడింది. వారికి వెళ్లిన ప్రతి రూపాయి వారు వినియోగించుకున్నారు. ప్రభుత్వపరంగా పేద ప్రజలకు అండగా ఉండాలని జగన్మోహన్‌రెడ్డిగారు ఏవిధంగా ఆలోచించారో అదే రూపేణా పేదవారికి చేరిన ప్రతి రూపాయి వారికి ఉపయోగపడింది. ఆ విధంగా ఏ ప్రభుత్వాలు చేయలేదు. గతంలో ఎప్పుడూ వివక్ష చూపించేవారు. పెన్షన్ ఇవ్వమంటే ఫలానా వాళ్ల కాళ్లు పట్టుకోవాలి లేకపోతే ఫలానా కండువా కప్పుకోవాలి, ఫలానా జెండా పట్టుకోవాలి అనేవారు. అలా కాకుండా ఏ పార్టీ వారైనా, ఏ కులం అయినా అర్హత ఉంటే వారికి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచించింది. ఇలాంటి మంచి పనులు చేశారు కాబట్టే విద్వేషంతో ఓర్వలేక ఆలాంటి మాటలు మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, భవిష్యత్తులో ఒక్కటే ప్రజలను కోరుకుంటున్నాను. ఒక రాజకీయ నాయకుడిగా చెప్పింది చేసే విధానం ఉన్న వ్యక్తి, క్రెడిబిలిటీ కలిగిన వ్యక్తి, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని చేసే ప్రతి ఆలోచనా, రేపటి తరం గురించి ఆలోచించాలని, మనం చెప్పే మాట నిజాయతీగా ఉండాలని ఆలోచించే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిగారు అయితే చంద్రబాబునాయుడుగారు నిత్యం సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడే మాటల్లో విద్వేషంతో ఏదో జరిగిన విధంగా వ్యక్తిగతంగా

ఊగిపోతున్నారు. ఆయన ద్వేషంతో ఈ మధ్యకాలంలో ఏ విధంగా మాట్లాడుతున్నారో గమనించి ఉంటారు. ఎందుకు వారికి అంత విద్వేషం, అంత పగ ఎందుకు? వారు ఏమి చేశారో చెప్పుకోవాలని ఛాలెంజ్ చేస్తున్నాను. నేను ఫలానా మంచి చేశాను కాబట్టి నేను చేసిన మంచి కార్యక్రమాలను చూసి అవి ఉపయోగపడ్డాయి కాబట్టి ఆ కార్యక్రమాలను చూసి నాకు ఓటు వేయమని అడిగే ధైర్యం వారికి లేదు. మేము మంచి చేశాము కాబట్టి మేము ₹2,53,000కోట్లు డీబీటీ ద్వారా దాదాపు 30లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్లపట్టాలు ఇచ్చే విషయంలో గానీ అనేక కార్యక్రమాలో చేశాం కాబట్టి మాకు అర్హత ఉందని మాకు నిరూపణ అయ్యింది కాబట్టి వీటన్నింటినీ చూసి మంచి చేశారు కాబట్టే జగన్మోహన్‌రెడ్డిగారికి అండంగా ఉండమని తెలియజేసుకుంటున్నాను. మరొకసారి గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రస్తావించిన అంశాలన్నీ వాస్తవాలని, నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు అందిన సేవలు, అంకితభావంతో ప్రజల కోసం పరిపాలన చేసిన ప్రభుత్వం కాబట్టి గవర్నర్‌గారు అదే ఉటంకించారు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తమరు ఇచ్చిన అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.03.30

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (SRI KORAMUTLA SRINIVASULU): అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారంజకపాలన జరుగుతోంది. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో సంక్షేమం, అభివృద్ధి దిశగా నడుస్తున్న రాష్ట్రం దేశంలో ఏదైనా ఉంది అంటే అది కచ్చితంగా నూరుశాతం ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డిగారి పాలనలో జరుగుతోంది. అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రం నుండి విడిపోయి బయటకు వచ్చిన తరవాత ఆర్థికంగా కొంత వెనుకబడినప్పటికీ అప్పుడున్న తెలుగుదేశం ప్రభుత్వం ఇసుక దగ్గరి నుండి బంగారం వరకు అనేక కోణాల్లో ఉన్న వనరులను దోచుకునే ప్రయత్నం చేసింది. ఆనాటి చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం అనేక రంగాలలో విఫలమయ్యింది. తరవాత ప్రజల ఆశీస్సులతో జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత నాటి నుండి నేటి వరకు న భూతో న భవిష్యత్ అనే విధంగా పరిపాలన జరుగుతోంది. ఏ ప్రాంతంలోనైనా అట్టడుగున ఉన్న ప్రజలకు ముఖ్యంగా కావాల్సినది కూడు, నీడ, గుడ్డ. ప్రజలకు అన్ని వనరులు సమకూరిస్తే వారు దినదినాభివృద్ధి చెందుతారు.

పేదరికం ఏవిధంగా ఉంటుందో పల్లెల్లో, గ్రామాలలో కనిపిస్తుంది. గతంలో ఎవరికైనా కొత్తగా పెన్షన్ కావాలంటే ఆ ఊరిలో పెన్షన్ తీసుకుంటున్నవారు ఎవరైనా చనిపోతే వారి స్థానంలో కొత్త పెన్షన్ ఇస్తారు. కొత్త రేషన్ కార్డు కావాలంటే ఎమ్మెల్యేల చుట్టూ తిరగాలి. అదేవిధంగా ఒక ఇంటి స్థలం మంజూరు కావాలంటే చట్టబద్ధంకాని జన్మభూమి కమిటీల ఆమోదం కావాలి. వారు సిఫార్సు చేస్తే తప్ప పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరయ్యేవి కాదు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చినప్పటి

నుండి నవరత్నాలు అమలుచేస్తున్నారు. అవే ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్. లక్షకోట్ల రూపాయలతో కూడిన అభివృద్ధి, సంక్షేమం ఏవిధంగా అమలుచేస్తున్నారని పక్క రాష్ట్రాల వారికి ఆశ్చర్యం కలుగుతోంది. దానికి ఉదాహరణ కేటీఆర్‌గారు ఒక యూనివర్సిటీలో స్టూడెంట్స్‌తో మీట్ అయినప్పుడు అక్కడ చాలామంది విద్యార్థులు కేటీఆర్‌గారిని ఏమని అడిగారంటే సార్ మీరు పది సంవత్సరాల పాటు పరిపాలించినా టీఎస్‌పిఎస్‌సీ నుండి ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు, ఎగ్జిక్యూటివ్, నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఒక్కటి కూడా రిక్రూట్‌మెంట్ చేయలేదు. కానీ ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రం, గౌరవ ముఖ్యమంత్రిగారు రెండుసార్లు రిక్రూట్‌మెంట్ చేశారు అని అడిగితే అందుకు కేటీఆర్‌గారు సమాధానం చెప్పలేకపోయారు. అంటే అది మన ప్రభుత్వానికి ఉన్న దృఢసంకల్పం. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీపీఎస్సీ ద్వారా రెండు దఫాలలో రిక్రూట్‌మెంట్‌లు జరిగాయి, వాటితోపాటు ఎగ్జిక్యూటివ్, నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులు, మెడికల్ డిపార్టుమెంట్‌లో వేల పోస్టులు, పోలీస్ డిపార్టుమెంట్‌లో రిక్రూట్‌మెంట్ చేశారు.

కొవిడ్ సమయంలో ప్రపంచంలో బ్రిటన్, అమెరికా, రష్యా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కొవిడ్‌ను కట్టడి చేయలేక లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం మనం చూశాము. ఆరోజు జగన్మోహన్‌రెడ్డిగారు మూడే మూడు అంశాలు చెప్పారు, పారాసిటమాల్, సోషల్ డిస్టెన్స్, మాస్క్ అని చెబితే చాలామంది ఎగతాళి చేశారు. అదే ఆరు మాసాల తరవాత మన రాష్ట్రమే కాదు మొత్తం ప్రపంచం మొత్తం ఆ మూడు నియమాలు పాటించి కొవిడ్‌ను కట్టడి చేయగలిగారు. అంత ముందు చూపు ఉన్న వ్యక్తి మన జగన్మోహన్‌రెడ్డిగారు. అందుకే ఈరోజు ప్రతి రంగంలో వెనుకబడినవారు ఎక్కడెక్కడ ఉన్నారో టార్చ్‌లైట్ వేసి వారందరి ఉనికిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. వారందరికీ ఎడ్యుకేషన్ కల్పిస్తున్నారు. విద్య ప్రాణం పోస్తుంది, వ్యక్తి గౌరవాన్ని పెంచుతుంది. వేలకోట్లు ఉన్నప్పటికీ చదువు అనే సంపద ఉంటే ఆ సంపద అన్నింటిని అందిస్తుంది. అందుకు ఉదాహరణగా అమ్మ ఒడి, నాడు-నేడు పథకాలను అమలు చేస్తున్నారు. ప్రపంచంతో పోటీ పడాలంటే ఇంగ్లీషు మీడియంలో చదువుకోవాలి. ఇవన్నీ ప్రవేశపెట్టాలంటే ఆషామాషీ విషయం కాదు, ధైర్యం ఉండాలి. నేను నలుగురు ముఖ్యమంత్రులను చూశాను, స్వర్గీయ డా.వైఎస్. రాజశేఖరరెడ్డిగారు అమలుచేసిన సంక్షేమ పథకాలు వల్ల రెండవ సారి అధికారంలోకి వచ్చారు, కానీ తరవాత మూడు నెలలకే ఆయన స్వర్గస్తులైనారు. తరవాత రోశయ్య గారు ముఖ్యమంత్రి అయ్యారు. తరవాత వచ్చిన కిరణ్‌కుమార్ రెడ్డిగారు రాష్ట్రాన్ని ఏవిధంగా భ్రష్టు పట్టించారో చూశాము, రాష్ట్ర విభజన జరిగిన తరవాత చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు. కట్టుబట్టలతో బయటకు వచ్చాము. ఉన్న సంపదను కూడా దోచుకున్నారు. కానీ దానికి భిన్నంగా దేవుడి ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వెనక్కి తిరిగి చూడకుండా సంక్షేమం దిశగా ముందుకు వెళుతున్నాము.

ఇతిహాసాలలో పెద్దలు చెబుతూ ఉంటారు, యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా. అంటే ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో అక్కడ దేవతలు ఉంటారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అదే

జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మూడుకోట్ల మంది మహిళలు నిద్ర లేచిన వెంటనే దేవునికి మొక్కుతారో లేదో తెలియదు కానీ, జగన్మోహన్‌రెడ్డిగారి ఫోటోకు దండం పెట్టుకుంటున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారి వల్ల మేము మూడుపూటలా అన్నం తినగలుగుతున్నామని అంటున్నారు. మా ప్రాంతంలో ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేసినప్పుడు మహిళలు మాట్లాడే మాటలు వింటే మా కళ్ళల్లో నీళ్ళు వస్తున్నాయి. ప్రమీల అనే మహిళ మాట్లాడుతూ, మేము ముగ్గురం అమ్మాయిలం, మానాన్న అటెండరుగా పనిచేస్తున్నారు. మాకు సొంత ఇల్లు కూడా లేదు. ఆర్థిక పరిస్థితుల వల్ల మా చదువు సరిగ్గా సాగలేదు. కానీ జగనన్న వచ్చిన తరవాత మాకు ఇల్లు వచ్చింది, గతంలో మాకు పెళ్ళి చేయాలంటే వచ్చే వ్యక్తి ఎక్కడ ఉండాలా అని బాధపడే సమయంలో జగనన్న వచ్చి మాకు ఇల్లు ఇచ్చారు, దానితోపాటు నాకు వలంటీర్ ఉద్యోగం వచ్చింది, అంతేకాక మా చెల్లికి గ్రామ సచివాలయంలో ఉద్యోగం వచ్చింది, మేము దేవుడిని చూడలేదు కానీ జగనన్న ప్రభుత్వం మాకోసమే అధికారంలోకి వచ్చిందని చెబుతుంది. అంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి అధ్యక్షా?

తెలంగాణాలో స్టూడెంట్స్ మీట్ పెట్టినప్పుడు కూడా తెలంగాణా రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలైందని మనం సక్సెస్ మీట్ పెట్టుకుంటున్నాము ఉద్యోగాలు రిక్రూట్ చేయడం లేదు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలోనే చదువుకున్నవారికి ఉద్యోగాలు వచ్చాయని చెప్పుకుంటున్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరవాత గ్రామ సచివాలయాలలో లక్ష అరవై వేల పర్మినెంట్ ఉద్యోగాలు వచ్చాయి. అంత భారీఎత్తున పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించడం ఇంతవరకు ఎప్పుడూ చూడలేదు. గతంలో సర్వీస్ కమీషన్ ఉద్యోగాల కోసం ఎదురు చూశాము, వెయ్యి లేదా రెండువేల పోస్టులు వేస్తారు కానీ లక్షా అరవై వేల ఉద్యోగాలు ఇచ్చారు. దాదాపుగా రెండున్నర లక్షల మందికి వలంటీర్ ఉద్యోగాలు కల్పించారు. ఏపీపీఎస్సీ ద్వారా ఎన్నో నోటిఫికేషన్స్ వేశారు. మెగా డీఎస్సీ వేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఈవిధంగా ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేస్తున్నారు. అట్టడుగు వర్గాలలో ఉన్నవారికి చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించారు. పార్లమెంట్ సభ్యులుగా, కౌన్సిల్ సభ్యులుగా, వక్ఫ్‌బోర్డు సభ్యులుగా, మార్కెట్ యార్డు చైర్మన్‌లుగా, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన సంస్థలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను నియమించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదేనని బల్లగుద్ది చెప్పగలను. ఇటీవల ఏర్పడిన తెలంగాణాలో ఎలక్షన్స్‌కు ముందు చేసే ప్రచారంలో టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మేము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తున్న పథకాలను తెలంగాణాలో కూడా అమలు చేస్తామని ప్రచారం చేశాయి. అంటే ఇక్కడ ప్రజారంజకమైన పరిపాలన జరుగుతోందని అర్థం. మన రాష్ట్రంలో నవరత్నాలతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. మొత్తం భారతదేశంలో మన పథకాలను మక్కికి మక్కి అమలుచేసే ఆలోచనలో ఉన్నారు. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అవడం మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం. చిన్న ఉదాహరణ చెబుతాను. మున్సిపాలిటీ ఎలక్షన్స్ కోసం మేము నగరికి వెళ్ళినప్పుడు ఎలక్షన్స్‌కు ముందు మేము అక్కడ ఉండకూడదని చెన్నై బోర్డర్‌కు

వెళ్ళాము. మేము అక్కడ టిఫిన్ చేస్తున్నాము. అక్కడ కూలి పనికి వెళ్ళి వస్తున్న మహిళలు ఉన్నారు. వారిని మీ రాష్ట్రంలో పరిపాలన ఎలా ఉందని అడిగాము. ఆంధ్రప్రదేశ్‌లో మంచిగా పథకాలు అమలు జరుగుతున్నాయి కానీ తమిళనాడులో మాకు పథకాలు అమలు జరగడం లేదని అన్నారు.

మ.3.40

ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డిగారి పథకాలు ఇంటింటికి చేరుతున్నాయని, పరిపాలన బాగుందని చెప్పారు. మా ఆడపిల్లలకు ఆంధ్రప్రదేశ్ అబ్బాయిలను అల్లుడిగా చేసుకుంటున్నామని చెప్పారు. మన ఆంధ్రప్రదేశ్‌లోని స్త్రీలు చాలా గౌరవంగా ఉంటారు ఎందుకంటే మన ఆంధ్రప్రదేశ్‌లో బ్రహ్మాండమైన చట్టాలను తీసుకువచ్చారు. సంపూర్ణ, సంరక్షణలో స్త్రీలు బాగుంటారనే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారు. దీనికి కారణం మనం ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నాము. మన ముఖ్యమంత్రిగారు నిబద్ధతతో, పారదర్శకంగా పరిపాలన అందిస్తున్నారు. ఎక్కడా లేని విధంగా 31లక్షల మందికి ఇళ్లను ఇస్తున్నామంటే ఇది ఆషామాషీ విషయం కాదు. కొన్ని లక్షల కోట్ల రూపాయలను పేదప్రజలకు ఇస్తున్నాము. సాధారణంగా స్కాలర్‌షిప్స్‌ను పదవతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న పిల్లలకు ఇవ్వడం చుశాము. కానీ మన రాష్ట్రంలో 44లక్షల మంది తల్లులకు అమ్మఒడి కార్యక్రమం ద్వారా స్కాలర్‌షిప్స్‌ను ఇస్తున్నాము. తల్లులను ప్రోత్సాహిస్తూ పిల్లలు బడికి వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈరోజు పాఠశాలల పరిస్థితి అద్భుతంగా ఉంది. గతంలో మనం చదువుకున్న బడులేనా, ఇప్పుడు ఉన్న బడులు అనిపిస్తుంది. చాలా సందర్భాల్లో స్టూడెంట్స్ మా వల్ల ప్రభుత్వానికి ఎటువంటి లాభం లేకున్నా వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి, ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టి, స్కూల్ యూనిఫామ్, షూస్‌లు ఇచ్చి మమ్మలన్ని చదివిస్తున్నారు ముఖ్యమంత్రిగారికి ఏమి ఇచ్చి రుణం తీర్చుకోవాలని చిన్నపిల్లల్లో ఒక విధమైన భావన ఏర్పడినది.

ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ చెప్పిన మాటలు చాలా అద్భుతంగా ఉన్నాయి. ప్రతి పదం కూడా మన రాష్ట్రంలో అమలవుతుంది. సాధారణంగా ఏదైనా పార్టీవారు ఎన్నికల సమయంలో ఉపన్యాసాలు చెబుతుంటారు. ఎన్నెన్నో హామీలు ఇస్తుంటారు. గతంలో చంద్రబాబునాయుడుగారు 2019లో ఎన్నికల ముందు దాదాపుగా 600పైగా హామీలను ఇచ్చారు. అందులో ఏ ఒక్కటి కూడా అమలుచేయని పరిస్థితిని చూశాం. ఆరు నెలలకు ముందు ఎన్నికల సమయంలో ఏయే పథకాలు ఇచ్చారనేది తెలుసు, చివరకు మహిళలు ఏవిధంగా మోసపోయారో తెలుసు, మహిళలు ఏవిధంగా తగిన బుద్ధి చెప్పారో కూడా తెలుసు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కనీసం పది శాతం అమలు చేయలేదు. మరలా ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పది శాతం హామీలను అమలు చేస్తారు. కానీ ఈరోజు మన ముఖ్యమంత్రిగారు ప్రజలకు అనుగుణంగా తాను ఇచ్చిన మాటకు భిన్నంగా మాట నిలబెట్టుకుంటూ ఒక్కొక హామీని ఇయర్ కేలండర్ వేసి మొత్తం హామీలను ఒకరోజు అమ్మఒడి, ఒకరోజు కాపునేస్తం, ఒకరోజు జగనన్న విద్యాదీవెన, ఇలా అనేకమైన కార్యక్రమాలను అమలు

చేస్తు ప్రజల గుండెల్లో నిలిచి, ప్రజల హృదయాలను గెలిచారు. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రిని ఏవిధంగా వర్ణించాలి. చాలా మంది మేము మీకు సహాయం చేశాము మీరు మాకు ఖచ్చితంగా ఓటు వేయాలని అడుగుతారు. గతంలో కర్నూలులో జరిగిన ఉప ఎన్నికలకు చంద్రబాబునాయుడుగారు వెళ్లినప్పుడు మీరు నడిచే రోడ్డును నేను నా సొంత డబ్బులు ఖర్చుపెట్టి రోడ్డు నిర్మించానని చెప్పారు. కానీ ముఖ్యమంత్రిగారిని ఏవిధంగా పొగడాలి. మీకు నచ్చినప్పుడే మీ ఇంటికి న్యాయం, సహాయం అందినప్పుడే నాకు ఓటేయ్యండని అంటారు. ఇలాంటి ముఖ్యమంత్రిని ఏవిధంగా అభివర్ణించాలి.

ఇంత అద్భుతంగా చేస్తుంటే మన దురదృష్టకరం ఏమిటంటే సభ ప్రారంభం నుంచి స్పీకర్ పోడియం దగ్గరకు వచ్చి మిమ్మల్ని ప్రతిపక్ష సభ్యులందరూ విమర్శించడం, మీ మీద కాగితాలను చల్లడం ఇదంతా కూడా ఇంతటితో ఆగలేదు. ఎల్లోమీడియా అనగా ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు, టీవీ5 జాకీ వేసి పెంచుతోంది. ఇటీవల బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా చాలా సందర్భాల్లో ప్రజలు వేల సంఖ్యలో యాత్రలో పాల్గొంటున్నారు. బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, మైనార్టీ వర్గాలవారు వివిధ పథకాల ద్వారా లాభం పొందారు కాబట్టే వేలాది సంఖ్యలో ప్రజలు బస్సుయాత్రలో భాగస్వాములు కావాలని ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మరుసటి రోజు ఆంధ్రజ్యోతి ఈనాడు, టీవీ5, మీడియా వాళ్లు బస్సు యాత్రలో ఖాళీ కుర్చీలు తప్ప సభలో మనషులు లేరని కట్టుకథలు రాస్తుంటారు. ఇంత దిగజారుడుతనంతో పేపర్లు కనీసం వాస్తవాలను రాస్తే బాగుంటుందని ప్రజలు కూడా గమనిస్తున్నారు. రా..కదలిరా అనే సభను చంద్రబాబునాయుడు గారు పెట్టారు. రా..కదలిరా సభలో 5,000 కుర్చీలు వేస్తే కనీసం 2,000 మంది ప్రజలు కూడా కూర్చోలేదు అది వాళ్ల పరిస్థితి. కానీ దానికి భిన్నంగా సిద్ధం అనే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంటే లక్షల మంది ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. బహుశా ఇలాంటి సభలను ముందుతరం ప్రజలు చూసి ఉండరు. దీనికి కారణం ప్రజలు లబ్ధి పొందారు. మా ఇంటికి లబ్ధి పొందాము, పిల్లల చదువుల విషయంలో, హాస్పిటల్స్ విషయంలో గానీ వైద్య, విద్యారంగాలలో జగనన్న ప్రభుత్వం చేయూతనిచ్చిందని, మనవాళ్లందరినీ కాపాడింది కాబట్టి ముఖ్యమంత్రిగారు ఏ సభ పెట్టినా ఆయన రుణం తీర్చుకోవాలని, బాగస్వాములు కావాలని ప్రజలు తండోపతండాలుగా వస్తున్న పరిస్థితిని మనమందరం చూస్తున్నాం. వీటన్నిటి మీద ఈర్ష్య పుట్టి ప్రతిపక్షపార్టీలకు మనుగడ లేదని ప్రతిరోజూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం, చిన్నచిన్న పేపర్లో రాయించుకోవడం చూస్తున్నాం.

మన ముఖ్యమంత్రిగారు అతి చిన్న వయసులోనే ఏ ముఖ్యమంత్రి చేయనన్ని సంక్షేమ పథకాలు చేపట్టి, ఆ పథకాలు అభివృద్ధి వైపు పయనిస్తుంటే, పత్రికల్లో మన రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని రాస్తారు. మా కోడూరు నియోజకవర్గంలోనే కనీవినీ ఎరుగని రీతిలో స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల తరవాత శాశ్వత నిర్మాణాలు, శాశ్వత కట్టడాలు, హై లెవల్ బ్రిడ్జ్‌లు అద్భుతంగా చేశాం. ప్రతి నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో నిర్మాణాలను చేపట్టాము. ఒక్క కడప జిల్లాలోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఉన్న ప్రతి హాస్పిటల్ రూపురేఖలను అద్భుతంగా మార్చగలిగాము. మేము ఒక

సబ్జెక్ట్ మీద వెళ్లితే ముఖ్యమంత్రిగారు స్పందించి పేపరు తీసుకొని వెంటనే అమలుచేస్తారు. మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు ముఖ్యమంత్రిగారితో చెప్పించి, మూడుసార్లు మీటింగులు పెట్టి దాదాపు ₹400కోట్లతో భూములు కోల్పోయిన వారికి పునరావసం కల్పించాం. గత ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి చేసింది? ఇప్పుడు ప్రతి సెంటర్లో, ప్రతి ప్రాంతంల్లో, ప్రతి డివిజన్‌లో కూడా ఒక దిక్కున సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేశాము. పారదర్శకంగా చెప్పాలంటే డీబీటీ, నాన్–డీబీటీ ద్వారా మూడున్నర కోట్ల మంది పేద ప్రజలకు గౌరవ ముఖ్యమంత్రి బటన్ నొక్కడం ద్వారా లంచగొండితనం, మధ్యవర్తుల సిఫార్సులు లేకుండా నేరుగా పేద ప్రజల ఖాతాలో జమకావడం జరిగింది. ఇంతకంటే పారదర్శకత ఎక్కడ ఉన్నది. నాన్–డీబీటీ ద్వారా లక్షల కోట్లు 2014 నుంచి 2019లో మన ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గత ప్రభుత్వంలో పెట్టిన డబ్బు, ఎక్కడికి వెళ్లింది, లేదా తాకట్టు పెట్టారా? దోచుకున్నారా, ప్రజల మధ్య చర్చ జరుగుతుంది. కానీ మన ముఖ్యమంత్రిగారు ఇంత నీట్‌గా, పారదర్శకంగా, నిబద్ధతతో అద్భుతంగా చేస్తున్న పరిపాలనతో ప్రతిపక్షపార్టీ సభ్యులు కుళ్లుతో, ఈర్ష్యతో రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారు సభలలో ఎప్పుడైనా రెడీ అని మహాసంగ్రామానికి సవాలు చేస్తుంటే ప్రతిపక్షపార్టీల దగ్గర క్రెడిబిలిటీ, చెప్పుకోడానికి సమాధానం లేదు. గత ప్రభుత్వం కనీసం ఫలానా పథకాన్ని ప్రవేశపెట్టి అభివృద్ధి పరచామని ప్రజల మధ్యలోకి వెళ్లి చెప్పుకునే పరిస్థితి లేదు. మన ప్రభుత్వానికి క్రెడిబిలిటీ ఉంది. మన ముఖ్యమంత్రిగారు ఏదైతే చెప్పారో అది చేసి చూపాడు. మనం గ్రామాల్లోకి వెళితే మనకు మన పార్టీకి గౌరవం ఉంది. 2019 ఎన్నికలకు ముందు ఒక రకమైన గౌరవం ఉంది. మన ప్రభుత్వం వచ్చిన తరవాత గ్రామాల్లోకి వెళితే మనకు ఎంతో ఆనందంగా ఉంది. ప్రజల్లో మనమీద ఎంతో బాధ్యత ఉంది. ముఖ్యమంత్రిగారు పదవిలోకి వచ్చిన తరవాత ప్రజల ఇంటికి మంచి పనులు, పథకాలు వస్తున్నాయి. ఎందుకంటే స్కూల్స్, హాస్పిటల్స్, రోడ్లు, భవనాలు అనేక రంగాలలో అభివృద్ధి తీసుకువచ్చామని ప్రజలు సంతోషపడుతున్నారు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

మ.3.50

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అధ్యక్షా, ధన్యవాదాలు. గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పే కార్యక్రమంలో భాగంగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక కృతజ్ఞతలు. నాలుగు సంవత్సరాల తొమ్మిది మాసాల పరిపాలన చూసిన తరవాత బడుగు బలహీనవర్గాలు, తాడిత, పీడిత ప్రజానీకం, అణగారిన వర్గాలు, ఆర్థికంగా చిన్నాభిన్నం అయిన కుటుంబీకులు ఈరోజు ఆనందంగా హాయిగా ఉన్నారంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఒక ఎంఎల్ఏగా ఉన్నానని గొప్పగా చెప్పడం కాదు. బలహీనవర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో ఎవరి నోట విన్నా జగనన్న మాట, జగనన్న బాట అనే రీతిలోనే ఆంధ్రప్రదేశ్ కొనసాగుతోంది. కారణమేమి టంటే 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసినప్పుడు ఒక కర్షకుడి స్వేదం ఎలా ఉంది, ఆ చెమట బిందు వుల నుంచి వస్తున్న ఆక్రందన, ఆవేదన, నివేదన ఏ విధంగా కనిపిస్తుందనేది సాక్షాత్తూ ప్రత్యక్షంగా జగ

న్మోహన్ రెడ్డి గారు చూశారు. రిక్షావాళ్ల పరిస్థితి, ఆటోవాళ్ల పరిస్థితి, నాయీబ్రాహ్మణుల పరిస్థితి, రజకుల స్థితిగతులు ఎలా ఉన్నాయి, ఆవిధంగా అన్ని వర్గాల స్థితిగతులు, పరిస్థితులు చూశారు కాబట్టే ప్రతిపక్షాల మతులు పోయేటట్లు వాళ్లకు మంచి జీవనోపాధి కల్పించడం కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. యావత్ భారతదేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో, 28 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు ముక్కున వేలేసుకుంటున్నారు. అడ్డగోలుగా విభజించిన ఆంధ్రప్రదేశ్‌ని ఆదుకునే నాయకుడే లేడు, ఆదుకునే నాథుడే లేడు అనుకున్నాం కానీ వాళ్ల నాన్నగారి కంటే పది అడుగులు ముందుకు వేసి జగన్మోహన్‌రెడ్డిగారు జనరంజకమైన జనాదరణతో కూడుకున్న పరిపాలన అందిస్తున్నారని భావిస్తున్నారు. నిన్న గవర్నర్ గారు ఏ పథకానికి ఎంత బడ్జెట్ కేటాయించారు, ఎన్ని ఒడిదుడుకులను ఈ రాష్ట్రం అధిగమించిందో స్పష్టంగా చెప్పారు. కరోనా వల్ల రెండు సంవత్సరాల్లో ₹1,06,000కోట్ల ఆదాయం కోల్పోయినా సరే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు ఎలా మాట నిలబెట్టుకోగలిగారు, ఆ కేటాయింపుల్లో ఎంత పారదర్శకత ఉంది, ఎంత నిజాయతీ ఉంది అనేది స్పష్టంగా చెప్పారు.

ఒకవైపు ప్రతిపక్షం వాళ్లు దీనిని హర్షించలేక ద్వేషిస్తున్నారు. మేము అడిగిన మాటలకు సమాధానం చెప్పాలి, వాళ్లు సభలో లేరు కాబట్టి మీరే నేను చెబుతున్న మాటలకు సాక్ష్యం చెప్పాలి. ఎన్ని అంశాల్లో ఎన్ని కష్టాలు పడ్డాం, ఎన్ని ఇబ్బందులు పడ్డామనేది మీకు తెలుసు. అప్పులు, తిప్పలు మనకు. గొప్పలు, అక్కడున్న ఆస్తులు తెలంగాణకు ఇచ్చిన తరవాత ఒక నాయకుడు విజనరీ అని అంటున్నాడు, ఆయనకు ఒకసారి అవకాశం ఇద్దామని ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబు నాయుడు గారికి 2014లో అవకాశం ఇచ్చారు. స్కీముల మాట దేవుడెరుగు. స్కామ్‌కి కేరాఫ్ అడ్రస్, కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ ఎవరు అని అడిగితే చంద్రబాబు నాయుడుగారని చెబుతారు తప్ప ఒక్క స్కీము అయినా ఆయన ప్రవేశపెట్టారని చెప్పిన దాఖలాలు కనిపించడం లేదు, అనిపించడం లేదు. తెలుగుదేశం పార్టీ మూలాలు కూడు, గూడు, గుడ్డ అనే మూడు నినాదాలతో ఆరోజు స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు పెట్టిన పార్టీలో మీరు కూడా చాలాకాలం పని చేశారు. ఆరోజున్న పరిస్థితికి మీరే ప్రత్యక్ష సాక్షి. ఈరోజు జగన్మోహన్‌రెడ్డి గారి పరిపాలనకి కూడా మీరే ప్రత్యక్ష సాక్షి. రెండింటినీ బేరీజు వేసుకుంటే వారికి తెలుస్తుంది. ఎందుకంటే ఎక్కడకి వెళ్లినా "రా.. కదలిరా" అంటున్నారు. "రా.. కదలిరా" అనే నినాదం ఆనాడు ఎన్‌టి రామారావుగారితోనే కాలగర్భంలో కలిసిపోయింది. "రా.. కదలిరా కాదు, రా వదలరా" అనే పరిస్థితికి వచ్చింది. పేలవంగా చంద్రబాబు నాయుడుగారి సమావేశాలు జరుగుతున్నాయి. అది మీటింగ్ కాదు, చీటింగ్ చేస్తున్న పరిస్థితి. చీటింగ్ చేస్తూ వెయిటింగ్ అంటున్నారు. ఇంకో మూడు నెలలు ఆగండి మళ్లీ మేము మిమ్మల్ని చీటింగ్ చేస్తాం, it is not a meeting it is purely cheating అనేది స్పష్టంగా కొట్టొచ్చినట్లు ఆయన మాటల్లో కనిపిస్తున్నది. ₹2,57,000కోట్లు సంక్షేమానికి ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో ఏదైనా ఉందంటే ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో ₹2,57,000కోట్లు ఖర్చు పెట్టారు. సాధారణంగా డబ్బులు ఎవరైనా ఖర్చు

పెట్టవచ్చు అనుకుందాం. కానీ మనసు ఉండాలి. ఆ మనసు ఉంటేనే అంత డబ్బు ఖర్చు పెడతారు. ₹2,57,000కోట్లు ఖర్చు పెట్టినప్పుడు అవునన్నా కాదన్నా అందరూ ధర్మాత్ములు ఉండరు. అందరూ హరిశ్చంద్రులుండరు. ఎవరో ఒకరు ఎంతో కొంత కక్కుర్తి పడతారు. ₹2,57,000కోట్లలో ఒక్క రూపాయి కరప్షన్ లేకుండా, వేరే ఆప్షన్ లేకుండా నీతిగా, నిజాయతీగా, నిక్కచ్చిగా, నిస్వార్థంగా, పారదర్శకతతో ప్రామాణికంగా ఖర్చు పెట్టిన ఏకైక నాయకత్వం, ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వం అని చెప్పక తప్పదు. ఇదీ వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ పటుత్వం. అదీ ఆయన వారసత్వం.

తెలుగుదేశం పార్టీ వాళ్లు ఇన్నాళ్లూ రకరకాల విన్యాసాలు చేశారు. రకరకాల నాటకాలు వేశారు. తాగుబోతులతో రకరకాల ప్రేలాపనలు పేలుస్తున్నారు. కానీ ఈరోజు జరుగుతున్న అంశాల్లో ఒకటి కాకపోయినా ఒకటైనా మనం హర్షించాలి. తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడు రెండు రూపాయలకి కిలో బియ్యం పథకం పెట్టింది. తరవాత రాజశేఖర్ రెడ్డిగారు రెండు రూపాయలకి కిలో బియ్యం పథకం కొనసాగించారు. జగన్మోహన్‌రెడ్డి గారు వచ్చాక రూపాయికే కిలో బియ్యం ఇచ్చారు. తరవాత ఏమీ లేకుండానే ఇచ్చారు. రెండు రూపాయలకి కిలో బియ్యం పథకానికి పేటెంట్ ఎన్‌టి రామారావుగారని ఎలా చెబుతున్నామో అలాంటి పథకాలన్నీ పీకేసిన నాయకుడు, వినాయకుడు ఎవరని అంటే చంద్రబాబు నాయుడని చెప్పక తప్పదు. ఆ పథకాల్లో ఒక్క పథకమైనా ఉందా? రెండు రూపాయలకి కిలో బియ్యం పెట్టారు. దానిని మరలా ఐదు రూపాయలకి పెంచారు. వాళ్లే వాళ్ల పథకాన్ని కాలగర్భంలో కలిపేశారు. ₹50 హార్స్‌పవర్ అన్నారు. ఆ పవర్ లేకుండా చేసేశారు. ఆరోజు దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక మళ్లీ సన్న చిన్నకారు రైతాంగానికి మేలు జరిగింది. ఒకరకంగా ఉచిత కరెంటు ఇస్తామన్నప్పుడు ఎంతో హేళనగా మాట్లాడారు. కరెంటు వైరు మీద బట్టలు ఆరేసుకోండన్నారు. ఒకసారి కరెంటు వైర్‌ని పట్టుకోండి. పట్టుకుంటే అటు నుంచి అటే ఇంక వెనక్కు రారని అప్పటి సభలోనే ఆరోజు దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి గారు చెప్పినప్పుడు మాట మంతీ లేకుండా పోయిన పరిస్థితి వాళ్లది. ఈరోజు ఎంతో పేలవంగా చంద్రబాబు నాయుడు గారి మీటింగులు సాగుతున్నాయి.

నిన్న జరిగిన గవర్నర్ గారి ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. ₹2,57,000కోట్లలో సంక్షేమానికి ఏ విధంగా ఎంతెంత ఖర్చు పెట్టారు, ఖర్చు పెట్టిన వాటిలో విద్యలో ఎన్ని సంస్కరణలు తీసుకువచ్చారో చెప్పారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ₹72,000 కోట్లు విద్యారంగానికి ఖర్చు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడైనా ఉందా? ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అమ్మఒడి ద్వారా ₹15,000 ఎవరైనా ఇచ్చారా? అమ్మఒడి, చదువుల బడి, ఆ చెల్లెమ్మకు లేదు తడి, ఈరోజు జగనన్నకు గుండెల్లో కట్టుకున్నారు గుడి అని ఈ సందర్భంగా చెబుతున్నాను. అమ్మఒడి చాలా చక్కనైన పథకం. ఇలాంటి ఆలోచన ఆరోజు వారికెందుకు లేదని అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలో మొదటి స్థానంలో ఉండవచ్చు. కానీ విద్యలో కూడా మొదటిస్థానంలో ఉండాలని, అక్షరాస్యతకు

ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేశారు. గతంలో 30శాతం నిరక్షరాస్యులుగా ఉన్న వాళ్లందర్నీ సున్నా శాతానికి తీసుకువచ్చి అక్షరాస్యతలో మొదటి స్థానంలో నింపిన మంచి విజన్ ఉన్న నాయకుడు మన జగన్మోహన్‌రెడ్డి గారని చెప్పక తప్పదు. విద్యలో సంస్కరణలు తీసుకుని రావడమే కాదు, నాడు-నేడు ద్వారా స్కూల్స్ రూపురేఖలు మార్చి రూపాన్ని, స్వరూపాన్ని మార్చడం వలన బ్రహ్మాండంగా తయారుకాబడ్డాయి. చదివితే ప్రభుత్వ స్కూళ్లలోనే చదవాలి, బ్రహ్మాండంగా అక్కడ ఇచ్చే బుక్స్ తీసుకోవాలి, రెండు జతల బట్టలు, సాక్సులు, షూస్, బ్రహ్మాండమైన కిట్ ఇచ్చి జగనన్న విద్యాకానుక ద్వారా, అమ్మఒడి ద్వారా, జగనన్న విద్యా దీవెన ద్వారా కోట్లాది రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్న కార్యక్రమం, జగనన్న వసతి దీవెన ద్వారా సంవత్సరానికి ₹20,000 ఇచ్చే కార్యక్రమం విద్యలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలన్న ఆలోచన ఎక్కడైనా ఉందా?

సా.4.00

అధ్యక్షా, విద్యార్థులకు ట్యాబ్స్‌ని పంపిణీ చేసి విద్యారంగంలో మార్పులు తీసుకువచ్చారు. చదువంటే మార్కులే కాదు, విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించి, నాగరికతతోబాటు క్రమశిక్షణ కూడా పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, పాఠశాలల ఆధునీకరణ చేశారు. ఆయా కార్యక్రమాలకు ₹2,57,000కోట్లు ఖర్చు చేయడం వల్ల మన రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో ఉన్నదంటే అది కేవలం జగన్మోహన్‌రెడ్డి గారి సంస్కరణల ఫలితమే. మరి ఇలాంటివి వినలేక, కనలేక ప్రతిపక్షం వారు అసెంబ్లీ వదిలి పారిపోతున్నారు. గత ప్రభుత్వంలో ఏవిధంగా ఉన్నది, ఈనాటి ప్రభుత్వంలో పరిస్థితి ఏవిధంగా ఉన్నదో ఆలోచించాల్సిన అవసరం ఉంది. అదే బడ్జెట్. సంక్షేమం, అభివృద్ధికి ఎంత ఖర్చుపెట్టాలనే దృక్పథంతో గ్రామాల రూపురేఖలు మార్చాలని జగనన్న కాలనీలకు పెద్దపీట వేశారు. ఇళ్లు లేని పేదవారు ఎంతోమంది గ్రామాల్లో ఉండిపోయారు. వారు కూడా స్వంత ఇల్లు కట్టుకునే ఏర్పాటు చేయాలనే బ్రహ్మాండమైన ఆలోచన జగన్మోహన్‌రెడ్డి గారికి పాదయాత్ర సమయంలో వచ్చింది. 3,648కి.మీ. పాదయాత్ర చేస్తూ ప్రజల నాడి, వారి ఆవేదనల వేడి తెలుసుకున్నారు కాబట్టే బ్రహ్మాండమైన మేనిఫెస్టోని తయారుచేసి ప్రతి అంశానికీ ప్రాధాన్యతనిచ్చారు.

అధ్యక్షా, అందరిలాగా ఎలక్షన్లకు ఇంకా ఐదు సంవత్సరాల సమయముంది కదా, ఎందుకు ఇప్పుడే అన్నీ చేస్తున్నారని, ఎలక్షన్స్ సంవత్సరం ఉందనగా అప్పుడు చెయ్యొచ్చు కదా అని నేను ముఖ్యమంత్రిగారితో అంటే, ఆయన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే ఐదు నెలలైంది ఇప్పటికే ఆలస్యమైంది అన్నారు. ఆయన ఓట్లు చూడలేదు, ప్రజల పాట్లు, వారి ఇక్కట్లు చూశారు. రాజకీయాలకోసం వారు ఈ పనులు చెయ్యలేదు. అలా అనుకుంటే చిన్నపిల్లలకు ట్యాబ్‌లు, బూట్లు, యూనిఫామ్స్, బుక్స్ ఇవ్వరు. పరిపాలనాదక్షుడిగా వారు ముందు విద్యారంగం నుండి మొదలుపెట్టి రాష్ట్రాభివృద్ధికి కృషిచేశారు. ఎన్నికలయ్యే వరకే రాజకీయాలు మాట్లాడుకోవాలి, తరవాత ప్రజాప్రతినిధిగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రతి వర్గానికి, ప్రతి మతానికి సంతృప్త స్థాయిలో అభివృద్ధి చూపడమే మన

విధానం, అదే నినాదం, పార్టీకి అదే ప్రధానమని చెప్పారు. ఆ ప్రకారమే సమాజంలో అనేక మార్పులు తీసుకువచ్చి ఆదర్శమైన ముఖ్యమంత్రిగా నిలబడ్డారు. నాడు-నేడు ద్వారా ఆధునీకరించిన ఆసుపత్రుల్లో ఎన్ని మార్పులు తీసుకువచ్చారో మనం చూస్తున్నాము. గతంలో వైద్యవ్యవస్థలో ఎన్ని అవస్థలున్నాయో మనం చూశాము. ఆ వ్యవస్థలో ఉన్న అవస్థలను రూపుమాపి సంస్థాగతమైన మార్పులు తీసుకురావాలనే సదుద్దేశంతో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారు. ఇదివరకు కులధ్రువీకరణ పత్రం కావాలనుకున్నా, జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు కావాలనుకున్నా మండల కేంద్రానికి పరిగెత్తాల్సి వచ్చేది. అందుకు గ్రామంలో ఉన్న నాయకుడిని తీసుకువెళ్లాలి. గ్రామంలో ఉన్న నాయకుడిని తీసుకువెళ్లాలంటే సాయంత్రం అయ్యేసరికి వారికి తృణమో, పణమో ముట్టచెప్పాలి. లేదా చుక్కో, ముక్కో, కక్కో ఇవ్వాలి. ఒక రోజులో పని కాకుంటే, రెండు మూడు రోజులు తిరగడమో, అరగడమో, కరగడమో జరిగిపోయేవి. కానీ, ఈరోజు ఆ పరిస్థితి లేదు. గ్రామంలోనే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఆ విషయం మీకు, మాకు, తెలుగుదేశం నాయకులకీ తెలుసు. ఆ వ్యవస్థ కారణంగా ఇప్పుడు ఇదేమిటీ మా దగ్గరకు ఎవరూ రావడం లేదు, మన పరిస్థితేమిటని వాపోతున్నారు. ఏదైనా విమర్శించాలనుకున్నా ఏదీ దొరకడంలేదని లేని అభూతకల్పనలు చేస్తున్నాను. నిన్ననే మాడుగులలో సమావేశం జరిగితే ఇసుకని ఏ విధంగా తినేశారో అంటూ మాట్లాడారు. ఇసుకలో ఉన్న లొసుగులు ఎవరికి తెలియవు? ఇసుక త్రవ్వకాలపై గత ప్రభుత్వం 93 జీవోలు తెచ్చింది. నెలకు ₹500 కోట్లు లోకేశ్ జేబులో పెట్టాలనే ప్రయత్నం చేశారు. ఐదు సంవత్సరాలు కూడా లోకేశ్ గారి జేబులోకి అంత సొమ్ము చేరేది. ఇంతకుముందు శ్రీను మాట్లాడుతూ వీటి గురించి బాగా చెప్పాడు. మా దగ్గర బ్రిడ్జిలు కూలిపోవడానికి కారణం చంద్రబాబునాయుడే. చోడవరం నియోజకవర్గంలో బొడ్డేటిగడ్డ బ్రిడ్జి, విజయరామరాజుపేట దగ్గర బ్రిడ్జిలు కూలిపోయాయి. గోవాడ బ్రిడ్జి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నది. ఇసుకను ఇష్టం వచ్చినట్లు తీసేశారు. ఏకంగా 93 జీవోలు తెచ్చారు. వేల కోట్లు ఇసుకపై దందాలు చేసి రాష్ట్ర ఖజానాకు రాకుండా పట్టుకుపోయారు. ఈరోజు వాళ్లే మాట్లాడుతున్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు వాళ్లు చెప్పడమేమిటి? ఎంత ఘోరం, ఎంత నేరం, ఎంత భారం ఇది. వారు ఒకసారి ఆలోచించుకోవాలి. వీటన్నింటిని అడుగుతామని వారు సభనుండి పారిపోయారు. గవర్నరుగారి ప్రసంగంలో ఏఏ కేటాయింపులు వేటికి చేశారో అన్నీ తేటతెల్లం చేశారు. ఇసుకలో లొసుగులు మాకేమీ లేవే! ఇసుకలో లొసుగులు, ముసుగులు వారికున్నాయేమో! అందుకని వారు ఒకసారి ఆలోచించుకోవాలి. సమాధానం చెప్పలేక, విధానం, నినాదం లేక ఒంటరిగా ఆయన పోరాటం చేయలేక దత్తపుత్రుడిని తీసుకొచ్చి పక్కన పెట్టుకొని ఇష్టారాజ్యంగా గ్రామాల వెంట బుర్రకథల బ్యాచ్‌లాగా వెడుతున్నారు. ఒకరు తాళం కొడితే, మరొకరు తందాన తాన అంటారు. మధ్యలో పాటగాడిలా ఈయన ఉంటారు. దత్తపుత్రుడే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి అద్దెకు తీసుకువచ్చినట్లు కొంతమందిని తీసుకురావడం చూస్తుంటే, వాళ్లు మాట్లాడే మాటలు వింటుంటే ఒళ్లు ఉడికిపోతోంది. చేతనైతే ఒక్కడివే రావాలని మేము ఒకటే చెబుతున్నాము. ఎవరినో తోడు తెచ్చుకుని, తోడుదొంగలుగా తయారై, ఒకరు ఒకవైపు, మరొకరు ఇంకొకవైపు చేరి ఏవేవో మాట్లాడుతున్నారు. ఈనాడు రాష్ట్రంలో

బ్రహ్మాండమైన పాలన అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం చేసిన కేటాయింపులను గవర్నరు గారి ప్రసంగంలో చక్కగా వివరించారు. వాటిని అందరూ చక్కగా చదువుకుంటే, ప్రభుత్వ లక్ష్యం, ఆలోచన, సిద్ధాంతం ఏవిధంగా ఉన్నదో తేటతెల్లమవుతుంది. మేము దేనికైనా సిద్ధం. ప్రతిపక్షం వాళ్లు రాగలరా ఈ యుద్ధానికి అని మేము ప్రశ్నిస్తున్నాము. రాష్ట్రంలో నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, గ్రామాల్లో, క్షేత్రస్థాయిలో తీసుకెళితే తప్పకుండా మేమే యుద్ధానికి సిద్ధంగా ఉన్నాము తప్ప వేరెవరూ సిద్ధంగా లేరు. ప్రతిపక్షాలవారికి పరాభవం ఖాయం. వారు రా.. కదలిరా అనే నినాదంతో తెలుగుదేశం నాయకులు వెడుతున్నారు గానీ, రా.. వదలరా, నన్ను వదలరా అనే స్థితిలో ప్రజలున్నారు. దానిని వారు గమనించుకోవాలి. గవర్నరు గారి ప్రసంగంలో తెలిపిన అంశాలను మనందరం ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరుతున్నాను. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపేందుకు నాకు అవకాశమిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా.4.10

శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENKATA ROSAIAH) (పొన్నూరు): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే తీర్మానంపై మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు ముందుగా నమస్కారాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏవిధంగా రాష్ట్రాభివృద్ధికి పునాదులు వేసుకుంటూ పయనించిందనే విషయాన్ని సుస్పష్టంగా గవర్నర్ గారు నిన్న సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేశారు. ఏ రాష్ట్రమైన అభివృద్ధిని సాధించాలంటే రాష్ట్రంలో విద్యారంగం, వైద్యరంగంతో పాటు పరిపాలన వ్యవస్థలో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టవలసి ఉంటుంది. అదే దిశలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలు యావత్ భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా తీసుకోలేదనే విషయం మనందరికీ సుస్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే, రాష్ట్రం అభివృద్ధి ఎందుకు సాధించలేదంటే, గత పాలకులు తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాభివృద్ధికి ఎక్కడా కూడా దోహదపడలేదు. ఈరోజున మనం గర్వంగా చెప్పగలుగుతున్నాం. రాష్ట్రంలోని విద్యావ్యవస్థతోపాటు వ్యవసాయరంగం మీద, వైద్య, ఆరోగ్యరంగం మీద, పరిపాలనా వ్యవస్థలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులు జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఇందాక సభ్యులందరూ చాలా విషయాలు చెప్పారు. ₹73వేల కోట్లు ఒక్క విద్యారంగం మీద పెట్టుబడి పెట్టి రాష్ట్రాభివృద్ధికి గట్టి పునాది వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారిదే. భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని పెద్దగా పట్టించుకోలేదు. విద్యారంగంలో మన రాష్ట్రం ముఖ్యంగా అక్షరాస్యతలో వెనుకబడిపోయింది, రాష్ట్రంలో 2019నాటికి కేవలం 67 శాతంగా ఉన్న అక్షరాస్యత శాతం నేడు పెరిగిన కారణంగా ఇవాళ యావత్ భారతదేశంలో మొదటి స్థాయికి మనం ఎదుకుతున్నామంటే

దానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలే ప్రధాన కారణం. వాస్తవాలను మనం చర్చించుకోవాలి. విద్యారంగంలో మనం కేరళం రాష్ట్రాన్ని అధిగమించాం. భారతదేశంలోనే మనం మొదటిస్థానానికి విద్యారంగంలో చేరుకోగలిగాం. ఇది సామాన్యమైన విషయం కాదు. గత ప్రభుత్వ పాలకులు ఎక్కడ కూడా విద్యారంగాన్ని పట్టించుకోకపోగా విద్యారంగాన్ని ప్రైవేటు, వ్యాపారంగా మార్చారు తప్ప ఎక్కడైనా సరే ప్రభుత్వ పాఠశాలలను సరైన దిశగా నడిపించిన చరిత్ర ఎక్కడా గత ప్రభుత్వ హయాంలో లేదు. గతంలో చంద్రబాబు నాయుడు గారు పదే పదే చెబుతున్న విషయాన్ని మనమందరం విన్నాం. మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశాను, 40 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పిన వ్యక్తి ఎక్కడైనా ప్రభుత్వ పాఠశాలలపైన సరైన శ్రద్ధపెట్టారా, సరైన నిర్ణయాలు తీసుకున్నారా? కనీసం పాఠశాలకు సున్నం కూడా వేసే పరిస్థితి గత ప్రభుత్వ హయాంలో లేదు. ప్రభుత్వ పాఠశాలలకు కనీసం సున్నం వేసి, మరమ్మత్తులు కూడా చేయని దుస్థితి వారి పాలనలో అందరూ చూశారు. పేద విద్యార్థులను ఆదుకున్న సందర్భం ఎక్కడా గతంలో కనబడలేదు. పేద విద్యార్థులను ఆదుకోవాలి, వారికి మంచి విద్యనందించాలి, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి మంచి చదువు చెప్పించుకునే అవకాశాన్ని కల్పించిన దాఖలాలు గత ప్రభుత్వంలో లేవు. విద్యావ్యవస్థ ద్వారా రాష్ట్రాభివృద్ధికి గట్టి పునాది వేయాలనే ఆలోచన గత పాలకులకు ఎక్కడా కలగలేదు. చివరకు గత పాలకులు విద్యారంగాన్ని వ్యాపారంగానే చూశారు.

జగన్మోహన్‌రెడ్డిగారు విద్యావ్యవస్థతో పాటు అన్ని రంగాలను అభివృద్ధి పరిచారు. వ్యవసాయ రంగంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసిన కారణంగా రైతుల కష్టాలను తీర్చారు. రైతు భరోసా కేంద్రం ఏ రాష్ట్రంలోనూ లేదు. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రైతులకు సంబంధించిన రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తద్వారా రైతులకు ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా రైతులు పంట వివరాలను నమోదు చేసుకునే అవకాశం రైతు భరోసా కేంద్రాల ద్వారా కల్గుతుంది. తద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు పంట నష్టం జరిగితే, సత్వరమే రైతు ఖాతాలో సొమ్ము జమ అవుతోంది. గత పాలకులు ఇటువంటి ఆలోచన చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో పంట నష్టం జరిగినా రైతులను ఆదుకున్న సందర్భం లేదు, పంటకు నూరు శాతం నష్టపరిహారం క్రింద ఇచ్చిన సందర్భం కూడా లేదు. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో పంట నష్టం జరిగిన రైతులకు నూరు శాతం పరిహారం లభిస్తోన్న పరిస్థితిని మనం చూస్తున్నాం. కానీ ఈరోజు మనం ఘనంగా చెప్పుకోగలుగుతున్నాం. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగిన రైతులకు నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల ఖాతాలకు డబ్బు జమ అవుతోంది.

అదే విధంగా వైద్య, ఆరోగ్యరంగానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలు, చూపిస్తోన్న ప్రత్యేక శ్రద్ధ వల్ల ఆ శాఖలో గొప్ప ఫలితాలను సాధించాయని చెప్పుకోవాలి. వైద్య, ఆరోగ్యరంగంలో యావత్ భారతదేశంలో మన రాష్ట్రం అగ్రగామిలో ఉందని చెప్పుకోవాలి. అందులో భాగంగా రాష్ట్రంలో అమలయ్యే జగనన్న ఆరోగ్య సురక్షతోపాటు రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల

ఏర్పాటు, పీహెచ్‌సీల ఏర్పాటు, కరోనా కష్ట కాలంలో ప్రభుత్వ యంత్రాంగం ఏవిధంగా పనిచేసిందనే విషయంలో, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్రింద ప్రతి గ్రామ సచివాలయంలో జరుగుతోన్న కార్యక్రమాల వల్ల మనం మంచి ఫలితాలను సాధించగలిగాం. తద్వారా ఇంటింటికి వలంటీర్లను, ఆశా వర్కర్లతో పాటు మిడ్ లెవెల్ హెల్త్ వర్కర్లను పంపి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతోంది. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా బాధితులకు 104 రకాలైన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా ప్రభుత్వం అందిస్తోంది. ముఖ్యమంత్రి గారు ప్రతి కుటుంబాన్ని ఏదోరకంగా ఆదుకుని వాళ్లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు దోహదపడుతున్నారు. ఆ కోవలో చాలా చెప్పుకోవచ్చు. రాష్ట్రాభివృద్ధికి అవన్నీ పునాదులే. అందులో భాగంగా గ్రామ సచివాలయాల ఏర్పాటు. ప్రతి గ్రామంలో సచివాలయాలను ఏర్పాటుచేసి తద్వారా గడప గడపకు ప్రభుత్వ సేవలను అందించిన ఘనత ముఖ్యమంత్రి గారిది. అలాంటి ఎన్నో కార్యక్రమాలు రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతున్నాయి. రానున్న దశాబ్ద కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యావత్ భారతదేశంలో మొదటి స్థానానికి చేరుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. గత పాలకులు ఏమీ చేయలేని పరిస్థితిని మనం చూశాం. నిన్నటి గవర్నర్ ప్రసంగాన్ని ప్రతిపక్ష సభ్యులు విన్నారు. కానీ సభలో కూర్చొని చర్చలో పాల్గొని ప్రభుత్వ లోటుపాట్లపై సలహాలు, సూచనలిచ్చి ఉంటే బాగుండేది. వాళ్ల నుంచి సలహాలు, సూచనలు వస్తాయని మనం భావించాం. కానీ వాళ్లేమీ చెప్పకుండా, రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ఓర్వలేని కారణంగానే వాళ్లు బయటకు వెళ్లిపోయారు. బయట కూడా వాళ్లు తప్పుడు ప్రచారంతో బతుకుతున్నారు తప్ప మరొకటి కాదు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందనే తప్పుడు ప్రచారాన్ని, సమాచారాన్ని ప్రజలకు అందించే ప్రయత్నం ప్రతిపక్ష సభ్యులు చేస్తున్నారు. అప్పుల విషయంలో కూడా యావత్ దక్షిణాది రాష్ట్రాల్లో మన రాష్ట్రం తక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రంగా నిలవడమే కాకుండా rate of percentage కూడా చాలా తక్కువగా నమోదైంది. కానీ ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారంతో బతుకుతున్నాయి. ముఖ్యంగా TDP అంటేనే తెలుగు దుష్ప్రచారాల పార్టీగా పేరుగాంచింది. అందుకే ప్రతిపక్ష సభ్యులు దుష్ప్రచారాలకు పనికివస్తున్నారే తప్ప ఎక్కడ కూడా వాళ్లు రాష్ట్రాభివృద్ధికి దోహదపడలేదు.

ఏది ఏమైనప్పటికీ రాష్ట్రాభివృద్ధికి సరైన గట్టి పునాది పడింది జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలోనే అని చెప్పుకోవాలి. ముఖ్యంగా విద్య, వైద్య, వ్యవసాయరంగాల్లో మరీ ముఖ్యంగా పరిపాలనలో వారు తీసుకువచ్చిన మార్పులు రాష్ట్రాభివృద్ధికి మరింతగా దోహదపడతాయని మేమంతా బలంగా నమ్ముతున్నాం. నిన్నటి గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా ఆ విషయం తేటతెల్లమైందని తెలియజేస్తున్నాను. రానున్న రోజుల్లో మరింతగా రాష్ట్రాభివృద్ధి జరుగుతుందనే ఆశాభావం అందరిలో ఉంది. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే అంశంపై ప్రసంగించే అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చా కార్యక్రమంలో పాల్గొంటూ కొన్ని కొన్ని విషయాలు సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని నేను భావిస్తున్నాను.

బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన ప్రస్తావనకు మనం రావలసిన అవసరం ఉంది. ఆరవ బడ్జెట్ సమావేశాలను మనం నిర్వహించుకుంటున్నాం. ప్రస్తుత సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టేది కేవలం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమే అని తెలియజేస్తున్నాను. సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ, తాత్కాలికంగా మరో మూడు మాసాలకు సంబంధించి ముఖ్యంగా ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించిన బడ్జెట్‌కు ఆమోదం తెలిపే విధంగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది.

అధ్యక్షా, ఇదే బడ్జెట్‌కు మరింత మెరుగులు దిద్ది మళ్లీ కొలువుదీరబోయే మనందరి ప్రభుత్వం 2024, జూన్ మాసంలో ఇదే సభలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తుందని కూడా చెబుతున్నాను. (సభ్యులు బల్లలు చరిచారు) గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద జరిగే చర్చలోకి మనం వెళ్దాం. చర్చలో భాగంగా ఐదు ప్రజా బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం మీద ప్రతిపక్షం వేస్తోన్న నిందలకు జవాబులు చెబుతూ, ఏరకమైన నిందలు ప్రతిపక్షం వేస్తోందని తెలియజెప్పే కార్యక్రమంలో భాగంగా సభద్వారా రాష్ట్ర ప్రజలకు కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను.

అధ్యక్షా, ముందుగా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు సంబంధించి ఐదు సంవత్సరాల కాలంలో మనం ఎదుర్కొన్న సవాళ్లను గమనించాలి. ఎందుకంటే మనం అధికారం చేపట్టే నాటికి రాష్ట్రంలో జటిలమైన పరిస్థితులు ఉండేవి. అటువంటి పరిస్థితుల్లో మనం అధికారం చేపట్టాం. రాష్ట్రంలో అధికారం చేపట్టాక మనం అనేక సవాళ్లను ఎదుర్కొన్నాం. బహుశా ఎప్పుడు, ఎవ్వరూ ఊహించని విధంగా మన ముందు సవాళ్లు ఉండేవి. రాష్ట్ర ఆదాయం తగ్గడం, అనుకోకుండా ఖర్చులు పెరగడం, కొవిడ్ మహమ్మారి వల్ల కూడా ఎన్నో సవాళ్లను మనం ఎదుర్కొన్నాం. రాష్ట్రంలో, దేశంలో ఇటువంటి పరిస్థితులుంటాయని నాతో పాటు ఎవ్వరూ ఊహించలేదు. నాకు ఊహకు వచ్చినప్పటి నుంచి ఎప్పుడూ అటువంటి పరిస్థితులను చూడలేదు. మామూలుగా రాష్ట్ర ఆదాయం ఒక సంవత్సరంలో ఫలానా మొత్తంలో ఉంటే మరుసటి సంవత్సరంలో ఆ మొత్తం 10 నుంచి 15 శాతం వరకు పెరిగే పరిస్థితి ఉంటుంది తప్ప, ఎప్పుడు కూడా రాష్ట్ర ఆదాయం ఉన్న సంవత్సరం కంటే రాబోయే సంవత్సరంలో రివర్స్‌లో తగ్గడమనేది ఎప్పుడు కూడా చూడలేదు. అటువంటి విచిత్రమైన పరిస్థితులను మనం చూశాం. ముఖ్యంగా కొవిడ్ మహమ్మారి వల్ల రాష్ట్రంలో అనూహ్యంగా కొన్ని ఖర్చులు పెరిగాయి. ప్రజల ఆరోగ్యపరంగా, కొవిడ్ బారిన పడిన ప్రజలను ప్రభుత్వం ఆదుకున్న విషయంలో కొన్ని ఖర్చులు అనూహ్యంగా పెరిగిపోయిన పరిస్థితులను గమనించాం. ఊహించిన దాని కంటే అధికంగా ప్రభుత్వం ఆ కాలంలో ఖర్చు చేయవలసిన పరిస్థితిని అందరం చూశాం. వాటితో పాటు ఐదేళ్ల కాలంలో మరికొన్ని పరిస్థితులను మనం చూశాం. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికిచ్చే వాటా అనూహ్యంగా తగ్గించింది. దానిని మనం డెవల్యూషన్

(Devolution)గా పిలుస్తాం. కేంద్ర ప్రభుత్వం వసూలుచేసిన వివిధ పన్నుల ద్వారా రాష్ట్రానికి రావలసిన వాటా. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే పన్నుల వాటా మొత్తం తగ్గింది. ముఖ్యంగా మనం పాలన సాగించిన ఐదు సంవత్సరాల కాలాన్ని గమనించినట్లైతే డెవల్యూషన్స్ కూడా తగ్గాయి.

సా.04.20

చంద్రబాబు నాయుడు గారి ఐదు సంవత్సరాల పాలనలో ఉన్న పరిస్థితులతో ఈ ఐదు సంవత్సరాల పరిస్థితులను పోల్చి చూసినట్లైతే అన్ని రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రానికి కూడా కేంద్రం నుండి రావాల్సిన డెవల్యూషన్స్ తగ్గాయి. రాష్ట్రానికి అత్యంత కీలకమైన వ్యవసాయం, విద్య, మహిళా సాధికారిత వంటి రంగాల మీద గత ప్రభుత్వ విధానాల వలన రాష్ట్రం మీద, రాష్ట్ర ప్రజల మీద దాని ప్రభావం తీవ్రంగా పడింది. అటువంటి పరిస్థితుల్లో మనం ముందుకు నడవాల్సి వచ్చింది. రాష్ట్ర విభజన నాటినుండి ఇప్పటికీ మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూస్తే రెవెన్యూ లోటు వెంటాడుతూనే ఉంది. ఇటువంటి అనూహ్య పరిస్థితులను అధిగమిస్తూ గత ఐదు సంవత్సరాలుగా గొప్ప పాలన చేయగలిగామని గర్వంగా చెప్పదలచుకున్నాను.

(సభలో చప్పట్లు)

అధ్యక్షా, నేను చెప్పిన ఈ నాలుగు అంశాలకు సంబంధించి ఒకసారి గమనించినట్లైతే, కొవిడ్ కారణంగా గడచిన రెండు ఆర్థిక సంవత్సరాలుగా ప్రపంచ దేశాలతోపాటు మనం కూడా అనేక సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. రాష్ట్ర ఆదాయం 2019 నుండి 2022 వరకు దాదాపుగా ₹66,116కోట్లు కోల్పోయాం. ఈ మూడు సంవత్సరాలలో మన రాష్ట్రానికి రావల్సిన ఆదాయం నష్టపోయిన పరిస్థితి కనిపిస్తోంది.

(గౌరవ సభాపతి అనుమతితో సభలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేయబడింది)

అధ్యక్షా, మీరు అనుమతిస్తే పవర్‌పాయింట్ ప్రెజెంటీషన్ ద్వారా సభకు వివరిస్తాను.

MR.SPEAKER: ok, proceed

శ్రీ.వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(SRI.Y.S.JAGANMOHANREDDY): అధ్యక్షా, గత పాలన 2015–2019 మధ్య కాలంలో State Tax Revenues ఏవిధంగా పెరిగాయి అనేది చూస్తే రాష్ట్రంలో పెరిగిన State Tax Revenues దాదాపుగా 13.29శాతం ప్రతి సంవత్సరం Compounded Annual Growth Rate, Tax Revenues పెరిగిపోతున్నాయి. అధ్యక్షా, రాష్ట్రంలో పన్నుల ద్వారా సమకూరే ఆదాయం సంవత్సరాలు గడిచే కొద్దీ పెరుగుతుంటుంది కానీ తగ్గడం ఎక్కడా ఉండదు. ఆ రకంగా గత ఐదు సంవత్సరాలు చూస్తే Compounded Annual Growth Rate of State Tax Revenues పెరుగుదల చూస్తే 13.29శాతం ఉంది. అదే విధంగా 13.29శాతం పెరుగుదలతో అడుగులు

ముందుకు పడ్డాయంటే రాష్ట్ర ప్రభుత్వానికి ట్యాక్స్ రెవెన్యూ రూపంలో 2019-2020, 2020-2021, 2021-2022 మూడు సంవత్సరాలకు కలిపి ₹2,24,603కోట్ల ఆదాయం రావల్సి ఉంది. రాష్ట్రానికి వచ్చింది ఎంత అంటే కేవలం ₹1,85,687కోట్లు మాత్రమే. అంటే రాష్ట్రం ఈ మూడు సంవత్సరాలలో కొవిడ్ మహమ్మారి వలన నష్టపోయింది ₹38,916కోట్లు. రావల్సిన ఆదాయం నష్టపోయిన పరిస్థితులు అక్కడ కనిపిస్తుండగా, రెండవ వైపు గమనించినట్లైతే గత ఐదు సంవత్సరాల Compounded Annual Growth Rate Central Government Tax Revenues పెరుగుదల 12.76శాతం ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ తరహాలోనే నష్టపోయి రాష్ట్రాలకు ఇచ్చే డెవల్యూషన్స్ అనుకున్న మేరకు ఇవ్వలేకపోయింది. కేంద్రం నుండి మనకు రావాల్సిన ₹27,200కోట్లు కోల్పోయాము.

ఆ రెండింటిని చూస్తే రాష్ట్రానికి రావల్సిన ₹66,116కోట్ల రూపాయలను మూడు సంవత్సరాలలో నష్టపోయిన విషయాన్ని స్పష్టంగా గమనించవచ్చు. ఇలా కోల్పోయిన ఆదాయంలో సొంత పన్నుల రాబడి ఉంది. అలాగే కేంద్ర పన్నుల వాటా కూడా ఉంది. ఆదాయం కోల్పోవడం, ఖర్చుల భారం పెరగడం, తద్వారా అప్పులు పెరగటం ఇవన్నీ ఒక గొలుసుకట్టుగా ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపివేయడం మనమంతా గమనించాము. దీనివలన ఆదాయం కోల్పోవడం, ఖర్చులు పెరగడం జరిగింది.

ఈ రెండింటి వలన దేశమే కాదు ఇతర దేశాలకు కూడా అప్పులు పెరిగి ఒక గొలుసు కట్టుగా ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థికవ్యవస్థల్ని కుదిపివేయడం మనమంతా చూశాం. మన దేశంలోని చాలా రాష్ట్రాల్లో చూశాం. దాని ప్రభావం వలన ఆదాయం కోల్పోవడం, ఖర్చులు పెరగడం జరిగింది. ఈ రెండింటి వలన ఏమి జరిగిందంటే మనదేశమే కాదు, ఇతర దేశాలు కూడా ఆదాయం కోల్పోయిన జాబితాలోనే ఉన్నాయి. దీని ramifications ఏమిటంటే ఆదాయం కోల్పోవడం, ఖర్చులు పెరగటం తద్వారా అప్పులు పెరగటం వంటివన్నీ మనదేశంతోపాటు గొలుసుకట్టుగా ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల్ని కుదిపివేయడం మనం చూశాం. అలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన గణాంకాలను మనం ఒకసారి గమనించినట్లైతే కేంద్ర ప్రభుత్వం 2013-2014లో వాళ్లకు సంబంధించిన Debt-to-GDP Ratio 2013-2014లో 50 శాతం ఉంటే వారు అనుసరించిన విధానాలవల్ల దానిని 2018-2019 సంవత్సరానికి Debt-to-GDP Ratioను తగ్గించగలిగారు. 2013-2014లో 50శాతం ఉంటే దానిని 48శాతానికి తగ్గించగలిగారు. రకరకాల పద్ధతులు, రకరకాల fiscal disciplinary measures తీసుకుని మేనేజ్ చేసుకుంటూ తగ్గించగలిగారు. కానీ కొవిడ్ వచ్చినప్పటి నుంచి గమనించినట్లైతే 2019-2020 48శాతం నుండి 50శాతానికి 50శాతం నుండి 61శాతానికి ఏకంగా Debt-to-GDP Ratio కేంద్ర ప్రభుత్వంలో పెరుగుదల కనిపిస్తోంది. ఏకంగా Debt-to-GDP Ratio 48 నుండి 61 శాతానికి వెళ్లి 2023-2024 నాటికి కూడా 57 శాతంతో కనిపిస్తోంది.

సా.04.30

అధ్యక్షా, ఇక రెండవ అంశం. స్లైడ్ నం.3లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చే పన్నుల వాటాను గమనిస్తే కొన్ని బాధ కలిగించే అంశాలు కనిపిస్తాయి. 2015-2019 మధ్య కేంద్ర ఆర్థిక సంఘం కేంద్ర పన్నుల వాటా కింద రాష్ట్రాలకు 42శాతం ఇవ్వాలని సిఫార్సు చేస్తే, కేంద్ర ప్రభుత్వం ఆ పీరియడ్‌లో రాష్ట్రాలకు 35శాతమే ఇచ్చింది. అంటే చంద్రబాబు నాయుడుగారి హయాంలో కనీసం ఆమేరకైనా బెనిఫిట్ వచ్చింది. ఫైనాన్స్ కమిషన్ రికమండ్ చేసిన మొత్తం ఇస్తే ఏ రాష్ట్రమైనా సంతోషపడుతుందనేది వాస్తవం. అయితే కేంద్ర ప్రభుత్వం రానురాను సెస్, సర్‌ఛార్జీలవంటివి వేయడం, ఆ సెస్‌లు, సర్‌ఛార్జీలు ట్యాక్స్ డెవల్యూషన్ బ్రాకెట్‌లోకి రావు. దాంట్లో వచ్చిన ఆదాయం వంద శాతం కేంద్రమే తీసుకుంటుంది. కాబట్టి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గుతూ వస్తున్నది. 13వ ఫైనాన్స్ కమిషన్ పీరియడ్‌లో 32శాతం సిఫార్సు చేస్తే, అప్పట్లో 28శాతం రాష్ట్రాలకు ఇచ్చారు. అదే 14వ ఫైనాన్స్ కమిషన్ 42శాతం సిఫార్సు చేస్తే, అందులో కనీసం 35శాతం అయినా రాష్ట్రాలకు ఇచ్చేవారు. కానీ మన దగ్గరికి వచ్చేసరికి 15వ ఫైనాన్స్ కమిషన్‌లో కనీసం 41శాతం రాష్ట్రాలకు ఇవ్వండని సిఫార్సు చేస్తే, మన కర్మ కొద్దీ 31.5శాతం మాత్రమే డెవల్యూషన్స్‌గా కేంద్రం రాష్ట్రాలకు ఇస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. దాని అర్థం ఏమిటంటే, చంద్రబాబు నాయుడుగారి పీరియడ్‌లో కనీసం 35శాతమన్నా వచ్చే డెవల్యూషన్ మన దగ్గరకు వచ్చేసరికి 31.5శాతానికి పడిపోయింది. అంటే 10శాతం డ్రాప్. అంటే గతంలో వచ్చినంత శాతం డెవల్యూషన్స్ కూడా రాని క్లిష్టమైన పరిస్థితుల్లో రాష్ట్రాన్ని నడిపామని చెప్పడానికి చూపిస్తున్న డేటా ఇది.

అదే విధంగా ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ప్రకారం గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావలసిన డెవల్యూషన్స్, అంటే కేంద్రం నుంచి రాష్ట్రానికి హక్కుగా రావలసిన పన్నుల వాటాను గమనిస్తే, 2018-2019లో ₹32వేల కోట్లు వస్తే, 2019-2020కి వచ్చేసరికి అది తగ్గింది. మామూలుగా ప్రతి సంవత్సరం పెరుగుతుంది. ఎందుకంటే ప్రతి సంవత్సరం కేంద్ర ఆదాయం పెరుగుతుంది. అందువల్ల రాష్ట్రాలకు వచ్చే ఆదాయం కూడా ఆటోమేటిక్‌గా ప్రపోర్షనేట్‌గా పెరిగి సహజంగా ప్రతి సంవత్సరం ఎక్కువ డబ్బులు వస్తాయి. కానీ 2018-2019లో రాష్ట్రానికి ₹32,780 కోట్లు వస్తే, 2019-2020లో అది ₹28 వేల కోట్లకు తగ్గింది. 2020-2021కి వచ్చేసరికి ₹24,460కోట్లకు పడిపోయింది. కొవిడ్, ఇతర కారణాల వల్ల అది తగ్గుతున్న పరిస్థితులను గమనిస్తున్నాం. మళ్ళీ అది 2021-2022కు ₹36 వేల కోట్లకు చేరింది, ఇప్పుడు 2022-2023కు ₹38వేల కోట్లకు చేరింది. బేస్ ఫ్యాక్టర్ తగ్గినప్పటికీ నిదానంగా ఇప్పటికి కాస్త కుదుటపడుతూ వస్తోంది. అదే విధంగా 2014-2019 మధ్య ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు ప్రకారం రావలసిన పన్నుల వాటాలో రాష్ట్రానికి సంబంధించిన ఎస్‌జీడీపీ అంటే స్టేట్ గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్‌లో కూడా అప్పట్లో 3.7శాతం వచ్చే పరిస్థితి నుంచి మన పీరియడ్‌కి వచ్చేసరికి 2019-2023 రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 2.92 శాతానికి

పడిపోయినట్లు కనిపిస్తోంది. అంటే మనకు రావలసిన డెవల్యూషన్స్ కూడా ఆ విధంగా పడిపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయి.

అధ్యక్షా, ఇక మూడవ అంశం, గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రానికి అత్యంత కీలకమైన విద్య, వ్యవసాయం, మహిళా సాధికారత వంటి కీలక రంగాలు కుదేలైన పరిస్థితులను గమనిస్తే విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం 2018 మార్చిలో విడుదల చేసిన గణాంకాల ప్రకారం జీఈఆర్ రేషియో అంటే గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, ఇది ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన డేటా, జాతీయ సగటు 96.91శాతం ఉంటే మన రాష్ట్రంలో 83.29శాతం ఉంది. అమ్మఒడి ఎలా వచ్చిందని చాలా మందికి సందేహమొస్తుంది. ఈ డేటా చూస్తే అమ్మఒడి ఎంత అవసరమో ఎవరికైనా అర్థమవుతుంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

ప్రైమరీ స్కూల్స్‌లో జీఈఆర్ అంటే ఎన్‌రోల్ అయ్యే పిల్లల వివరాలను గమనిస్తే జాతీయ యావరేజ్ 96.91 ఉంటే మన రాష్ట్రానికి వచ్చేసరికి 83.29తో దేశంలోని మొత్తం రాష్ట్రాలు, యూనియన్ టెరిటరీలలో రాష్ట్రం చివరిలో, 32వ స్థానంలో ఉంది. అలాంటి అధ్వాన్నమైన పరిస్థితుల్లో మనమున్నాం. అలాంటి పరిస్థితుల్లో మేము అధికారంలోకి వచ్చాం. ఎడ్యుకేషన్ మీద థ్రస్ట్ అవసరమని భావించి థ్రస్ట్ ఇవ్వడం మొదలు పెట్టాం. అదేవిధంగా రైతుల పరిస్థితిని గమనిస్తే ₹87,612 కోట్ల రుణాలను రైతులందరికీ మొదటి సంతకంతోనే మాఫీ చేస్తాను, బ్యాంకులలో పెట్టిన బంగారం ఇంటికి రావాలి అంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అని రకరకాలుగా టీవీలలో ప్రకటనలు వేయడం, ప్రతిచోట అబద్ధాలతో, మోసాలతో మీటింగులు పెట్టి మోసం చేసి, చివరికి ₹ 87,612 కోట్లను ఆయన కట్టొద్దనడంతో రైతులు కట్టకపోవడం వల్ల అవి తడిసి మోపెడైపోయిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. బ్యాంకులలో పెట్టిన బంగారం ఇంటికి రాని పరిస్థితి కనిపిస్తోంది. మొట్టమొదటి సంతకం రుణమాఫీ అని చెప్పిన వ్యక్తి, ఆ కథ దేవుడెరుగు ఐదేళ్లు కలిపి కూడా కేవలం ₹15 వేల కోట్లు కూడా రైతులకు ఇవ్వని పరిస్థితి. దీనితో రైతుల జీవితాలు నిజంగానే అగమ్యగోచరంగా తయారైన పరిస్థితులను, బ్యాంకులలో పెట్టిన బంగారం వేలం వేయడం మనం కళ్ళారా చూశాం. అదే విధంగా పొదుపు సంఘాలకు సంబంధించి కూడా అదే పరిస్థితి. మహిళలకు, మహిళల ఆర్థిక స్వావలంబనకు సంబంధించి ₹14,205కోట్ల పొదుపు సంఘాల రుణాలన్నీ మాఫీ చేస్తానని చెప్పడం, మాఫీ చేయకపోగా 2016 అక్టోబర్ నుంచి అక్కచెల్లెమ్మలకు ఇవ్వకుండా సున్నా వడ్డీ అనే పథకాన్ని సైతం రద్దు చేయడం, వీటన్నింటి ద్వారా పొదుపు సంఘాలకు సంబంధించిన NPA and outstandings ఏకంగా దాదాపు 18శాతానికి ఎగబాకిన పరిస్థితులను చూశం. 'ఏ' గ్రేడ్, 'బీ' గ్రేడ్ సంఘాలు పూర్తిగా పక్కకు వెళ్ళిపోయి, దిగజారిపోయిన పరిస్థితులను గమనిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని పరిపాలించే కార్యక్రమంలో ముందుకు సాగించవలసి వచ్చింది. దానికి తగ్గట్లుగానే మహిళలను వాళ్ళ కాళ్ళమీద వారిని నిలబెట్టే దిశగా ప్రతి అడుగూ వేయవలసి వచ్చింది.

సా.4.40

అధ్యక్షా, మనం అధికారంలోకి వచ్చిన తరవాత న్యాయమైన పరిస్థితులను గమనించినట్లయితే ఇప్పటికీ మనం ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందుల్లో మనల్ని వెంటాడుతున్న రెవెన్యూ లోటుకు మూలాలను గమనించినట్లయితే 60ఏళ్లుగా మనమంతా కలసికట్టుగా ఉమ్మడి ఆస్తిగా నిర్మించుకున్న హైదరాబాదు నగరం It is an economic power house. నేను మాటిమాటికీ విశాఖపట్నం అని ఎందుకు అంతగా ప్రస్తావిస్తున్నానంటే ప్రతి రాష్ట్రానికి ఒక economic power house ఉండాలి. హైదరాబాదు, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు ఏ రాష్ట్రానికైనా లేకపోతే రాష్ట్రానికి సంబంధించిన ఆదాయం ఎప్పటికీ పెరగదు. హైదరాబాదును కోల్పోయి మనం ఏరకంగా నష్టపోయామనేదే దానికి నిదర్శనం.

(ఆ డేటాను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శాసనసభలో చూపిస్తూ మాట్లాడారు.)

అధ్యక్షా, స్లైడ్‌లో గమనించినట్లయితే..విభజన కారణంగా స్థూల ఉత్పత్తిపరంగా 2018-19లో జీఎస్‌డీపీ ₹17,31,148కోట్లు ఉంటే 50శాతం మనకూ, ఇంకొక 50శాతం తెలంగాణకు ఉన్నట్లు కనిపిస్తోంది. ఇది చాలా ముఖ్యమైన అంశం. మన 58శాతం జనాభాకు జీఎస్‌డీపీలో 50శాతం, వారి 42శాతం జనాభాకు జీఎస్‌డీపీలో 50శాతంగా ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రం ప్రతి సంవత్సరం ₹13వేల కోట్లు నష్టపోతుంది. దాని వలన రాష్ట్రంపై చాలా ప్రభావం పడింది. ఇది ప్రతి సంవత్సరం జరుగుతుంది. ఇంకొక పక్క జనాభా మన రాష్ట్రంలో 2018-19లో 5,14,00,000 మంది, తెలంగాణలో 3,63,00,000 మంది ఉన్నట్లు కనిపిస్తుంది. రాష్ట్ర విభజన వలన మనకు తలసరి ఆదాయం తగ్గిపోయింది. రాష్ట్ర విభజన తరవాత తెలంగాణలో తలసరి ఆదాయం ₹2,36,000 ఉంటే మన రాష్ట్రంలో తలసరి ఆదాయం ₹1,69,000 మాత్రమే కనిపిస్తుంది. 2018-19కి వచ్చేసరికి 58శాతం జనాభా ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి states own tax revenues ₹58,000కోట్లు అయితే 42శాతం జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి states own tax revenues ₹65,000కోట్లు. తక్కువ జనాభాకు ఎక్కువ ఆదాయం ఎక్కువ జనాభాకు తక్కువ ఆదాయంగా states own tax revenues పరిస్థితి ఉంది.

అధ్యక్షా, buoyancy of tax revenues చాలా ముఖ్యమైన అంశం. Agrarian economyగా ఉన్న మనలాంటి రాష్ట్రాలలో ట్యాక్స్‌లో పెరుగుదల తక్కువగా ఉంటుంది. పెద్దపెద్ద నగరాలలో కంప్యూటర్స్, ఐటీ వంటి సర్వీసెస్ సెక్టార్స్ ఎక్కడ ముమ్మరంగా ఉంటాయో అక్కడ buoyancy of tax revenues ఎక్కువగా ఉంటాయి. అందుకనే విశాఖపట్నం అని నేను గట్టిగా చెబుతున్నాను. Nation as a whole గమనించినట్లయితే contribution into GDP from Agriculture Sectorలో18 శాతం ఉంటే తెలంగాణలో 17శాతం ఉంది. మన రాష్ట్రంలో అగ్రికల్చర్ నుండి జీడీపీకి కాంట్రిబ్యూషన్ 34శాతం.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, మనది రైతులతో కూడిన ఎకానమీ కాబట్టి దానివలన ability to generate tax revenues తగ్గుతుంది. This is inherited. ఇటువంటి చోట హైదరాబాదు వంటి నగరం లేకపోవడం ఇంకా దారుణం. దాని దెబ్బకు buoyancy of tax revenues కూడా తక్కువ కావడం అందువలన 2018-19లో మన ఆంధ్ర రాష్ట్రంలో స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూస్ ₹58,000కోట్లు అయితే తెలంగాణలో స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూ 65,000కోట్లు. అక్కడ జనాభా 42శాతం, మన జనాభా 58 శాతం. ఈ వారసత్వం ఎంత దూరం తీసుకుపోతుందంటే 58శాతం జనాభాకు స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూస్ 58,000కోట్లు, 42శాతం జనాభాకు స్టేట్ ఓన్ ట్యాక్స్ రెవెన్యూస్ 65,000కోట్లు కలెక్ట్ చేసే పరిస్థితులలో translate చేస్తే మన రాష్ట్ర ప్రభుత్వం విభజన వలన సంవత్సరానికి ₹13,000కోట్లు ఆదాయం పరంగా నష్టపోయిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది.

అధ్యక్షా, నాకు చాలా బాధ అనిపిస్తోంది. ఎందుకంటే ₹13,000కోట్లు ప్రతి సంత్సరం అదనపు ఆదాయం వచ్చే పరిస్థితి ఇలాగే కొనసాగి ఉంటే.. చంద్రబాబునాయుడుగారి ఐదు సంవత్సరాల పాలనలో అంటే ₹65,000కోట్లు మన ఈ ఐదు సంవత్సరాల పాలనలో దాదాపు ₹1,30,000కోట్లు అదనపు ఆదాయం చేతిలో ఉండాలి. ఈ అదనపు ఆదాయం మన దగ్గర ఉంటే మనం కూడా ఎన్నో పనులు చేయడానికి మనకు కూడా వెసులుబాటు ఉండేది. అన్యాయంగా మన దగ్గర నుండి ఆ వెసులుబాటును తీసేయ్యడమే కాకుండా కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని చట్టంలో పెట్టలేదు. రాష్ట్రాన్ని విడగొట్టేటప్పుడు కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని చట్టంలో పెట్టి ఉంటే మనం కోర్టుకి వెళ్లైనా తెచ్చుకునే అవకాశం ఉండేది. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టారు. మనమీద ఆధారపడి ఉండే కేంద్రప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే తప్ప ..మన కర్మ కొద్దీ ప్రత్యేక హోదా అనేది ఎండమావిగా తయారైంది. నిజంగా ఒక్కోసారి బాధ అనిపిస్తుంది. కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా వారికి తగిన సంఖ్యా బలం రాకూడదని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన సపోర్ట్‌తో డిపెండ్ అయ్యే ప్రభుత్వం వచ్చిందంటే కనీసం ప్రత్యేక హోదా అయినా ఇస్తారేమో అనే ఆశ.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, విడగొట్టడమే ఒక అన్యాయం అయితే కనీసం రాష్ట్ర విభజన చట్టంలో పెట్టకపోవడం ఇంకా దారుణం. మన కళ్ల ఎదుట ఇంత దారుణమైన పరిస్థితులను చూశాం. ఇన్ని పరిస్థితుల మధ్య, ఇన్ని ఇబ్బందుల మధ్య, ఇన్ని సవాళ్ల మధ్య మన ఆర్థిక వ్యవస్థను గత 57నెలలుగా నడుపుకుంటూ ముందడుగు వేస్తూ వచ్చాము. ఏరకమైన సవాళ్లు మనం ఎదుర్కొన్నాము, ఈ సవాళ్లలో మనం ఏరకంగా అడుగులు ముందుకు వేశామో గమనిస్తే దేవుడి దయవలన ఎన్ని సమస్యలు మనకు ఎదురైనా ఈ 57నెలల మా ప్రయాణంలో ఎటువంటి అవినీతి, వివక్ష లేకుండా చేశామని గర్వంగా చెప్పగలగుతాము. ఎక్కడా అవినీతి లేకుండా పూర్తిగా వ్యవస్థను ప్రక్షాళన చేశాం. గతంలో మన

ప్రభుత్వం రాక ముందు ఎవరైనా ప్రభుత్వం నుంచి ఇచ్చే రూపాయి ప్రజల చేతుల్లోకి చేరగలుగుతుందా అని ప్రజలను అడిగితే ఎవరూ కూడా అది జరిగే పని కాదు అని చెప్పే పరిస్థితి నుంచి ఈరోజు బటన్ నొక్కడం నేరుగా నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు జమచేసే పరిస్థితికి తెచ్చాం.

సా.04.50

ఎక్కడా అవినీతికి తావు లేకుండా, ఎటువంటి వివక్షత చూపకుండా 2లక్షల 55వేల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమచేసి చూపించగలిగాము. ఇది ఒక గొప్ప కార్యక్రమం. దీనితోపాటు నాన్-డీబీటీ పథకాలను గమనించినట్లయితే (పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సభలో చూపిస్తూ) ఇళ్ళస్థలాలు, విద్యార్థులకు విద్యాకానుక, ట్యాబ్స్ పంపిణీ, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను పరిగణనలోకి తీసుకుంటే 1లక్ష 7వేల కోట్లు మంజూరు చేశాము. ఇళ్ళ స్థలాలకు మార్కెట్ వాల్యూ తీసుకుంటే దాదాపుగా 1లక్ష 76వేల కోట్లు అవుతుంది. ఇళ్ళ స్థలాలు కేటాయించిన తరవాత లేఔట్ చేసి, ఇళ్ళు నిర్మించిన తరవాత ఒక్కో ఇంటి విలువ ₹2.5లక్షల నుండి ₹20లక్షల వరకు పెరుగుతుంది. కనీసం ₹2.5లక్షలు తీసుకున్నా మరో ₹60వేల కోట్లు పెరుగుదల కనిపిస్తుంది. గొప్పగా చేయగలిగామని ఈ సందర్భంగా చెప్పగలుగుతున్నాను.

అధ్యక్షా, రెండవ అంశం మన ప్రభుత్వానికి శత్రువులు ఎక్కువ. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 వంటి ఛానెళ్ళు ఒక అబద్ధాన్ని చెప్పిందే చెప్పి అదే నిజమని భ్రమ కలిగించేవారు మనకు ఎక్కువమందే ఉన్నారు. అటువంటి వారితో యుద్ధం చేస్తూనే ఉన్నాము. మన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు ఎక్కువ నిధులు ఖర్చు చేసి కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు తక్కువ ఖర్చు చేస్తున్నామని వారందరూ మన మీద మరో ఆరోపణ చేస్తున్నారు. ఇది కూడా శుద్ధ అబద్ధం. నేను చెప్పే లెక్కలన్నీ కాగ్ నివేదికలు. చంద్రబాబునాయుడుగారి హయాంలో గమనిస్తే కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ విషయంలో సగటున ₹15,277కోట్లు ఖర్చు చేస్తే మన ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలకు, హాస్పిటల్స్‌కు, ఇరిగేషన్‌కు, రోడ్లకు ప్రతి సంవత్సరం సగటున ₹17,757కోట్లు ఖర్చు చేస్తున్నది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టులకు మరో ₹12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాము.

అధ్యక్షా, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5వంటి ఛానెళ్ళు, మనం గిట్టనివారు చేసే మరో ఆరోపణ ఏమంటే రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఎక్కువ అప్పులు చేసిందని వారి ఇష్టం వచ్చిన అంకెలు చెబుతారు. ఒకరు ₹10లక్షల కోట్లు అప్పు చేశామని అంటే మరొకరు ₹13లక్షల కోట్లు అప్పు చేశామని చెబుతున్నారు. వారి నోరు ఏ మాదిరిగా తిరిగితే ఆ మాదిరిగా చెప్పే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం నేరుగా చేసిన అప్పులు, వివిధ కార్పోరేషన్స్, వివిధ సంస్థలు ప్రభుత్వ హామీతో చేసిన అప్పులు, ప్రభుత్వ హామీలు లేకుండా ప్రభుత్వరంగ సంస్థలు చేసిన అప్పులు పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్ర విభజన నాటికి రాష్ట్ర ప్రభుత్వ అప్పు ₹1,18,050కోట్లు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వ హామీతో మరో ₹14,000కోట్లు అప్పు తెచ్చారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వ

అప్పు, రాష్ట్ర ప్రభుత్వ హామీతో తెచ్చిన అప్పు, ప్రభుత్వ హామీ లేకుండా తెచ్చిన అప్పు , ప్రభుత్వ రంగ సంస్థలు తెచ్చిన అప్పు మొత్తం కలిపి రాష్ట్ర విభజన నాటికి ₹1,53,000కోట్లు అప్పు ఉంది. అప్పటి నుండి చంద్రబాబునాయుడుగారు మే 2019 వరకు అధికారంలో ఉన్న సమయంలో అంటే ఐదు సంవత్సరాలకు అప్పు ₹1,53,000కోట్లు నుండి ₹4,12,288 కోట్లకు పెరిగింది. ₹4,12,288 కోట్ల అప్పుతో మన ప్రయాణం ప్రారంభించాము. ప్రస్తుతం ₹7,03,000కోట్ల అప్పు ఉంది. Compounded annual growth ఒకసారి గమనించినట్లయితే అప్పుల విషయంలో ఎవరి హయాంలో ఎంత గ్రోత్‌రేటు నమోదయిందో చూస్తే చంద్రబాబునాయుడు గారి హయాంలో అప్పుల విషయంలో గ్రోత్‌రేటు 21.87శాతం పెరుగుదల ఉంటే మన హయాంలో కేవలం 12.13శాతం మాత్రమే పెరుగుదల కనిపిస్తున్నది. చంద్రబాబు నాయుడుగారి హయాంలో వెల్ఫేర్ స్కీమ్స్ లేవు, పేదలకు మంచి చేసిన చరిత్ర లేదు. కేవలం డీపీటీ అంటే దోచుకో, పంచుకో, తినుకో అనే విధంగా ఆంధ్రజ్యోతికి, టీవీ 5కి, దత్త పుత్రుడికి, జన్మభూమి కమిటీలకు పంచుకున్నారు తప్పు పేదవారికి సహాయం చేయడం గానీ, అక్క చెల్లెమ్మల ఖాతాలలో జమ చేయడం గానీ ఎక్కడా జరగలేదు. ఏ అవ్వ, తాత సంతోషంగా లేరు. మన ప్రభుత్వ హయాంలో కొవిడ్ మహమ్మారి రావడం వలన ఆదాయాలు తగ్గినప్పటికీ, అదనపు ఖర్చులు పెరిగినప్పటికీ ఎప్పుడూ ఎవరూ ఊహించని విధంగా బటన్ నొక్కే కార్యక్రమం తీసుకువచ్చినప్పటికీ ఇన్ని లక్షల కోట్లు ఎక్కడా అవినీతి లేకుండా పారదర్శకంగా ప్రతి అకౌంట్‌కు జమ చేశాము. ఇంత చేసినప్పటికీ చంద్రబాబు నాయుడుగారి హయాంలో Compounded annual growth rate of debt 21.87శాతం ఉంటే మన ప్రభుత్వ హయాంలో 12.31శాతం మాత్రమే ఉంది. నేను సభలో చూపిస్తున్న సమాచారం అంతా ఆర్‌బీఐ డేటా, కాగ్ డేటా, స్టేట్ బడ్జెట్ డాక్యుమెంట్స్ అన్నీ ఉన్నాయి. ఎక్కడా అవాస్తవాలు లేవు. అసెంబ్లీ ముందు ప్రవేశ పెడుతున్నాము.

సా.5.00

అధ్యక్షా State Government Debt, State Government Guarantee Debt ఆ రెండింటినీ మాత్రమే సాధారణంగా పరిగణనలోకి తీసుకున్నా కూడా 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు మనకున్న అప్పు ₹1,32,000కోట్లు. తరవాత చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చి వారు దిగిపోయేనాటికి మే, 2019లో మన రాష్ట్ర అప్పు ₹3,31,000కోట్లకు పెరిగింది. అంటే 20.17శాతం Compounded Annual Growth Rate of Debt అయితే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి తేడా గమనిస్తే కేవలం 14.94 శాతం మాత్రమే పెరుగుదల కనిపిస్తుంది. గత ఐదు సంవత్సరాలకాలంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘం సూచించిన పరిమితిని మించి అప్పులు చేస్తే దాని గురించి కూడా గిట్టని వారంతా మన ప్రభుత్వం మీద నిందలు వేస్తున్నారు. విపరీతమైన అప్పులు చేస్తున్నారని, అది తీసుకొస్తున్నాడు, ఇది తీసుకొస్తున్నాడు, అది చెప్పడంలేదు, ఇది చెప్పడంలేదని చంద్రబాబునాయుడు చెబుతున్నాడు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5

మొదలైనవి ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేస్తున్నాయి. వీళ్లు కాక సగం తెలిసి సగం తెలియని ఆయన అనుంగులు, కౌరవ సైన్యంలా మాట్లాడుతుంటారు.

(గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న అప్పుల పట్టికను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రిగారు సభలో చూపిస్తూ మాట్లాడసాగారు.)

అధ్యక్షా, 2014-2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి హయాంలో కేంద్ర ఆర్థిక సంఘం పరిమితులకు మించి చేసిన అప్పులు ₹28,457కోట్లుగా కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పులు fiscal deficit as a percentage of GSDPలో తెలుగుదేశం ప్రభుత్వం ఎంత పర్సంటేజ్ అప్పు చేసిదంటే fiscal deficit as recommended by finance commission recommendations ప్రకారం what is the permitted number? చంద్రబాబునాయుడుగారి హయాంలో permitted number versus రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పు గమనిస్తే ప్రతి సంవత్సరము అదనంగానే ఉంది. 2014 నుండి 2019 వరకూ ఐదు సంవతవ్సరాల కాలంలో ప్రతి సంవత్సరం over borrowing కింద translate అయ్యి గత ప్రభుత్వంలో ₹28,457కోట్లు finance commission చేసిన సిఫార్సుల కన్నా ఎక్కువగా అప్పు చేశారు. Fiscal deficit as recommended by finance commission గత ప్రభుత్వాన్ని, మన ప్రభుత్వాన్ని పోల్చుకుని చూసుకుంటే ₹366కోట్లు మన ప్రభుత్వం సిఫారసు చేసిన దానికన్నా తక్కువగా అప్పు చేసిన పరిస్థితి కనిపిస్తుంది.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, వాస్తవాలు ఈవిధంగా ఉంటే ఎప్పుడు చూసినా అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేయడమే వారు పనిగా పెట్టుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన మొత్తం అప్పును GSDPతో గమనిస్తే... తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు ₹1,53,000కోట్లు అప్పు ఉంటే, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ₹4,12,000కోట్లకు పెంచారు. అంటే వాళ్ల ఐదేళ్ల కాలంలో చేసిన అప్పు ₹2,58,941కోట్లు. ప్రతి సంవత్సరం ఇన్ని లక్షల కోట్లు cumulative GSDP అని ఉంటుంది. దానిపై మూడు శాతంగానీ, మూడున్నర శాతంగానీ, నాలుగు శాతంగానీ మన రాష్ట్ర పరిస్థితిని బట్టి కేంద్ర ప్రభుత్వం సిఫారసు ప్రకారం అప్పు తెచ్చుకునే వెసులుబాటు ఉంటుంది. ఐదు సంవత్సరాలకు cumulative GSDP కలిపితే ₹34,73,475కోట్లు అయితే చంద్రబాబునాయుడుగారు తీసుకొచ్చిన అప్పు ₹2,58,941కోట్లు అంటే 7.5శాతం cumulative GSDP మీద తీసుకువచ్చారు. అదే ఐదు సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పు 3.6శాతం ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పు 7.5శాతంగా ఉంది. మన ప్రభుత్వం వచ్చిన తరవాత కొవిడ్, రకరకాల కారణాలతో ప్రపంచవ్యాప్తంగా అప్పులు పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వ అప్పులు

కూడా పెరిగాయి. ఈ ఐదు సంవత్సరాల కాలంలో కేంద్రప్రభుత్వం చేసిన **జీడీపీ** పై అప్పు 6.5శాతం ఉంటే మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న **జీఎస్‌డీపీ** పై అప్పు 5.2 శాతం మాత్రమే.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఏరకంగా చూసినా, ఏ స్టాండర్డ్స్‌లో గమనించినా అప్పుల పరంగాగానీ Governance, fiscal management పరంగాగానీ గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఎంతో వ్యత్యాసం ఉందని చెప్పడానికి ఈ డేటా ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను, గర్వపడుతున్నాను. ఎవ్వరూ ఊహించని విధంగా పరిపాలన చేయగలుగుతున్నాను. చంద్రబాబునాయుడుగారు 14 సంవత్సరాల అనుభవం ఉందని, ముఖ్యమంత్రిగా చేశానని అంటారు. ఎందుకు ఉండదు? ఆ అనుభవం ఎవరికీ అర్థం కాదు. కొట్టుకొవడానికి తప్ప దేనికి పనికిరాదు. మాకేమీ అనుభవం లేకపోయినా with these figures we showcasing that how best we can. ఇంత గొప్పగా పరిపాలన చేయగలుగుతున్నామనేది మేము చూపిస్తున్నాము. నిజం ఇలా ఉంటే, మన ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ₹2,91,000కోట్లను అప్పు చేస్తే ఆ అప్పును ప్రతిపక్షపార్టీ వారు వాళ్లకి ఇష్టం వచ్చినట్లు ఒకరు ₹13,00,000కోట్లని, ఇంకొకరు ₹10,00,000కోట్లని చెప్పుకుంటున్నారు. చంద్రబాబునాయుడుగారు 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నా ఒక్క కుటుంబానికి అయినా ఫలానా మంచి పని చేశాడని ఎక్కడా చెప్పుకునే పరిస్థితి లేదు. ఈ మధ్యకాలంలోనే నా చివరి రెండు స్పీచ్‌లలో చెబుతున్నాను. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులైన అక్కచెల్లెమ్మలను పదిసంవత్సరాల బ్యాంకు ఖాతాను చూసుకోమని చెబుతున్నాను. చంద్రబాబునాయుడుగారి ఐదు సంవత్సరాల కాలంలో బ్యాంకు ఖాతాను, మన ప్రభుత్వం వచ్చిన తరవాత ఈ ఐదు సంవత్సరాల బ్యాంకు ఖాతాను అక్కచెల్లెమ్మల కుటుంబాలు గమనించుకోవాలని చెబుతున్నాం. గత ప్రభుత్వంలో కనీసం రూపాయైనా వారి బ్యాంక్ ఖాతాల్లోకి చేరిందా అని వారినే అడగమని చెబుతున్నాను. మన ప్రభుత్వ హయాంలో ఎన్ని లక్షల రూపాయలు ప్రజల బ్యాంక్ ఖాతాల్లోకి వెళ్లాయో చూసుకోమని వారినే గమనించుకోమని చెబుతున్నాను.

ఇదే రాష్ట్రం, ఇదే బడ్జెట్, కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారారు. అటువంటప్పుడు అప్పుల పెరుగుదల రేటు అప్పటికంటే ఇప్పుడు తక్కువ ఉన్నప్పుడు మన ప్రభుత్వంలో ప్రతి అక్కచెల్లెమ్మ కుటుంబానికి మంచి జరిగింది. ఎందుకు గత ఐదు సంవత్సరాల కాలంలో చంద్రబాబునాయుడిగారి హయాంలో మనకన్నా ఎక్కువ అప్పులు చేసి కూడా ఈవిధంగా చేయలేకపోయారని ప్రతిఒక్కరూ ఆలోచించాలని ఈ సభ ద్వారా ప్రజలందరినీ కోరుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, గత ప్రభుత్వంలో ఆ డబ్బులన్నీ ఎవరి జేబులోకి పోయాయని ప్రజలంతా ఆలోచించాలి. ₹2,55,000 కోట్లు ఎవరెవరికి ఇచ్చాము, వారి ఆధార్ నంబరు, వారి బ్యాంక్ ఖాతా అన్ని వివరాలు ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను.

సా.5.10

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఎందుకు చేయలేకపోయారు? ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి పోయాయి? ఈనాడుకి ఎంత పోయింది, ఆంధ్రజ్యోతికి ఎంత పోయింది, టివి.5 కి ఎంత పోయింది, చంద్రబాబుకి ఎంత పోయింది, జన్మభూమి కమిటీలకు ఎంత పోయింది, దత్తపుత్రుడికి ఎంత ఇచ్చాడు? ఇవన్నీ ఆలోచన చేయమని నేను ప్రజలను కోరుతున్నాను. మనం చేయని అప్పుని మనం చేసినట్లుగా తాను చేయని అభివృద్ధిని తానే చేసినట్లుగా మాట్లాడటం నిజంగా ఎంతవరకు ధర్మమని ఈ సందర్భంగా ఈ సభ ద్వారా నేనడుగుతున్నాను. ప్రతికూల పరిస్థితుల్లో చిత్తశుద్ధితో, పట్టుదలతో, నిబద్ధతతో రాష్ట్రంలో రైతన్నలకు, పిల్లలకు, అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు, సామాజిక వర్గాల సంక్షేమం కోసం అడుగులు ఏరకంగా ముందుకు వేశామో ఈ ఐదు సంవత్సరాల మన పరిపాలనే ఒక నిదర్శనంగా history will always remember అని ఈ సందర్భంగా నేను చెబుతున్నాను. అధ్యక్షా, ఇవన్నీ నిజాలే అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తాయన్న నిధులు ఆశించినంతగా రాకపోయినా, బాబు చేసిన వల్లమాలిన అప్పులకు సంబంధించి వడ్డీ, అసలు కట్టుకుంటూ మరొకవైపు కొవిడ్ కారణంగా దాదాపుగా రెండు ఆర్థిక సంవత్సరాలు పూర్తిగా ఆదాయం తగ్గి ఖర్చులు పెరిగిన పరిస్థితులు ఉన్నప్పటికీ ఏ కారణమూ చూపించలేదు. ఇవన్నీ కారణాలున్నాయని ఎగ్గొట్టలేదు. ఈ కారణాలన్నీ చూపి అందరికీ మంచి చేసే విషయంలో ఎక్కడా ఎగ్గొట్టలేదు. ఎన్ని కారణాలు, ఇబ్బందులు, అవస్థలున్నా కూడా పేదవారి మొహంలో చిరునవ్వుని చూడాలని ఈ ప్రభుత్వం అడుగులు ముందుకు వేసిందని చెప్పడానికి గర్వపడుతున్నాను.

అధ్యక్షా, ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటూ ఏకంగా మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 99 శాతం అమలు చేసి మేనిఫెస్టోని ప్రతి ఇంటికీ తీసుకువెళ్లి చూపిస్తూ ఆశీస్సులు అందుకుంటున్న ప్రభుత్వం మనది మాత్రమే అని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఇంటింటి ఆర్థిక వ్యవస్థని మనం మార్చగలిగాం. పేద కుటుంబాలకు వీలైనంత అండగా నిలబడగలిగాం. పేదలకు అందించే ప్రతి రూపాయిని వారి తలరాతని మార్చే విధంగా, వారి భవిష్యత్తుని మార్చే విధంగా వారి పిల్లలు పేదరికం నుంచి బయటకి వచ్చే విధంగా ప్రతి రూపాయిని బాధ్యతతో ఖర్చుపెడుతూ, హ్యూమన్ కేపిటల్ మీద పెట్టుబడి పెడుతూ వచ్చాం. ఇక్కడ ఉన్న అందర్నీ, దీనిని చూస్తున్న ప్రజలందర్నీ ఆలోచన చేయమని కోరుతున్నాను. ఏ ప్రభుత్వమైనా ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలకు చెడు చేసిందని గానీ, మంచి చేయలేదని గానీ మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయలేదని గానీ ప్రతిపక్షం నిజంగా నమ్మితే అలాంటి పరిస్థితుల్లో అధికార పార్టీని ఎదుర్కోవడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావలసిన అవసరమేముంది? ఎట్లాగూ గాలికె

గిరి పోతారు. ఏకం కావలసిన అవసరమేముంది? అంతేకాదు. జాతీయ పార్టీతో కూడా ప్రత్యక్షంగా ఒకరితోనూ, పరోక్షంగా మరొకరితోనూ అవగాహన కుదుర్చుకుని కుట్రలతో పరువు దక్కించుకోవలసిన పరిస్థితిలో మన ప్రతిపక్షం ఉందంటే దానర్థం ఏమిటి? ఇంత మందిని ఏకం చేసి ఇన్ని కుట్రలు పన్ని... ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఇంత మంది ఇన్ని పార్టీలు, ఇన్ని కుట్రలు, ఇన్ని కుతంత్రాలు, ఇన్ని పొత్తులు చేస్తున్నారు. ఇంకోపక్కన చూస్తే ఒక్కడు (ఒక్క వేలుని చూపిస్తూ).

(అర్జునుడు ఒక్కడు అని అధికార పక్ష సభ్యులన్నారు)

అధ్యక్షా, ప్రతిపక్షం బలపడలేదు. అభివృద్ధి చేసిన అధికార పార్టీకి తిరుగులేదు. దీనర్థం ఇదే. అందుకనే ఇవన్నీ జరుగుతున్నాయి. ప్రజల్లో వాళ్లు లేరు కాబట్టి ప్రతిపక్షం కుట్రలను, పొత్తులను ఆశ్రయించింది. పొత్తులతోబాటు అబద్ధాలను, మోసాన్ని ఆశ్రయించడం అన్నింటి కన్నా దారుణం. అందుకనే ఈ మధ్య చంద్రబాబు నాయుడుగారు కొత్త కొత్త వాగ్దానాలతో కొత్త కొత్త గారడీలు చేస్తున్నారు. ఈ వాగ్దానాల గురించి మాట్లాడే ముందు ఒక విషయం చెబుతాను.. ప్రతి పేద కుటుంబాన్ని, ప్రతి కుటుంబాన్ని ఆలోచన చేయమని కోరుతున్నాను. చంద్రబాబు నాయుడి వయస్సు 75 సంవత్సరాలు. చంద్రబాబు నాయుడు గారు రాజకీయాల్లోకి వచ్చి 45 సంవత్సరాలైంది. చంద్రబాబు నాయుడు గారు మొదటిసారి ముఖ్యమంత్రి అయి దాదాపుగా 30 సంవత్సరాలైంది. ఇన్ని సంవత్సరాల తరవాత కూడా మూడు సార్లు ముఖ్యమంత్రి అయిన తరవాత కూడా ఇంకా ఇప్పటికి కూడా ఇది చేశాను కాబట్టి నాకు ఓటు వేయండి అని ఆయన నోట్లో నుంచి రావడం లేదు. ఇప్పుడు కూడా నాకు మరొకసారి ఛాన్స్ ఇస్తే నేను అది చేస్తాను, ఇది చేస్తాను అని చెబుతున్నారు. ప్రతి పేద కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఈ విషయంలో ఆలోచన చేయాలి. చర్చ జరగాలి. ఇన్నేళ్ల తరవాత కూడా చంద్రబాబు గారి పేరు చెబితే... మూడుసార్లు ముఖ్యమంత్రి, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశారు. 75 సంవత్సరాల వయస్సు, 45 సంవత్సరాల రాజకీయ జీవితం, 30 సంవత్సరాల కిందటనే ముఖ్యమంత్రి అయ్యారు. ఇన్ని సంవత్సరాల తరవాత ఈరోజుకి కూడా చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క స్కీమ్ అయినా ఉందా అని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. ఎన్‌టి రామారావు గారికి ఎవరు వెన్నుపోటు పొడిచారంటే గుర్తుకు వచ్చే పేరు చంద్రబాబు నాయుడు. ప్రజలకి ఎవరు వెన్నుపోటు పొడిచారంటే గుర్తుకు వచ్చే పేరు చంద్రబాబు నాయుడు. అక్కచెల్లెమ్మలకు ఎవరు వెన్నుపోటు పొడిచారంటే గుర్తుకు వచ్చే పేరు చంద్రబాబు నాయుడు. ₹2,000 నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎవరంటే చంద్రబాబు నాయుడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని విడిపిస్తానని చెప్పింది, ఎగరగొట్టింది చంద్రబాబే. రైతులకు రుణమాఫీ అని చెప్పి ఎగరగొట్టింది చంద్రబాబే. నేను చెబుతున్నవన్నీ గుర్తుకు వచ్చేవే. బాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే స్కీమ్ ఒక్కటైనా ఉందా అని అడుగుతున్నాను. ప్రతి కుటుంబంలోనూ ఈ చర్చ జరగాలి. అధ్యక్షా, చంద్రబాబు చేసిన మేలు ఏమైనా ఉందా అని ప్రతి సామాజిక వర్గంలోనూ చర్చ జరగాలి. ఎందుకంటే ప్రతి సామాజికవర్గాన్ని మోసం చేశాడు. ఆయన మేనిఫెస్టో వచ్చిందంటే లావు పుస్తకం వస్తుంది. ఆ పుస్తకంలో ఒక్కొక్క పేజీలో ఒక్కొక్క సామాజికవర్గానికి ఇన్ని హామీ

లని పెడతారు. ఎన్నికలైన తరవాత ఆ మేనిఫెస్టో పుస్తకం చెత్తబుట్టలోకి వెళుతుంది. ఆ మేనిఫెస్టో ఎక్కడ ఉందని అడిగినా కూడా నెట్‌లో ఎక్కడా దానిని కనబడకుండా చేసేస్తారు. ఏ సామాజికవర్గానికి తాను చేసింది ఏమిటంటే కూడా కనీసం చెప్పుకునేందుకు ఏమీ లేని అధ్వాన్నమైన పరిస్థితిలో ఆయన పాలన సాగింది. ప్రతి ఇంట్లో దీనిమీద చర్చ జరగాలి.

సా.5.20

అధ్యక్షా, రాష్ట్రంలో ఏదో ఒక గ్రామానికి వెళ్లి బాబు పేరు చెప్పి చూశాను. ఎవ్వరూ గుర్తుపట్టలేదు. పోనీ, ఆయన బ్యాక్‌గ్రౌండ్ ఏమిటో చెప్పాను. 75 ఏళ్ల వయసు ఉంటుంది, క్రిందటి ముఖ్యమంత్రి, గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు, 14 ఏళ్ల రాజకీయ పాలన అని చెప్పాను. అయినా ఎవరూ గుర్తుపట్టలేదు. ఏ గ్రామంలోనైనా ఆయన అక్కడకు వెళ్లి నా హయాంలో, నా ప్రభుత్వంలో ఇది చేశా అని చెబితే కనీసం ఒక్క బిల్డింగ్ అయినా కనబడుతుందా అని నేను అడుగుతున్నాను. ఒక పాఠశాల, ఒక ఆసుపత్రి భవనం ఏదీ కనిపించదు. ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ నిర్వీర్యం చేశారు. చంద్రబాబు నాయుడిగారి హయాంలో స్కూళ్ల పరిస్థితి ఏవిధంగా ఉందో నేను ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఇప్పుడు కూడా మరోసారి అలాంటి అబద్ధాలు, మోసాలు, మరో మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తున్నారు. ఆ మనిషిని నమ్మడం అంటే బంగారు కడియం బహుమతిగా ఇస్తానని ఊబిలోకి దింపి మనుషులని తినేసే కథలో పులి మాదిరిగా కొత్త ఎరలతో ఆ పెద్దమనిషి బయలుదేరారు. ఆయన్ని నమ్మడమంటే పులి కథే గుర్తుకువస్తుంది. అసత్యాలు చెప్పే విషయంలో భావదారిద్ర్యం ఉండకూడదనేది చంద్రబాబునాయుడు గారి అభిమతం. అసత్యాలు చెప్పేటప్పుడు లక్ష అయితేనేమి, కోటి అయితేనేమి ఎన్నైనా చెప్పవచ్చు అనేది వారి సిద్ధాంతం. నమ్మిన వాడు మునుగుతాడు, నమ్మించినవాడు దోచుకోగలుగుతాడు. ఆ సిద్ధాంతం ప్రకారం చంద్రబాబు నాయుడు గారు, ఇటీవల ఎన్నికలు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో ప్రజలకు అక్కడ పార్టీలవారు ప్రజలకిచ్చిన వాగ్దానాలను గమనించి, ఇంపుగా ఉన్నవి చూసి ఇవేవో బాగున్నాయనుకుని వాటిని తెప్పించుకుని అందులోంచి అరడజను తీసుకుని మన రాష్ట్రంలో పేదలను నమ్మించి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాదులో కూర్చుని ఇంట్లోంచి కాలు బయట పెట్టకుండా బయట రాష్ట్రాల వాగ్దానాలను కిచిడీ చేసి మేనిఫెస్టో రూపంలో తీసుకొచ్చారు. ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకుండా కిచిడీ వండుతూ నిజంగా ఇవన్నీ అమలుచేస్తామా, చేసే పరిస్థితి ఉందా అనే కనీస ఆలోచన లేకుండా కేవలం ప్రజలను మోసం చేస్తూ, ఏది చెబితే తేలిగ్గా నమ్ముతారనే దిక్కుమాలిన ఆలోచనతో అడుగులు వేస్తున్నారు.

అధ్యక్షా, సంక్షేమ పథకాల పేరుతో పేదలకు జగన్ ఎక్కువ సొమ్ము పంచుతున్నారని చంద్రబాబునాయుడు గారు ప్రచారం చేస్తున్నారు. ఒకపక్క తాను అన్ని రకాల వాగ్దానాలను కిచిడీ చేస్తూ మరోవంక పేదలకు జగన్ ఎక్కువ సంక్షేమ పథకాలు ఇస్తున్నారని, అది సరికాదని సంక్షేమ పథకాల వల్ల అభివృద్ధి ఆగిపోతుందని రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని, జగన్ మాదిరిగా డి.బి.టి. ఇస్తే రాష్ట్ర

పరిస్థితేమిటని ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడుని మోస్తున్న ఈనాడు, ఆంధ్రజ్యోతి, టి.వి.5 వారు ఇవే రాతలు రాస్తున్నారు. పైగా ఎన్నికల సమయానికి వచ్చేసరికి మేము కూడా చేస్తామంటూ ప్రతిపక్ష పార్టీ వాగ్దానాల పేరుతో మోసం చేస్తున్నారు. వీటన్నింటినీ ఆలోచించమని ప్రజలను కోరుతున్నాను. ప్రతి కుటుంబంలో దీనిపై చర్చ జరగాలి. ప్రతిపక్షాల వారికి చిత్తశుద్ధి, నిజాయతీ ఉందా? ఏదైనా చెబితే చేస్తారా అని ప్రజలు ఆలోచించాలి. అసలు ప్రజలు నమ్మేందుకు ప్రతిపక్షపార్టీకి నిబద్ధత ఉందా? అధికారం కేవలం ప్రజలకు మంచి చేసేందుకు ఉపయోగించుకోవాలి. కానీ, ప్రతిపక్షం ఆ విధంగా భావించడం లేదు. ప్రజలను మోసం చేయడానికి, ప్రజల సొమ్ము దోచుకుని, పంచుకోడానికే వారికి అధికారం కావాలి. 1994లో చంద్రబాబునాయుడు గారు చెప్పిన మేనిఫెస్టోలో కూడా ఇవే మోసాలు. 1999లో మేనిఫెస్టోలో గమనించినా ఇవే మోసాలు. 2014లో చెప్పినవి అందరికీ బాగానే గుర్తుంటాయి. ఆ మేనిఫెస్టోలో కూడా అన్నీ మోసాలే. వారి తొలి సంతకం గమనిస్తే మనకి తెలుస్తుంది. సామాజికవర్గాలకు, రైతులకు, అక్కచెల్లెమ్మలకు, పిల్లలకు, నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు మొత్తం చూసుకుంటే 650. అన్ని వాగ్దానాలతో పార్టీ మేనిఫెస్టో రిలీజ్ చేసి అందులో కనీసం 10 శాతం కూడా అమలు చేయకుండా దానిని వెబ్‌సైట్‌లోంచి తీసేసిన పరిస్థితి చూశాము. ఇలాంటి వ్యక్తి 2024 ఎన్నికల్లో కరెక్టేనా అని ప్రతి ఒక్కరు ఆలోచించాలని కోరుతున్నాను. ఎలాగూ ప్రజలు అధికారం కట్టబెట్టరు అనే నమ్మకంతో బాబు మార్క్ గ్యాంబ్లింగ్ మొదలుపెట్టారు. ప్రజలు ఈయనకు అధికారం ఇచ్చేదీ లేదు, ఈయన అధికారంలోకి వచ్చేదీ లేదు. ప్రజలు నమ్మరు. కాబట్టి, వారు చెప్పే మాటలు గ్యాంబ్లింగ్ తరహాలో వేరే రాష్ట్రాలలో చెప్పిన వాగ్దానాలను తీసుకుని పేకాటకు దిగారు. రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని చెప్పిన అదే నోటితో వారు చేస్తున్న గ్యాంబ్లింగ్ విధానంలో ఈమధ్యకాలంలో ఆరు వాగ్దానాలను చెప్పారు. ఇవి కేవలం శాంపిల్. వీటికి అదనంగా వస్తాయని కూడా చెప్పారు.

(వీడియో స్లైడ్స్‌ను సభలో స్క్రీన్‌పై ప్రదర్శించారు.)

అధ్యక్షా, నేను కొన్ని వీడియో స్లైడ్స్ ద్వారా ప్రభుత్వ విధానాల వివరాలను సభలో తెలియచేస్తాను. గడచిన ఐదు సంవత్సరాలలో డి.బి.టి ద్వారా అంటే నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాలోకి డబ్బులు పంపడం అయితేనేమి, నాన్-డి.బి.టి. ద్వారా ఇళ్ల స్థలాలు, పట్టాలు, సంపూర్ణ పోషణ, గోరుముద్ద, విద్యాకానుక వంటి పథకాలకు రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేసిన వివరాలు చెబుతాను. ఇళ్ల స్థలాల విషయంలో మార్కెట్ విలువ తీసుకోలేదు. రాష్ట్రప్రభుత్వం ఖర్చుపెట్టిన అమౌంట్ విలువ తీసుకున్నాము. మార్కెట్ విలువ ఇంకా ఎక్కువ ఉంటుంది. డి.బి.టి. ద్వారా దాదాపు ₹2,54,818 కోట్లు నాన్-డి.బి.టి. ద్వారా ₹1,07,898 కోట్లు ఖర్చు చేశాము. రాష్ట్రప్రభుత్వం సంవత్సరానికి ₹70వేల కోట్లు చొప్పున గడచిన ఐదు సంవత్సరాల్లో ఖర్చు చేసింది.

సా.5.30

అధ్యక్షా, దీంట్లో కూడా మనం గమనించాల్సిందేమిటంటే, ₹70వేల కోట్లు మనం సంవత్సరంలో ఖర్చు చేశాం కాబట్టి రాబోయే కాలంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ కొన్ని కొన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రద్దు చేసే పరిస్థితి ఉండదు. మా ప్రభుత్వం రాష్ట్రంలో 66.34 లక్షల మందికి పెన్షన్ అందిస్తోంది. అందు నిమిత్తం ప్రభుత్వం చేస్తోన్న ఖర్చు మొత్తం ₹23,600కోట్లు. రాబోయే కాలంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసే అవకాశం ఉండదు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తప్పనిసరిగా అర్హులైన నిరుపేదలకు పెన్షన్ క్రింద సొమ్ము చెల్లించాల్సిందే.

అదే విధంగా ఉచిత విద్యుత్తు. రైతన్నలకిచ్చే ఉచిత విద్యుత్తు నిమిత్తం ప్రభుత్వం ₹11వేల కోట్లు ఖర్చు చేస్తోంది. కాబట్టి రైతన్నలకిచ్చే ఉచిత విద్యుత్తును ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా రద్దు చేసే పరిస్థితి ఉండదు. సబ్సిడీ క్రింద పేదలకు అందించే రాయితీ బియ్యం విషయంలో కూడా సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వం ₹4,600కోట్లు ఖర్చు చేస్తోంది. దాన్ని కూడా ఎవరు అధికారంలోకి వచ్చినా కొనసాగించాల్సిందే. అలాగే ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, 104, 108 నిర్వహణ నిమిత్తం సంవత్సరానికి ప్రభుత్వం ₹4,400కోట్లు ఖర్చు చేస్తోంది. ఆ పథకం కూడా కొనసాగించాల్సిందే. విద్యార్థులకు ఇచ్చే పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం అమలుచేస్తోంది. జగన్న విద్యాదీవెన పథకం క్రింద ప్రభుత్వం సంవత్సరానికి విద్యార్థులకు ₹2,800కోట్లు సహాయం చేస్తోంది. ముమ్మందు ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పథకాన్ని కొనసాగించాల్సిందే. ఏ పథకానైనా రద్దు చేయాలంటే కూడా సాహసించేందుకు అవకాశం లేని పథకాలుగా అవి చరిత్రలో మిగిలిపోతాయి. అలాగే జగనన్న వసతి దీవెన పథకానికి ప్రభుత్వం సంవత్సరానికి మరో ₹2,200కోట్లు ఖర్చు చేస్తోంది. ఈ పథకాన్ని కూడా ముమ్మందు ఎవరైనా కొనసాగించాల్సిందే.

అలాగే సంపూర్ణ పోషణ పథకం క్రింద గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఆరేళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించే నిమిత్తం ప్రభుత్వం అమలుచేస్తోన్న కార్యక్రమం. పౌష్టికాహారం అందించే నిమిత్తం ప్రభుత్వం సంవత్సరానికి ₹2,200కోట్లు ఖర్చు చేస్తున్న పరిస్థితి కనబడుతోంది. ఆ పథకాన్ని కూడా నిలిపే పరిస్థితి ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమం ద్వారా మంచి న్యూట్రీషియస్ ఫుడ్‌ను అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రోజుకు ఒక మెనూతో విద్యార్థులకు ఆహారాన్ని అందించే కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నిత్యం జరుగుతోంది. ముమ్మందు అధికారంలో ఉన్న ఎవ్వరూ ఈ పథకాన్ని నిలిపివేసే పరిస్థితి ఉండదు. తద్వారా సంవత్సరానికి ₹1,900కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. నేను ప్రస్తావించిన ఎనిమిది పథకాలైన పించన్లు, ఉచిత విద్యుత్తు, రాయితీ బియ్యం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతిదీవెన, గోరుముద్ద, సంపూర్ణ పోషణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు

నిమిత్తం సంవత్సరానికి ₹52,700కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. అంటే ఆయా పథకాలను ఎవరైనా మున్ముందు కూడా కొనసాగించాల్సిందే. ఆయా పథకాలను రాబోయే ప్రభుత్వాలు కొనసాగించాల్సిందే తప్ప రద్దు చేయడానికి కూడా అవకాశం ఉండని పథకాలుగా చరిత్రలో మిగిలిపోతాయి. రాబోయే ప్రభుత్వం ఆయా పథకాలను కొనసాగించాల్సిందే తప్ప మరో మార్గం కనబడదు. ఆయా పథకాల అమలుకు ప్రభుత్వం సంవత్సరానికి ఖర్చు చేస్తున్న మొత్తం ₹52,700కోట్లు. ఆ మొత్తానికి అదనంగా చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టాక మరి కొన్ని పథకాలు ప్రవేశపెట్టి ఖర్చు చేస్తానని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అధికారంలోకి వచ్చాక వారు అమలుచేయాలనుకుంటున్న ''భవిష్యత్తుకు గ్యారంటీ'' అంటూ వారు ప్రజలకిస్తున్న హామీలను కూడా మనం అమలుచేస్తోన్న పథకాలు, కార్యక్రమాలకు అదనంగా కలిపితే ఏ మేరకు రాబోయే ప్రభుత్వం ఖర్చు చేయాల్సి వస్తుందనే వివరాలపై కూడా మనం దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చాక అమలుచేస్తానని ప్రజలకు చెబుతోన్న పథకాలు ఆరు ఉన్నాయి. అందులో మొదటిది ''మహాశక్తి పథకం''. ఆ పథకం క్రింద రాష్ట్రంలోని 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి మహిళకు నెలకు ₹1,500/-ల చొప్పున సంవత్సరానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని చూడాల్సిన అవసరం ఉంది. 18 ఏళ్ల వయస్సు నిండిన మహిళలు రాష్ట్రంలో ఎంత మంది ఉన్నారనే విషయం ఓటర్ల జాబితా చూస్తే తెలుస్తుంది. రాష్ట్రంలో 18 ఏళ్ల వయస్సు నిండిన మహిళల సంఖ్య 2.10కోట్లు ఉన్నారు. కానీ 2 కోట్లకు పైగా మహిళలున్నారనే విషయాన్ని మనం చెబుతున్నాం. కొంత మేరకు సంఖ్యను మనం తగ్గించాం. ఆ విధంగా మనం లెక్కవేసుకుంటే రాబోయే ప్రభుత్వం 18 ఏళ్ల వయస్సు నిండిన మహిళలకు ప్రతి నెల ఇచ్చే మొత్తం క్రింద సంవత్సరానికి ₹36,000కోట్లు ఖర్చు మహాశక్తి పథకం క్రింద ఖర్చు చేయవలసిన పరిస్థితి ఉంటుంది.

తరవాత వాళ్లు అధికారంలోకి వస్తే అమలుచేస్తామని ప్రజలకు చెబుతున్న రెండవ పథకం ''తల్లికి వందనం''. ప్రతి ఇంటిలో ఎంత మంది పిల్లలుంటే ఆయా తల్లులకు సంవత్సరానికి ₹15వేలు ఇస్తామని చంద్రబాబు నాయుడు అండ్ కో చెబుతోంది. నోటికి ఎంత వస్తే అంత చెబుతున్నారు. దానివల్ల వచ్చేదేముందిలే అనే ధీమాలో ప్రతిపక్షపార్టీ ఉంది. తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చేదా, చచ్చేదా అనే ధీమాలో ప్రతిపక్ష నేత ఉన్నట్టుగా కనబడుతోంది. వారిచ్చిన హామీపరంగా చూస్తే రాష్ట్రంలో 83 లక్షల మంది పిల్లలకు అధికారంలోకి వచ్చాక సహాయం చేస్తానని వారు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44లక్షలకు పైగా తల్లులకు ప్రభుత్వం సహాయం అందిస్తుంటే ఆయన 83 లక్షల మంది పిల్లలకు లెక్కలేసుకుంటున్నారు. అందు నిమిత్తం ₹12,450కోట్లు ఖర్చు చేస్తానని చెబుతున్నారు.

''యువగళం'' పథకాన్ని అమలుచేస్తామని వాళ్లు చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు గారే 2014లో ఇంటింటికి ఉద్యోగం కల్పిస్తానని చెప్పాడు. ఒకవేళ ఉద్యోగం ఇవ్వకపోతే ప్రతి నెల ₹2 వేల చొప్పున నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీని

అమలుపర్చకుండా కాలయాపన చేసిన పరిస్థితిని మనం చూశాం. 2014లో వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. అక్కచెల్లమ్మలకు ఆర్థిక సహాయం చేస్తానని ఆనాడు వారిచ్చిన హామీ మహాశక్తి అని చెబుతున్న పథకం. చివరకు అదీ లేదు, యువగళం అని చెబుతోన్న పథకం వారి హయాంలో అమలుకు నోచుకోలేదు. ఆనాడు 2014లో ప్రజలకు చెప్పింది ఒకటి, అధికారంలోకి వచ్చాక చేసింది వేరు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరవాత రాష్ట్రంలో ఉండే 20లక్షల మంది నిరుద్యోగులకు నెలకు ₹3వేల చొప్పున సహాయం చేస్తానని చెబుతున్నారు. ఆ చొప్పున లెక్కవేసుకుంటే ప్రభుత్వానికి నెలకు ₹7,200కోట్లు ఖర్చు అవుతుంది.

తరవాత ''దీపం'' పథకం గురించి చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు చెబుతున్నారు. 2014లో కూడా ఇలాంటి దీపం పథకాన్ని వారు అమలుచేస్తానని చెప్పారు. చివరకు గ్యాస్ సిలెండర్ల సరఫరా పథకాన్ని గత వారి హయాంలో అమలుకు నోచుకోలేదు. ఉచిత గ్యాస్ సిలెండర్ల సరఫరా పథకాన్ని ఆనాడు వారు అమలుచేయకపోగా మళ్లీ కొత్తగా అధికారంలోకి వస్తే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ప్రతి ఇంటికి సరఫరా చేస్తానని చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు హామీ ఇస్తున్నారు. దానికి సంవత్సరానికి ₹4,600కోట్లు ఖర్చు చేస్తానని చెబుతున్నారు.

తరవాత అన్నదాతలకు సహాయం చేస్తానని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్నదాతలకు సంవత్సరానికి ₹13,500/-ల చొప్పున ఆర్థిక సహాయాన్ని చేస్తోంది. కానీ రైతన్నలకు ఆర్థిక సహాయం క్రింద సంవత్సరానికి ₹12వేల చొప్పున ఇస్తామని మనం ఎన్నికల ముందు హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీ మొత్తానికి మిన్నగా సంవత్సరానికి రైతన్నలకు ₹13,500/-ల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోంది. గతంలో ఆయన రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీగా మొత్తం ఐదేళ్లకు కలిపి ₹87,612కోట్లు ఎగరగొట్టి తీరా ఐదేళ్లకు కలిపి ₹15వేల కోట్లు రైతు రుణమాఫీ క్రింద ఖర్చు చేశారు. మనం అధికారం చేపట్టిన తరవాత వారి హయాంలో ఎగురగొట్టిన మొత్తంతో పాటు అదనంగా మన ఐదేళ్ల కాలంలో దాదాపుగా ₹30వేల కోట్ల పైచిలుకు మొత్తాన్ని రైతు రుణమాఫీ పథకం క్రింద ఖర్చు చేశాం. వాస్తవ లెక్కలు చూస్తే ₹33వేల కోట్లు రైతు భరోసా పథకం క్రింద మన ప్రభుత్వం ఖర్చు చేసింది. ఆనాడు ఇస్తానని చెప్పిన ₹13,500/-లు రైతు రుణ మాఫీ క్రింద రైతులకు ఇవ్వడానికే వారికి మనసు రాలేదు కానీ పోయేదేముందిలే అనే భావనతో సంవత్సరానికి ₹20వేల చొప్పున ప్రతి రైతుకు ఆర్థిక సహాయం చేస్తానని చంద్రబాబు నాయుడు గారు చెబుతూ ప్రజలను తప్పు దోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారు. వారు చెప్పిన హామీ అమలు నిమిత్తం మరో ₹11వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంతా కలిపి ₹73వేల కోట్లు ఖర్చు చేయవలసి వస్తుంది. టచ్ చేయలేని సబ్జెక్ట్స్ ఉన్నాయని నేను ఇందాక ప్రస్తావించాను. వాటిలో పెన్షన్లు, ఉచిత విద్యుత్, PDS (Public Distribution System) ద్వారా పేదలకందించే రాయితీ బియ్యం, ఆరోగ్యశ్రీ, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, సంపూర్ణ పోషణ, గోరుముద్ద వంటి ఎనిమిది పథకాల గురించి నేను ఇందాక చెప్పినట్లుగా భవిష్యత్తులో ఎవరైనా వాటిని కొనసాగించాల్సిందేనని నేను చెప్పినట్లుగానే ఆయా

పథకాలకయ్యే ఖర్చు మొత్తం ₹52,750కోట్లు అదనంగా కలిపితే మొత్తం ₹1,26,140కోట్లు సంవత్సరానికి ఖర్చు చేయవలసి ఉంటుంది. అంటే మన ప్రభుత్వం సంవత్సరానికి ₹70వేల కోట్లు ఖర్చు చేయడానికే వాస్తవంగా చెప్పుకోవాలంటే క్రింద మీద పడుతోన్న పరిస్థితి కనిపిస్తోంది. గవర్నెన్స్‌లో ఎప్పుడూ జరగనటువంటి మార్పులు తీసుకువచ్చాం. అవినీతి ఏ స్థాయిలోనూ లేకుండా చేశాం. వ్యవస్థలను పూర్తిగా స్ట్రీమ్‌లైన్ చేశాం. పరిపాలనలో చిత్తశుద్ధి చూపిస్తున్నాం, నిబద్ధతతో అధికారులు పనిచేస్తున్నారు. అయినప్పటికీ సంవత్సరానికి ₹70వేల కోట్లు ఖర్చు చేసి పథకాలు, కార్యక్రమాలను అమలుచేసి పేద ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నాం. ఆయన అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి మనం అమలుచేస్తోన్న పథకాలకు అదనంగా మరి కొన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి సంవత్సరానికి ₹1,26,000కోట్లు ఖర్చు చేస్తానని చెబుతున్నారు. ప్రస్తుతం వారు చెప్పే ఆరు పథకాలకు అదనంగా మరి కొన్ని పథకాలున్నాయని చెబుతూ వారు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.

అధ్యక్షా, ఒక విషయన్ని గమనించాలి. మన ప్రభుత్వం సంవత్సరానికి ₹70వేల కోట్లు ఖర్చు చేసేందుకే భయపడుతుంటే, వారు ₹1,26,000కోట్లు ఖర్చు చేస్తానని చెబుతూ మరేవో పథకాలను అమలు చేస్తానని చెబుతున్నారు. ప్రతి ఇంటిలో చర్చ జరగాల్సిన అవసరం ఉందని మీద్వారా నేను ప్రజలను కోరుతున్నాను. దుర్బుద్ధితో ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడం ధర్మమేనా అని చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. అబద్ధాలాడటం, కుట్రలు పన్నడం, ప్రజలను మోసం చేయాలనే ఆలోచనతో, మోసం చేయాలనే ఉద్దేశంతో రంగు రంగులుగా ఉండే మేనిఫెస్టోను తీసుకువచ్చే ప్రయత్నం వారు చేస్తున్నారు. ప్రజలను మోసంచేసే విధంగా వారు అడుగులు వేయడం సమంజసమేనా అని ఒకసారి ఆలోచన చేయమని, ప్రతి ఇంట్లో చర్చ జరగాలని కూడా కోరుతున్నాను.

అధ్యక్షా, మరో విషయం గమనించాలి. చంద్రబాబు నాయుడు గారిని అడిగితే జగన్ ₹70వేల కోట్ల ఖర్చుకే ఇంతగా కష్టపడుతున్నాడు, ₹70వేల కోట్ల ఖర్చుకే రాష్ట్రం శ్రీలంకగా మారిపోతుందని అంటున్నావ్, వారు చెప్పినట్లుగా మనం అమలుచేస్తోన్న పథకాలకు అదనంగా మరి కొన్ని పథకాలను ప్రవేశపెడితే అయ్యే ఖర్చు కనీసం ₹1,26,000కోట్ల నుంచి ₹1,50,000కోట్లకు చేరే అవకాశం ఉంది, వాటి అమలుకు అయ్యే ఖర్చు మొత్తం అధికారంలోకి వచ్చాక ఎక్కడ నుంచి వస్తాయని ఎవరైనా వారిని అడిగితే, చంద్రబాబు నాయుడు గారు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 వంటి ప్రసార మాధ్యమాలతో ఒక మాట చెప్పిస్తారు. ఎందుకంటే వాళ్లకు మీడియా బలం ఎక్కువ. ఎల్లో మీడియా బలం తెలుగుదేశం పార్టీకి ఎక్కువగా ఉంటుంది. వాళ్లు ఏదైనా గోబెల్స్ ప్రచారం చేయగలుగుతారు. వాళ్లంతా ఒకటే చెబుతారు. చంద్రబాబు నాయుడు గారు సంపద సృష్టిస్తారని చెబుతారు. ఆశ్చర్యం కల్గిస్తుంది. చంద్రబాబు నాయుడు గారు సంపద సృష్టిస్తారని ప్రచారం చేస్తారు. ఆయనేమి కొత్తగా మెదటిసారి ముఖ్యమంత్రి కావడం లేదు కదా! గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశాడు కాబట్టి ఇప్పటికే సంపద సృష్టించి ఉండాలి కదా! గత ట్రాక్ రికార్డ్ ప్రకారం ఆయన ఏమేరకు రాష్ట్రంలో సంపద సృ ష్టించారనే విషయాన్ని కూడా మనం ఒకసారి మననం చేసుకుందాం. ఎందుకంటే సభ ద్వారా

ప్రజలందరూ చర్చను చూడాలి. ఆయన గతంలో 14 సంవత్సరాలపాటు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో రాష్ట్రంలో ఏమేరకు సంపద సృష్టించారనే విషయాలు ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది. ఎందుకంటే గతంలో ఆయన ఏనాడూ మేనిఫెస్టోను అమలుచేసిన దాఖలాలు లేవు. కాబట్టి ఆ విషయంపై కూడా మనం చర్చించుకుందాం. రాష్ట్రంలో వారి హయాంలో ఏమేరకు సంపద సృష్టించారు, వారి ట్రాక్ రికార్డ్ ఏమిటో కూడా మనం ఒకసారి తెలుసుకుందాం.

అధ్యక్షా, ఆయన ముఖ్యమంత్రికాక మునుపు 1993వరకు రాష్ట్రం రెవెన్యూ సర్‌ప్లస్‌లో ఉండేది. ఆయనగారు 1994లో ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి ఏ సంవత్సరం ఉదాహరణగా తీసుకున్నా రెవెన్యూ లోటు ఉండేది. మచ్చుకు పది సంవత్సరాల కాలంనాటి ఫిగర్స్ చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది. వారి హయాంలో ఏ సంవత్సరం చూసినా రాష్ట్రం రెవెన్యూ డెఫిసిట్‌లో (Revenue deficit) ఉండేది. 2004లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి పదవి నుండి దిగిపోయాక, 2004చివరలో దివంగతనేత నాన్న గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రం రెవెన్యూ సర్‌ప్లస్‌లోకి వచ్చింది.

సా.05.40

2014-2015 నాటికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు, మళ్లా రెవెన్యూ డెఫిసిట్ ఏర్పడింది. రెవెన్యూ డెఫిసిట్ ప్రతి సంవత్సరం కనిపిస్తుండగా సంపద ఎక్కడ సృష్టించారని అడుగుతున్నాను. ఆ కాలంలో ప్రజలకు ఎటువంటి స్కీమ్స్ అమలు చేయలేదు. నిజంగానే సంపద సృ ష్టించామని చెప్పుకోవడం నిజంకాదు. ప్రజలకోసం ఏ స్కీమ్ అమలుచేయని ఆకాలంలో కూడా రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కొరకే అప్పులు చెయ్యాల్సిన దుస్థితిలో ఆయన పాలన సాగిందంటే సంపద ఎక్కడ సృ ష్టించారని నేను అడుగుతున్నాను. మరొక ఉదాహరణ చూపిస్తాను. నిజంగానే ఆయన అంత గొప్ప విజనరీ అయితే ఆయన పాలనలో రాష్ట్రం మెరుగుపడి ఉంటే దేశ జీడీపీలో మన రాష్ట్ర జీఎస్‌డీపీ వాటా ఎంతో పరిశీలించాల్సి ఉంది.

2014-2019 మధ్య కాలంలో దేశ జీడీపీలో రాష్ట్ర జీఎస్‌డీపీ వాటా 04.47శాతం. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పడి నుండి చూస్తే 04.82శాతం జీఎస్‌డీపీ రాష్ట్రం నుండి దేశానికి కాంట్రిబ్యూట్ చేయబడింది. అంటే ఎవరు సంపద సృష్టించారు? దేశానికి అయినా, రాష్ట్రానికి అయినా అంతో ఇంతో ఈ ప్రభుత్వమే సంపద సృష్టించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రెండు సంత్సరాల కొవిడ్ క్లిష్టపరిస్థితులు ఉన్నాయి. రాష్టంలో నానాటికి ఆదాయాలు తగ్గడం, ఖర్చులు పెరగడం జరుగుతోంది. In spite of that చంద్రబాబు నాయుడు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించుకుంటూ రావడం జరుగుతోంది. In spite of that బటన్ నొక్కడం ప్రభుత్వ ఖాతా నుండి నేరుగా అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లోకి నగదు చేరడం జరుగుతోంది.

ప్రజలకు మంచి చేసే విధంగా ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తోంది. In spite of that ఆయన హయాంలో ఏ స్కీమ్ అమలుచేసింది లేదు, ఏ బటన్ నొక్కింది లేదు. అయినా కూడా రాష్ట్రానికి సంబంధించిన GSDP contribution into National GDPని చూస్తే 04.47శాతం చంద్రబాబు నాయుడు గారి కాలంలో ఉంటే ఈ ప్రభుత్వ కాలంలో 04.82శాతం ఉంది. ఈ రాష్ట్రం నుంచి కాంట్రిబ్యూట్ చేస్తున్నాం. ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోంది.

అధ్యక్షా, మనసులేని నాయకుడు, మోసంచేసే నాయకుడు కేవలం వాగ్దానాలు మాత్రమే చేస్తాడు. మనసున్న నాయకుడు మాట ఇస్తే అమలు చేస్తాడు. ఆ ప్రభుత్వం నిజాలు చెబుతుంది. ఇదీ ఆయనకు మనకు ఉన్న తేడా. బాబుకు వాగ్దానాలు అమలుచేసే ఉద్దేశం లేదు. అమలుచేసిన చరిత్ర అంతకన్నా లేదు. చంద్రబాబు మేనిఫెస్టోను ఏ ఒక్కరూ నమ్మరు. నమ్మటం అంటే బంగారు కడియం ఇస్తామన్న పులిని నమ్మటమే. అధ్యక్షా, ఇదే సభలో నేను ఇంకాకొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. నేను చెప్పబోయే ఈ విషయం రాష్ట్ర ప్రజలకు చాలా ముఖ్యం. రాష్ట్ర ప్రజలకు వినమ్రంగా ఈ విషయాలు తెలియజేస్తున్నాను. 2014 ఎన్నికల్లో ఇదే చంద్రబాబు నాయుడు గారి కూటమికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్ల తేడా ఎంత అని గమనిస్తే దాదాపుగా 45శాతం ఓట్ షేర్ వైఎస్ఆర్ పార్టీకి వస్తే ఒక శాతం పెరుగుదల ఓట్‌షేర్‌తో చంద్రబాబు నాయుడు గారి కూటమికి రావడంతో చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు.

వైఎస్ఆర్ పార్టీకీ చంద్రబాబు నాయుడు గారి కూటమికి తేడా ఏమిటంటే అందరు కలిసి దాడిచేసినప్పటికీ వైఎస్ఆర్ పార్టీ ఒక్కటే ఎన్నికల్లో పోటీ చేసింది. అయినా కూడా చంద్రబాబు నాయుడుగారి కూటమికి 46 శాతం ఓట్లు వచ్చాయి, వైఎస్ఆర్ పార్టీకి 45శాతం ఓట్లు వచ్చాయి. తేడా ఒక శాతం మాత్రమే. ఒక శాతం ఓట్లు తేడా వచ్చినందుకు వైఎస్ఆర్ పార్టీ ఆనాడు ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. ఎన్నికలకు ముందు చాలామంది అప్పట్లో నాతో అన్నారు. ₹87,612కోట్ల రూపాయల రుణ మాఫీ చేస్తామని చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నారు కదా! మనం కూడా చెబుదాం మనమే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తాం తరవాత సంగతి తరవాత చూద్దామని చాలా మంది నాతో అన్నారు. అన్నటువంటి వాళ్లంతా నా శ్రేయోభిలాషులే. నన్ను ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోపెట్టాలని కోరుకునే వారే నాతో అన్నారు తప్ప ఎవరో కాదు.

వారంతా నేను ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుంటే చూసి సంతోషపడాలనుకునే నా శ్రేయోభిలాషులే. నేను వారితో అన్నాను చెయ్యలేనివి చెప్పకూడదు, మాట ఇస్తే తప్పకూడదన్నాను. ఆ ఒక్క మాట అబద్ధం చెప్పని అధర్మం చేయని కారణంగా ఒక శాతం ఓట్ల తేడాతో ఎన్నికల ఫలితాలు వచ్చిన కారణంగా నేను ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది, ఇది నిజం. ఒక అబద్ధం చెప్పి ఉంటే ఆనాడు నేనే అధికారంలోకి వచ్చేది. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండేవారు. జగన్ ఒక అబద్ధం కూడా చెప్పలేదు, చెయ్యలేనివి చెయ్యలేను అని చెప్పాడు. మాట మీద నిలబడతాడనే ఒక

అంశం మీద జగన్ అబద్ధం చెప్పలేదు. ఆ కారణంగానే ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో కూర్చున్నాను. నేను వెనుకకు వెళ్లి ఆ కాలాన్ని తిరిగి పరిశీలించుకోవాల్సి ఉంది.

ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో కూర్చున్నారు కాబట్టి ఆనాడు ప్రజలతో అన్న మాటలు గుర్తు చేసి ప్రజలకు అబద్ధాలు చెబుతావా అని అడగవచ్చు. అడిగితే నా నోటిలోనుంచి అబద్ధాలు రావనే నేను చెబుతారు.

అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ ఎందుకంటే బహుశా ఆరోజు నేను చేసిన ఆ పనివలన నేను అధికారంలోకి రాకపోయి ఉండొచ్చు. నేను ఆరోజు అధికారంలోకి రాలేకపోయినప్పటికీ ప్రజల్లో విశ్వశనీయత అన్న పదానికి అర్థం జగనే అని ప్రజలు చెబుతారు. ఈ రోజు నేను గర్వంగా చెబుతున్నాను 2019-2023లో మేనిఫెస్టోలో చెప్పిన అంశాలు 99శాతం అమలు చేశాం.

సా.05.50

మేనిఫెస్టోని ఒక బైబిల్‌గా, ఖురాన్‌గా, భగవద్గీతగా భావించి చిత్తశుద్ధితో, నిబద్ధతతో 99శాతం హామీలను అమలుచేశాం. మేనిఫెస్టోను, నెరవేర్చిన హామీలనూ ప్రతి ఇంటికీ తీసుకెళ్ళి చూపించి, ప్రజల చేతనే మార్కులు వేయించి, వారి చేత శభాష్ అనిపించే విధంగా ప్రతి ఎమ్మెల్యే గడపగడపకు వెళ్ళారు. మాకు చంద్రబాబు నాయుడుగారికి మధ్య తేడా ఇది. అప్పట్లో చంద్రబాబు నాయుడుగారు ₹87,612కోట్ల రుణాలు మాఫీ చేస్తానని, బ్యాంకులలో పెట్టిన బంగారం ఇప్పిస్తానని చెప్పి రైతులను మోసం చేయడం, ₹14,205కోట్లు పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి అక్కచెల్లెమ్మలని మోసం చేయడం, అంతే కాకుండా సున్నా వడ్డీని సైతం అక్టోబర్ 2016 నుంచి రద్దు చేయడం, ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం, అలా ఇవ్వలేకపోతే ₹2,000 నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి, ప్రతి ఇంట్లో ప్రతి పిల్లాడికి ఏకంగా ₹1,25,000 బాకీ ఎగరగొట్టి, ఇలా రకరకాల పద్ధతుల్లో అబద్ధాలు చెప్పి మోసం చేశాడు. కాబట్టే 2019లో 175 స్థానాలకుగానూ చంద్రబాబు నాయుడుగారికి కేవలం 23 స్థానాలు ఇచ్చి ప్రతిపక్షంలో కూర్చోపెట్టారని నేను గర్వంగా చెబుతున్నాను. మాట మీద నిలబడటం, నిజాయతీగా పని చేయడంతో 151 స్థానాలతో మనల్ని ప్రజలు గెలిపించారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

మాట మీద నిలబడ్డాం. మొదటి రోజు నుంచే చిత్తశుద్ధిని, నిబద్ధతను చూపించాం. కాబట్టే 151 స్థానాలు ఇవ్వడమే కాక తరవాత జరిగిన స్థానికసంస్థల ఎన్నికలలో, ఉపఎన్నికలలో, ప్రతి ఎన్నికలో ప్రజలు వైఎస్ఆర్ పార్టీని తమ గుండెలలో పెట్టుకుని గెలిపించారని గర్వంగా చెబుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

విశ్వసనీయత ఎప్పటికైనా గెలుస్తుంది. ఒక వ్యక్తి విశ్వసనీయతను సంపాదించుకోవాలంటే, ఫలానా వాళ్ళు క్రెడిబుల్, నమ్మకస్తులనే పేరు సంపాదించుకోవడానికి కొంతమందికి సంవత్సరాలు గడుస్తుంది. మంచివారైనప్పటికీ అలాంటి పేరు సంపాదించుకునే అవకాశం, పరిస్థితి రాకపోవచ్చు. దేవుడి దయవల్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆ పేరును సంపాదించుకోగలిగిందని గర్వంగా చెబుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేయగలిగిందే చెబుతుంది, చెప్పింది ఏదైనా చేసి కచ్చితంగా మాట మీద నిలబడుతుందని వంద శాతం చెబుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి, ఆలోచించాలని మీ ద్వారా కోరుకుంటూ దేవుడి దయతో ప్రజలందరి చల్లని దీవెనలతో మూడు నెలలకు మళ్ళీ ఇదే చట్టసభలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి.........

(సభ్యులు బల్లలు చరిచారు)

అఖండమైన మెజారిటీతో మళ్ళీ ప్రజల మన్ననలను కచ్చితంగా పొందుతామని ఈ సందర్భంగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

MR.SPEAKER: The question is

"That the members of the Andhra Pradesh Legislative Assembly assembled in the Twelfth session of Fifteenth Andhra Pradesh Legislative Assembly are deeply grateful to the Hon'ble Governor for the address which he has been pleased to deliver to the Legislative Assembly on 05-02-2024".

Those who are for the motion, please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The Resolution is adopted.

MR.SPEAKER: The House is adjourned to meet again at 09.00AM on Wednesday, the 7th February, 2024.

(The House then adjourned at 05:55 PM to meet again at 09.00 AM on Wednesday, the 7th February, 2024)

***

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”